RNI.No.TELTEL/2000/00272

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
News from the Unreached
AMS NEWS
www.ashishmediaservices.blogspot.com
Contant No. :9247698676

Estd.: 2000 www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 28 | సంచిక : 56 | హైదరాబాద్ | బుధవారం, మార్చి 12, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

# యువత కోసం రాజీవ్ యువ వికాసం



- రూ. 6 వేల కోట్లతోహా 5 లక్షల మంది యువతకు స్వయం ఉపాధి పథకాలు
- గత దశాబ్ద కాలంగా యువ వికాసాన్ని విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వం
- మార్చి 15 నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ
- ఏప్రిల్ 6 నుంచి దరఖాస్తుల పరిశీలన లబ్ధిదారుల ఎంపిక
- జూన్ 2న ఎంపిక చేసిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ
- మీడియా సమావేశంలో కార్యాచరణ ప్రణాళికను వెల్లడించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్ :** రాజీవ్ యువ వికాసం ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకులకు రూ. 6 వేల కోట్లతో ఐదు లక్షల మందికి స్వయం ఉపాధి పథకాలు అందిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్ వీర వనిత చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడారు.హా యువత వికాసం గురించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోలేదని, ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించి వారి అభ్యున్నతికి దోహదపడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని ఈ సందర్భంగా వివరించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్లను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి పథకాలు అందకపోవడంతో ఇబ్బందులు పడ్డారని వివరించారు. ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నందున ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా యువతకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఒక్కో లబ్ధిదారుడికి 3 లక్షల చొప్పున సాయం చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెల్లడించారు. 5 లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఈ సంవత్సరం స్వయం ఉపాధి పథకం అందించడానికి ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు. స్వయం ఉపాధి పథకం కొరకు ఆన్ లైన్ లో ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన, లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 02న స్వయం ఉపాధి పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేస్తామని వివరించారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి తగిన మార్గదర్శకాలను అధికారులు రూపొందిస్తున్నారని చెప్పారు. సామాజిక స్పృహ కలిగిన ప్రజా ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడం సామాజిక బాధ్యతగా తీసుకున్నదన్నారు. చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి 540 కోట్లు వీరవనిత చాకలి ఐలమ్మ యూనివర్సిటీ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం 540 కోట్ల రూపాయలు కేటాయించిందని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా తీర్చిదిద్దడానికి అద్భుతమైన నిర్మాణాలు చేయడానికి ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ డిజైన్ చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. యూనివర్సిటీలో ఉన్న హెరిటేజ్ భవనాలను పునరుద్ధరణ చేస్తామన్నారు. యూనివర్సిటీ ప్రధాన ద్వారం మూసి రివర్ ను ఆనుకొని ఉందని మూసి పునర్జీవం అయిన తర్వాత యూనివర్సిటీ ప్రధాన ద్వారా అన్ని తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న వారసత్వ కట్టడాల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం 15.5 కోట్లు,హా అదేవిధంగా నూతన భవన నిర్మాణాలకు తక్షణమే 100 కోట్లు విడుదల చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు హెరిటేజ్ భవనాలు, పునరుద్ధరణ ప్రణాళికలను అధికారులతో కలిసి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్వయంగా పరిశీలించారు. సమావేశం లో స్పెషల్ సీఎస్ రామకృష్ణా రావు, i &pr కమిషనర్ హరీష్, ఐలమ్మ యూనివర్సిటీ వీసీ సూర్య ధనుజయ తదితరులు పాల్గొన్నారు



## రోబో టెక్నాలజీతో సహాయక చర్యలు,

- ముమ్మరంగా కొనసాగుతున్న సహాయక చర్యలు,

డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మంగళవారం SLBC టన్నెల్ ఆఫీసులో సహాయక చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ప్రస్తుత సహాయక చర్యల పురోగతిని సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. టన్నెల్. సహాయక చర్యలలో అనుసరించాల్సిన విధి విధానాలు, రోబోటిక్స్, మెకానికల్ పరికరాల వినియోగం, మట్టి తొలగింపు ప్రక్రియ, భద్రతా చర్యలపై విస్తృతంగా చర్చించిన అధికారులు సహాయక చర్యలను మరింత వేగవంతం చేయడానికి తీసుకోవాలని అధికారులకు అవసరమైన అన్ని చర్యలు వివరించారు. SLBC టన్నెల్ లోపల జరిగే సహాయక చర్యలలో రోబోలను ఉపయోగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మేరకు మంగళవారం ఉదయం హైద్రాబాద్ కు చెందిన అన్వి రోబోటిక్స్ సంస్థకు చెందిన AI బేస్డ్ కెమెరా సదుపాయం గల రోబోటిక్ ను సంస్థ ప్రతినిధులు విజయ్ & అక్షయ్ లు లోకో ట్రైన్ లో సొరంగం లోకి వెళ్ళారు. అన్వి రోబోటిక్ సంస్థకు చెందిన ప్రతినిధులు దగ్గర ఆఫీసులో కమ్యూనికేషన్ వ్యవస్థ ఏర్పాట్లను ప్రారంభించినట్లు వివరించారు.. ప్రమాద ప్రదేశంలో చేపట్టే సహాయక చర్యల్లో ఎలాంటి ప్రాణనష్టం సంభవించకుండ రోబో ల సహాయక చర్యలు ఉపయోగించుకుంటున్నట్లు వివరించారు . సహాయక చర్యల్లో కావలసిన సామాగ్రితో పాటు సహాయక బంధాలు మరోమారు కడవర్ డాగ్స్ ప్రమాద ప్రదేశానికి వెళ్లాయని తెలిపారు. ఈ సమావేశంలో, జీయోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అన్వి రోబోటిక్స్, హైడ్రా అధికారులు, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే, కేరళకు చెందిన కడావర్ డాగ్స్ స్క్వాడ్ సహా సహాయక చర్యల్లో పాల్గొంటున్న అన్ని బృందాల అధికారులు హాజరయ్యారు.

# దేశానికి రోల్ మోడల్ గా కొండపర్తి గ్రామం నిలవాలి

- ♦ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- ♦ దత్తత గ్రామం కొండపర్తి అభివృద్ధి కోసం కోటిన్నర నిధులు మంజూరు చేసిన గవర్నర్
- ♦ ధన్యవాదాలు తెలిపిన మంత్రి సీతక్క
- ♦ ప్రతి గ్రామం ఒక కొండపర్తి కావాలి – సీతక్క
- ♦ ఏజెన్సీ గ్రామం కొండపర్తిలో కొత్త వెలుగులు
- ♦ అభివృద్ధి, ఉపాధి కల్పనతో ఆదర్శ గ్రామంగా కొండపర్తి

12 లో



హైదరాబాద్ : మంగళవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో రాష్ట్ర గవర్నర్ పర్యటించారు. తొలుత కొమరం భీం, బిర్సాముండ విగ్రహాలను, పాఠశాలలో డిజిటల్ తరగతులను, అంగన్వాడీ కేంద్రాన్ని, 7,84,700 రూపాయల వ్యయంతో నిర్మించిన మసాలా యూనిట్, 7,76,594 వ్యయంతో కుట్టు మిషన్ యూనిట్ ను ప్రారంభించారు. అనంతరం రివోట్ తో వ్యవసాయ మోటార్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ ఈ గ్రామంలో 70 గృహాలు 285 మంది ప్రజలు ఉన్నారని, చిన్న గ్రామమని అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి మన సేవలు ఎంతో అవసరం పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న

ఈ గ్రామంలో డిజిటల్ తరగతులు ప్రారంభించుకోవడం ఎంతో సంతోషమని ఆయన అభినందించారు. విద్యార్థులు ఇంగ్లీషు బాగా మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. కొండపర్తి గ్రామంలో మహిళల ఆర్థికాభివృద్ధికి చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు ఆవశ్యకత ఉందని తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధన జరుగుతుందని తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలో అమూల్ ఏవిధంగా ప్రసిద్ధిగాంచిందో అదే తరహాలో కొండపర్తి గ్రామం కారం, పసుపు, మసాలా, యూనిట్లకు అంతటి పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ ప్రాంతంలో మిర్చి సాగు బాగుందని మిర్చి పౌడర్ కు మంచి ఇమేజ్ రావాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మిర్చి పౌడర్ బాగా ఫేమస్ కావాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ సంకల్పానికి ఈ గ్రామం ఆదర్శంగా నిలవాలని పిలుపు పిలుపునిచ్చారు. మారుమూల ప్రాంతమైన కొండపర్తి గ్రామాన్ని తాను దత్తత తీసుకున్నానని, ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తయారు చేయుటకు ఆదివాసి మారుమూల గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. తాను రాష్ట్రం లో ఏడు ఆదివాసి గ్రామాలను దత్తత తీసుకున్నానని అన్ని గ్రామాలను అభివృద్ధిలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో కోటి 50 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆదివాసీల అభివృద్ధికి తాను, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిన్న పరిశ్రమలు ఏర్పాటు ద్వారా ఆదాయం సమకూరుతుందని తద్వారా అదివాసులు ఆర్థికాభివృద్ధి సాధిస్తారని పేర్కొన్నారు. తాను, రాష్ట్రపతి, రాష్ట్ర మంత్రి సీతక్క అందరు ఆదివాసి బిడ్డలమని ఆయన పేర్కొన్నారు. దేశానికి కొండపర్తి గ్రామం మోడల్ గా కావాలని పేర్కొన్నారు.

మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎస్పీ శబరీష్, గ్రామస్తులు తదితరులు గవర్నర్ ను ఘనంగా సన్మానించి మెమోంటో అంద చేశారు.

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగపు సేవలను అభినందించారు. దట్టమైన అడవిలో ఉన్న ప్రాంతమని రవాణా సౌకర్యం కూడా లేని గ్రామాన్ని గవర్నర్ దత్తత తీసుకున్నట్లు తెలిపారు.

ఈ గ్రామాన్ని బయట ప్రపంచంతో అనుసంధానం చేస్తూ ఉత్పత్తులను అందించాలని, తద్వారా మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధనలో కొండపర్తి గ్రామం రోల్ మోడల్ కావాలని ఆమె సూచించారు. ఈ గ్రామానికి అనతి కాలంలోనే రహదారి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయుటకు గవర్నర్ ఏడు బోర్లు మంజూరు చేశారు అని తెలిపారు. రెండు పంటలు పండించడానికి అవకాశం కలిగిందని ఆమె గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపారు. 40 పరిశ్రమలు, దిశా స్వచ్ఛంద సంస్థ సహకారంతో 100 పాఠశాలలను దత్తత తీసుకున్నామని, ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఇంగ్లీషులో అనర్గళంగా మాట్లాడుతున్నారని ఆమె తెలిపారు. అద్భుతమైన విద్యా బోధన జరుగుతుందని అన్నారు. ఆదివాసి గ్రామాల ప్రజలు ఐకమత్యంతో ఉండాలని అప్పుడు సమైక్యతతో అభివృద్ధి సాధిస్తామని ఆమె తెలిపారు.

గవర్నర్ కార్యాలయ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ మాట్లాడుతూ ఈ గ్రామంలో పర్యటించాలని గవర్నర్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ గ్రామంలో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు కోటి 50 లక్షల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. చిన్న గ్రామమైనప్పటికి అభివృద్ధి చేయాలని పర్యావరణ పరిరక్షణ గ్రామంగా తీర్చిదిద్దాలని గవర్నర్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ప్రతి కుటుంబానికి ఆదాయం రావాలని సంకల్పంతో ఈ గ్రామం అభివృద్ధిలో ముందుండాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇక్కడ తయారవుతున్న చిల్లీ, పసుపు, మసాలా యూనిట్ మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. హైదరాబాదులో మహిళా స్వయం సహాయక సంఘాలకు వ్యాపారాలు నిర్వహణకు ప్రముఖ ప్రాంతంలో దుకాణాన్ని కేటాయించినట్లు ఆయన తెలిపారు.

# గ్రూప్ -2 ఫలితాలను విడుదల టీజీపీఎస్సీ

- జనరల్ ర్యాంకుతో పాటు ఫైనల్ కీని విడుదల
- ఈ ఫలితాల్లో సత్తా చాటిన పురుష అభ్యర్థులు

హైదరాబాద్ మార్చి 11 : గ్రూప్ -2 ఫలితాలను టీజీపీఎస్సీ విడుదల చేసింది. జనరల్ ర్యాంకుతో పాటు ఫైనల్ కీని విడుదల చేసినట్లు టీజీపీఎస్సీ తెలిపింది. ఇక ఈ ఫలితాల్లో పురుష అభ్యర్థులు సత్తా చాటారు. టాప్ టెన్ ర్యాంకులతో పాటు 31వ ర్యాంకు వరకు పురుష అభ్యర్థులే ఉన్నారు. లక్కిరెడ్డి వినిషా రెడ్డికి 32వ ర్యాంకు వరించింది. వినిషారెడ్డికి 408 మార్కులు వచ్చాయి. టాప్ టెన్ అభ్యర్థుల్లో ఐదుగురు ఓసీలు కాగా, మిగతా ఐదుగురు బీసీ కేటగిరికి చెందిన అభ్యర్థులు ఉన్నారు. టాప్ 50లో ఇద్దరు ఎస్టీ అభ్యర్థులు ఉన్నారు.

టాప్ టెన్ అభ్యర్థుల జాబితా ఇదే..

నారు వెంకట హరవర్ధన్ (ఓసీ) (మల్టీజోన్ -1) - 447.088

వడ్లకొండ సచిన్ (ఓసీ) (మల్టీజోన్ -1) - 444.754 మనోహర్ రావు (బీసీ-డీ) (మల్టీజోన్ -2) - 439.344

శ్రీరామ్ మధు (బీసీ-బీ) (మల్టీజోన్ -2) - 438.972

చింతపల్లి ప్రీతమ్ రెడ్డి(ఓసీ) (మల్టీజోన్ -1) - 431.102

అఖిల్ ఎర్ర (ఓసీ) (మల్టీజోన్ -2) - 430.807

గొడ్డేటి అశోక్ (బీసీ-బీ) (మల్టీజోన్-1) - 425.842

%చిమ్ముల రాజశేఖర్(ఓసీ) (మల్టీజోన్-2) 423.933

%మేకల ఉపేందర్ (బీసీ-డీ) (మల్టీజోన్-1) - 423.119

కరీంగు నరేశ్(బీసీ-బీ) (మల్టీజోన్ -2) %- 422.989

## పాకిస్థాన్‌లో మరోసారి చెలరేగిపోయిన ఉగ్రవాదులు

బలోచిస్థాన్ మార్చి 11 : పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి చెలరేగిపోయారు. బలోచిస్థాన్‌లోని క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పెషావర్‌కి వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును హైజాక్ చేశారు. హైజాక్ చేసిన సమయంలో రైలులో 400 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ దాడికి వేర్పాటువాద సంస్థ బలోచ్ లిబరేషన్ ఆర్మీ(బిఎల్ఎ) బాధ్యత తీసుకుంది.ముందుగా ట్రాక్‌ను పేల్చేసిన ఉగ్రవాదులు ఆ తర్వాత రైలుపై కాల్పులు జరిపారు. ఈ దాడిలో ఆరుగురు మిలిటరీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు బిఎల్ఎ వెల్లడించింది. ఆ తర్వాత రైలును తమ నియంత్రణలోకి తీసుకుంది. ప్రయాణికులతో పాటు కొందరు భద్రతా సిబ్బంది కూడా రైలులో ఉగ్రవాదుల చెరలో బందీలుగా ఉన్నారు. ఎలాంటి మిలిటరీ ఆపరేషన్‌కు ప్రయత్నించినా.. అందరిని చంపేస్తామని ఉగ్రవాదులు హెచ్చరించారు. సహాయక, భద్రతా సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# సంపాదకీయం

## నయా ఉదారవాదంలో వృద్ధిరేటు?

నయా ఉదారవాద విధానాల అమలుకు పూర్వ కాలంలో వ్యవసాయ రంగంలో ఉత్పత్తి అభివృద్ధి రేటు ఎంత ఉండేదో అంతకన్నా ఎక్కువ అభివృద్ధి రేటు నయా ఉదారవాద కాలంలో సాధించడం జరిగిందని ఎవరూ చెప్పుకోలేరు. అప్పటికన్నా ఎంతో కొంత తగ్గిందే తప్ప పెరిగింది ఏమీ లేదు. కాని మరోవైపు జిడిపి వృద్ధి రేటు మాత్రం గణనీయంగా పెరిగినట్టు అంచనాలు ఉన్నాయి. కొంతమంది ఆర్థికవేత్తలు ఈ జిడిపి వృద్ధిరేటును ఉన్నదానికన్నా ఎక్కువగా పెంచి చూపించారని వాదిస్తున్నారు. ఏదేమైనా, అంతకు పూర్వపు కాలంలో కన్నా నయా ఉదారవాద కాలంలో జిడిపి వృద్ధిరేటు ఎక్కుగానే ఉందని అంగీకరిద్దాం. 1990 కన్నా ముందు కాలంలో ఆహారధాన్యాల ధరలు నిరంతరం పెరుగుతూ వుండేవి. వాటిని అదుపు చేయడానికి ధరలను నియంత్రించే చర్యలు తీసుకుంటూ వుండేవారు. అంటే ఆ కాలంలో ఆహారధాన్యాల ఉత్పత్తి కన్నా వాటికి డిమాండ్ ఎక్కువగా ఉండేదన్నమాట. కాని నయా ఉదారవాద కాలంలో ప్రభుత్వం ప్రతీ ఏడాదీ ఆహారధాన్యాల అదనపు నిల్వలను ఏ విధంగా నిర్వహించాలి అన్న సమస్యను ఎదుర్కొంటూ వస్తోంది. పౌర సరఫరాల వ్యవస్థ ద్వారా పంపిణీ చేసిన ఆహార ధాన్యాల కన్నా ఎక్కువగా ధాన్య సేకరణ జరుగుతూ వస్తోంది. పైగా ఇండియా ఆహారధాన్యాలను ఎగుమతి కూడా చేస్తోంది. 2023-24లో 1040 కోట్ల డాలర్ల విలువైన బియ్యాన్ని ఎగుమతి చేసింది. ఒకవైపు తలసరి ఆదాయాలు వృద్ధి చెందుతూంటే మరోవైపు ఆహారధాన్యాల వినియోగం తగ్గిపోవడాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలి? నయా ఉదారవాద సమర్ధకులకు ఈ ధోరణి పెద్దగా ఆశ్చర్యం కలిగించదు. ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడినా, అలా పెరిగిన ఆదాయాన్నంతటినీ ఆహారం కోసమే ఖర్చు చేయరు. కనుక వారి ఆదాయాలతో పోల్చితే ఆహారం కోసం చేసే ఖర్చు శాతం తగ్గుతుంది అని వారు వివరిస్తారు. ఆహార ధాన్యాల మార్కెట్‌లో మిగులు ఉండడం అంటేనే నయా ఉదారవాద వ్యవస్థలో అన్ని తరగతుల ప్రజలూ మెరుగైన జీవితాలను గడుపుతున్నట్టు లెక్క అని వారంటారు. వాళ్ళు చెప్పే ఈ వాదనకి వాస్తవాలకి ఏ మాత్రమూ సంబంధం లేదు. ఆదాయాలు పెరిగినప్పుడు అందులో ఆహారం కోసం చేసే ఖర్చు శాతం తగ్గవచ్చు కాని ప్రజలు స్వీకరించే ఆహారం పరిమాణం తగ్గిపోదు కదా? ప్రాసెస్డ్ ఫుడ్‌ను, మాంసాహారాన్ని (కోళ్ళకు, పశువులకు పెట్టే మేతతో కలుపుకుని) కూడా పరిగణనలోకి తీసుకుని లెక్కిస్తే అటు గ్రామాల్లో గాని, ఇటు పట్టణాల్లో కాని ప్రజలు తీసుకునే తలసరి ఆహారం యొక్క కేలరీల విలువ తగ్గిపోయింది. 2200 కేలరీల చొప్పున తలసరి కనీస స్థాయిలో ఆహారాన్ని తీసుకోలేకపోయినవారు 1993-94లో 58 శాతం ఉంటే వారు 2017-18 నాటికి 80 శాతానికి చేరుకున్నారు. అంటే వారి ఆదాయాలు కుదించివేయబడ్డాయి. ఇదే విషయాన్ని ప్రపంచ ఆకలి సూచిక నుండి జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే వరకూ స్పష్టం చేస్తున్నాయి (ఈ సర్వే ప్రకారం మహిళల్లో రక్తహీనత చాలా ఆందోళనకర స్థాయికి చేరింది).
మన ముందు రెండు రకాల అభివృద్ధి పంథాలు ఉన్నాయి. మొదటిది: ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ నడిచే విధానం. ఇది నయా ఉదారవాదానికి ముందు అనుసరించిన విధానం. ఈ విధానం అమలులో ఉన్నప్పుడు ప్రజలు కోరిన మేరకు ఆహారధాన్యాలను సరఫరా చేయలేని స్థితి ఉండేది. ఆ కాలంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి వృద్ధి రేటు మొత్తం వృద్ధిరేటును ప్రేరేపించగలిగ్గేంత ఎక్కువగా లేదు. ఆహారధాన్యాలకు ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా ధరలు పెరిగేవి. అది ద్రవ్యోల్బణానికి దారి తీసేది. వ్యవసాయ రంగంలో వృద్ధిరేటును మొత్తం ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటును ప్రేరేపించగలిగేంత స్థాయిలో పెంచలేకపోవడం ఈ విధానంలో ఉన్న సమస్య. ఈ విధానం అనుసరించిన కాలంలో మన ఆర్థిక వ్యవస్థను పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలు మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అని పిలిచేవారు. ఇక్కడ సమస్య పెట్టుబడి తగినంత లేకపోవడం అనేది కానేకాదు. భూపంపకం సమూలంగా జరగకపోవడమే.ఇక రెండో అభివృద్ధి విధానం నయా ఉదారవాద విధానం. ప్రస్తుతం అమలు జరుగుతున్నది ఇదే. ఇందులో ఆహారధాన్యాల మిగులు ఉన్నది. ఇక్కడ వృద్ధిరేటు పెరగకపోవడానికి ప్రధాన ఆటంకం ఎగుమతులు పెరగకపోవడమే. అంతర్జాతీయ మార్కెట్‌లోకి తన సరుకులను ఎక్కువగా అమ్ముకోగలిగితే. వీలైతే తక్కిన దేశాల మార్కెట్లను కూడా ఆక్రమించగలిగితే అప్పుడు వృద్ధి రేటు పెరుగుతుంది. ప్రపంచ మార్కెట్‌లో నెలకొన్న పోటీని తట్టుకోడానికి దేశ ఆర్థిక వ్యవస్థలో సాంకేతిక-వ్యవస్థీకృత మార్పులను అమలు చేస్తేనే ఎగుమతులు పెరుగుతాయి. ఆ మార్పులు శ్రామికుల ఉత్పాదకతను పెంచుతాయి. అందువలన కొత్త ఉపాధి అవకాశాలు పరిమితంగానే ఏర్పడతాయి. కొత్త అవకాశాల కన్నా అధికంగా ఉద్యోగార్థుల సంఖ్య పెరుగుతుంది. వీరిలో కొత్తగా నిరుద్యోగులుగా వచ్చినవారే గాక, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవస్థీకృత, సాంకేతిక మార్పుల కారణంగా ఉపాధిని కోల్పోయినవారు కూడా ఉంటారు. వారికి అంతవరకూ ప్రభుత్వం నుండి లభించిన మద్దత్తు (నయా ఉదారవాద విధానాల అములకు పూర్వ కాలంలో) ఇప్పుడు లభించనందున వారు దుర్భర దారిద్ర్యానికి నెట్టబడ్డారు. పనులు చేసే వారితో పోల్చితే నిరుద్యోగలు శాతం క్రమంగా పెరిగిపోతూవుంటుంది. అందుచేత శ్రామికుల తలసరి ఆదాయాల వాస్తవ విలువలు పడిపోతూ వుంటాయి. ఇలా ఆదాయాలు కుదించబడిన కారణంగానే ఆహారధాన్యాల నిల్వలు పేరుకుపోతూ వుంటాయి. ఇక్కడ మనం రెండు నిర్ధారణలకు రావచ్చు. మొదటి అంశం: ఒక దేశ ప్రగతిని నిర్ధారించడానికి ప్రధాన సూచికగా జిడిపిని పరిగణిస్తూవచ్చారు. నిజమైన ప్రజాసంక్షేమం ప్రాతిపదికన దేశ అభివృద్ధిని మదింపు చేయాలంటే ఈ జిడిపి ని అందుకు ప్రమాణంగా తీసుకోవడం మానేయాలి. దాని స్థానంలో ప్రజల తలసరి ఆహార లభ్యతలో వృద్ధిని ప్రమాణంగా తీసుకోవాలి. ఇతర నిత్య జీవితావసర సరుకుల లభ్యతను కూడా ఆ ప్రమాణంలో కలపాలి. నయా ఉదారవాద విధానాల అమలుకు పూర్వ ఉన్న వ్యవస్థకు, నయా ఉదారవాద వ్యవస్థకు-రెండింటికీ ఈ ప్రమాణాన్ని వర్తింపజేయవచ్చు. పాత విధానంలో పెట్టుబడుల రాకపోకలమీద నియంత్రణలు ఉండేవి. ఆ కారణంగా దేశీయ మార్కెట్‌లో వృద్ధి ఎంత సాధ్యపడేదో, అంతమేరకే తలసరి వినియోగం కూడా వృద్ధి జరిగేది. అదే నయా ఉదారవాద వ్యవస్థ వచ్చేసరికి ఇక్కడ పెట్టుబడుల రాకపోకలమీద నియంత్రణలు లేవు. ఉత్పత్తిని పెంచుకోవచ్చు. కాని శ్రామిక ప్రజల వద్ద ఉన్న కొనుగోలు శక్తి చాలా పరిమితంగా ఉన్నందువలన ఇక్కడ వృద్ధిరేటు పరిమితం అవుతోంది. రెండవ అంశం: ఇక్కడ మార్కెట్‌లో సరుకుల మిగులు ఉంది. కనుక వాటిని వినియోగించే వేగాన్ని పెంచాలి. అందుకు ఉపాధి కల్పనను విస్తరించాలి. అలా ఉపాధి విస్తరించాలంటే అందుకు ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచాలి. పెరిగే ప్రభుత్వ వ్యయాన్ని బడ్జెట్‌లో ద్రవ్య లోటును పెంచడం ద్వారా గాని, సంపన్నుల మీద అదనపు పన్నులను విధించడం ద్వారా గాని భర్తీ చేసుకోవచ్చు. శ్రామిక ప్రజానీకం మీద పన్నుల భారాన్ని పెంచితే దానివలన వినిమయం ఆ మేరకు తగ్గిపోతుంది. కాని అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి బడ్జెట్ లోటును పెంచడానికి గాని, సంపన్నుల మీద పన్నులను పెంచడానికి కాని ఒప్పుకోదు. అంటే దేశంలో ఉపాధి పెరగకపోడానికి అసలు ఆటంకం అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి సాగిస్తున్న పెత్తనం. ఇప్పుడు ఒక పక్క మిగులు ఆహారధాన్యాలు పేరుకుపోవడం, ఇంకోపక్క నిరుద్యోగం పెరిగిపోవడం-ఏక కాలంలో కొనసాగడం అనే అసంబద్ధ పరిస్థితిని అధిగమించాలంటే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి పెత్తనాన్ని అధిగమించాలి. ఆ పెత్తనం నుండి బైట పడడానికి పెట్టుబడుల రాకపోకలమీద ప్రభుత్వం నియంత్రణలు పెట్టాలి. అటువంటి నియంత్రణలు పెట్టడం అంటే నయా ఉదారవాద వ్యవస్థకు ముగింపు పలకడమే. నయా ఉదారవాద విధానాల సారాంశం పెట్టుబడుల రాకపోకలు ప్రపంచవ్యాప్తంగా ఇష్టారాజ్యంగా కొనసాగడం. దానికి కళ్ళెం వేయడం అంటే నయా ఉదారవాద వ్యవస్థను తిరస్కరించడమే అవుతుంది. దేశ వృద్ధికి ప్రమాణంగా జిడిపి వృద్ధి రేటుకు బదులు ప్రజల వినియోగం వృద్ధి రేటును తీసుకున్నప్పుడు నయా ఉదారవాద విధానం కాలం అంతకు మునుపటి కాలం కన్నా చాలా హీనంగా కనిపిస్తుంది. పైగా ఈ విధానం ఆహారధాన్యాల నిల్వలను కూడా మనల్ని వినియోగించుకోనివ్వకుండా, ప్రజల కడుపులను నింపనివ్వకుండా అడ్డం పడుతోంది. మరోపక్క అదనంగా ఉపాధి కల్పించడానికి కూడా ఆటంకంగా ఉంది. అందుచేత పాత విధానం కన్నా నయా ఉదారవాద విధానం హీనమైనది.

# ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో ఆంధ్రుల పాత్ర



భారత దేశ స్వాతంత్ర్య సమర చరిత్రలో బ్రిటిషు పాలనకు వ్యతిరేకంగా జరిపిన శాసనోల్లంఘనలో భాగంగా, మహాత్మా గాంధీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రెసు జరిపిన అహింసాయుత సత్యాగ్రహమే ఉప్పు సత్యాగ్రహం. అది మహాత్మా గాంధీచే ప్రారంభించ బడిన ఒక అహింసా ప్రచారోద్యమం. ఇది బ్రిటిష్ రాజ్ కు వ్యతిరేకంగా జరిగింది. ఉప్పుపై పన్ను చెల్లిం చేందుకు నిరాకరించి, మార్చి 12, 1930న చేప ట్టిన దండి యాత్రనే ఉప్పు సత్యాగ్రహంగా పేర్కొంటారు. సంపూర్ణ స్వరాజ్యం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాల సారమే ఈ ఉప్పు సత్యాగ్రహం. ఈ యాత్ర సబర్మతి ఆశ్రమం నుంచి ఎనభై మందితో ప్రారంభమై గుజరాత్ లోని సముద్ర తీరంలో ఉన్న పల్లెటూరు దండి వరకూ సాగింది. కనుక దీనికి ఉప్పు సత్యాగ్రహ కార్యక్రమంగా పేర్కొంటారు. కోట్లమంది భారతీయులపై బ్రిటిష్ రాజ్ వేసే ఉప్పు పన్నుకు వ్యతిరేకించిన మౌన నిరసన కార్యక్రమం అది. దానిని దండి సత్యాగ్రహం అనీ, దండి యాత్ర అనీ, దండి మార్చ్ అనీ పిలుస్తారు.
1920 – 22 నాటి సహాయ నిరాకరణోద్యమం తరువాత ఈ మార్చ్ బ్రిటిష్ అధికారానికి అత్యంత ముఖ్యమైన వ్యవస్థీకృత సవాలు విసిరింది. 1930 జనవరి 26 న భారత జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్య నినాదం ప్రకటించిన వెంటనే దండి సత్యాగ్రహం మొదలైంది. ఉప్పు పన్ను బ్రిటిష్ రాజ్ పన్ను ఆదాయంలో 8.2% వరకూ ఉంటుంది. పేద భారతీయులకు చాలా భారంగా ఉండే పన్ను ఇది. ఉప్పు తయారీనే నిరసనకు, సత్యాగ్రహానికి తాను ఎందుకు ఎంపిక చేసిందీ వివరిస్తూ గాంధీ... "గాలి, నీరూ... ఆ తరువాత బహుశా ఉప్పే జీవితానికి అత్యవసరం" అని అని పేర్కొన్నారు.
ఉప్పు చట్టాలను ధిక్కరించడం ద్వారా గాంధీ శాసనోల్లంఘనను ప్రారంభిస్తారని ఫిబ్రవరి 5 న వార్తా పత్రికలు రాసాయి. ఉప్పు సత్యాగ్రహం మార్చి 12 న అహ్మదాబాదు లోని సబర్మతి ఆశ్రమంలో ప్రారంభమై ఏప్రిల్ 6 న దండిలో ముగుస్తుందని పత్రికలు పేర్కొన్నాయి. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మా గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ లోని దండి వద్ద ఉప్పు తయారు చేసారు. శాసనోల్లంఘన ఉద్యమంలో ఎక్కువ మంది పాల్గొనేలా స్ఫూర్తినిచ్చే బలమైన ప్రారంభ ఘటనగా దండి యాత్ర ఉపయోగ పడింది. మహాత్మా గాంధీ తన 79 మంది సత్యాగ్రహ వాలంటీర్లతో సబర్మతి ఆశ్రమంలో ఈ యాత్రను ప్రారంభించారు. ఈ సత్యాగ్రహం ప్రారంభానికి కొన్నిరోజులకు ముందే బ్రిటిష్ వారు గాంధీని మార్చి 5, 1930 న అరెస్టు చేశారు. ఈ సత్యాగ్రహం దాదాపు ఒక సంవత్సర కాలం నడిచింది. ఈ సత్యాగ్రహం మూలంగా దాదాపు 80,000 వేలకు పైగా భారతీయులు కారాగారాల పాలయ్యారు. లక్షల కొద్దీ భారతీయులు స్వాతంత్రోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. దండి మార్చిలో మహాత్ముడితో పాటు 78 మంది అనుచరులు పాల్గొన్నారు.
ఆంధ్ర ప్రాంతం నుంచి దండి మార్చిలో గాంధీతో పాటు నడిచిన ఏకైక తెలుగు వ్యక్తి యెర్నేని సుబ్రహ్మణ్యం. తర్వాత కాలంలో ఆయన గాంధీ సిద్ధాంతాలతో కొమరవోలులో ఒక ఆశ్రమాన్ని స్థాపించారు.
నెల్లూరులో ఉప్పు సత్యాగ్రహం నిర్వహించిన దండు నారాయణ రాజును నాటి ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టడంతో ఆయన అక్కడే మరణించారు. ఉప్పు సత్యాగ్రహం సమయం లోనే 'కవిరాజు' త్రిపురనేని రామస్వామి చౌదరి... "వీర గంధము తెచ్చినారము వీరులెవ్వరొ తెల్పుడి" అనే గేయ కవితను రాశారు. మాక్సిం గోర్కీ రాసిన రష్యన్ నవల 'ది మదర్'ను 'అమ్మ' పేరుతో తెలుగులోకి అనువదించిన క్రొవ్విడి లింగరాజు ఈ ఉద్యమ సమయంలోనే దేశ ద్రోహం నేరంపై జైలుకెళ్లారు. బ్రహ్మ జోస్యుల సుబ్రహ్మణ్యం సీతానగర ఆశ్రమాన్ని స్థాపించారు. దీన్నే 'ఆంధ్రా దండి'గా పిలుస్తారు. ఉప్పు సత్యాగ్రహం సందర్భం లోనే కేంద్ర శాసన సభకు రామదాసు పంతులు, శాసన మండలి సభ్యత్వానికి స్వామి వెంకటాచలం రాజీనామాలు చేశారు. ఉప్పు చట్టాలను ఉల్లఘించి బులుసు సాంబమూర్తి, ఉన్నవ లక్ష్మీనారాయణ ( మాలపల్లి నవల రచయిత), ఖాసా సుబ్బారావు లాఠీ దెబ్బలు తిన్నారు.టంగుటూరి ప్రకాశం పంతులు మద్రాసులోని తన నివాసం వేదవనంలో సత్యాగ్రహ కేంద్రాలను ఏర్పాటు చేశారు. విశాఖ పట్నంలో తెన్నేటి విశ్వనాథం, మచిలీ పట్నంలో అయ్యదేవర కాళేశ్వరరావు, రాయలసీమ పరిధిలో కల్లూరి సుబ్బారావు ఉప్పు సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు. నెల్లూరులోని మైపాడు బీచ్‌లో బెజవాడ గోపాలరెడ్డి ఉప్పు తయారు చేసి ప్రజలకు అమ్మారు. అలా లక్షలాది మంది తమ సొంత ఉప్పును తయారు చేసుకున్నారు.

# నిజాం వ్యతిరేక పోరాట యోధుడు

మందుముల నరసింగరావు (మార్చి 17, 1896 – మార్చి 12, 1976) నిజాం విమోచన పోరాట యోధుడు, రాజకీయ నాయకుడు, పత్రికా రచయిత, న్యాయవాది, ఆంధ్ర జనసంఘ స్థాపకులు, సంఘ సంస్కర్త, పాలమూరు జిల్లాకు చెందిన సమరయోధుడు మందుముల నరసింగరావు మార్చి 17, 1896 న ప్రస్తుత రంగారెడ్డి జిల్లా చేవెళ్ళలో జన్మించారు. తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన నరసింగరావు న్యాయ శాస్త్రంలో పట్టభద్రులు అయినారు. పర్షియన్ భాషలో కూడా అయన గొప్ప పండితులు, పత్రికా రచయితగా పేరు పొందారు. 1921లో ఆంధ్ర జనసంఘాన్ని స్థాపించిన వారిలో ఒకడు. 1927లో న్యాయవాద వృత్తికి స్వస్తి చెప్పి పత్రికారచన, రాజకియాలు చేపట్టారు. 1927లో రయ్యత్ అనే ఉర్దూ వార్తాపత్రిక స్థాపించి సంపాదక బాధ్యతలు చేపట్టారు. మందుముల, సమర రంగంలో కూడా కీలకపాత్ర వహించి 1937లో ఇందూరు (నిజామాబాదు) లో జరిగిన 6వ ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించారు. 1938–42 కాలంలో నిజాం లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఉన్నారు. 1947లో జాయిన్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్టు అయ్యారు. బాల్య వివాహాల రద్దుకు, వితంతు వివాహాలకు బాగా కృషి చేశారు. 1952లో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున హైదరాబాదు శాసనసభకు ఎన్నికయ్యారు. 1957–62 కాలంలో రాష్ట్ర మంత్రివర్గంలో పని చేశారు. నిజాం కాలంలోని దుష్పరిపాలనను వర్ణిస్తూ "50 సంవత్సరాల హైదరాబాదు" గ్రంథాన్ని స్వీయజీవిత చరిత్రగా రచించారు. టేకుమాల రంగారావు, మాడపాటి హనుమంత రావు, మిట్ట లక్ష్మీనరసయ్య, ఆదిరాజు వీరభద్రరావు, నడింపల్లి జానకి రామయ్య, బూర్గుల రామకృష్ణా రావు, బోయినపల్లి వెంకట రామారావు, కొమ్మవరపు సుబ్బారావు బూర్గుల నరసింహా రావు, డాక్టర్ పందింటి రామస్వామి నాయుడు తదితరులతో కలిసి 'ఆంధ్ర జనసంఘం'ను స్థాపించారు.
హైదరాబాద్ సంస్థాన ఆధునిక చరిత్రలో రావి నారాయణరెడ్డి, ముఖ్దూం మొహియుద్దీన్ వంటివారు అతివాద వర్గం ప్రతినిధులు కాగా, బూర్గుల రామ కృష్ణారావు, మందుముల నరసింగ రావు, మాడపాటి హనుమంత రావు, మాదిరాజు రామకోటీశ్వర రావుతదితరులు మితవాదులు. భువనగిరిలో జరిగిన ఆంధ్రమహా సభలకు వివిధ గ్రామాల నుండి ఎడ్ల బండ్లపై వచ్చిన వారు...రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, మందుముల నరసింగరావు, బూర్గుల రామకృష్ణరావు లాంటి ప్రముఖులను ఎడ్ల బండ్ల మీద ఊరేగించారు. ఆయన బాల్య వివాహాల రద్దుకు, వితంతు వివాహాలకు బాగా కృషిచేశారు. 1952లో కల్వకుర్తి నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున హైదరాబాదు శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957–62 కాలంలో రాష్ట్ర మంత్రివర్గంలో పనిచేశాడు.
నిజాం కాలంలోని దుష్పరిపాలనను వర్ణిస్తూ "50 సంవత్సరాల హైదరాబాదు" గ్రంథాన్ని స్వీయజీవిత చరిత్రగా రచించాడు. యాభై ఏళ్ల హైదరాబాదు నగర సమగ్రచరిత్ర ఈ గ్రంథం. హైదరాబాదు రాజకీయ సామాజిక జీవనంలో ప్రధానపాత్ర పోషించి, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ప్రజాస్వామ్య ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన మందుముల నరసింగరావు కలం నుండి వెలువడిన రచన. ప్రత్యక్ష సాక్షిగా ఆయన కథనం. మందుముల నరసింగరావు కూతురు అనంతలక్ష్మిని బూర్గుల రామకృష్ణారావు రెండో వివాహం చేసుకున్నారు.
ఎ సమర యోధుడిగా పేరుపొందిన మందుముల రామచంద్రారావు ఆయన సోదరుడు. మార్చి 12, 1976 న మందుముల మరణించారు.

# లక్షలాది మందికి స్ఫూర్తిదాయకం

తొమ్మిది దశాబ్ధాల క్రితం జాతిపిత మహాత్మా గాంధీ దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించి, వేలాది మందితో నిరసన తెలిపి, లక్షలాది మందిని చైతన్య పరిచిన సంఘట న. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మా గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ లోని దండి వద్ద ఉప్పు తయారు చేసి స్ఫూర్తిని కల్పించిన మరిచి పోలేని నేపథ్యం. ఉప్పు సత్యాగ్రహ ప్రచారం గాంధీ ప్రవచించిన సత్యాగ్రహ సూత్రాలపై ఆధార పడింది. 1930 ప్రారంభంలో, బ్రిటిషు పాలన నుండి భారత సార్వ భౌమత్వాన్ని, స్వయం పాలననూ సాధించు కోవటానికి భారత జాతీ య కాంగ్రెస్, తన ప్రధాన వ్యూహం గా సత్యాగ్రహాన్ని ఎంచుకుంది. ప్రచారాన్ని నిర్వహించడానికి గాంధీని నియమించింది. 1882 బ్రిటిషు ఉప్పు చట్టాన్ని గాంధీ తమ సత్యాగ్రహ మొదటి లక్ష్యంగా ఎంచుకున్నారు. గాంధీ, తన ప్రార్థన సమావేశాల లోనూ పత్రికలతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ, ప్రకటనలు ఇస్తూ ప్రపంచ వ్యాప్తంగా మీడియాను ఈ మార్చ్ కోసం సిద్ధం చేశాడు. మార్చ్‌కు ముందు రోజు సాయంత్ర పు ప్రార్థనలో గాంధీ చెప్పేది వినడా నికి వేలాది మంది భారతీయులు సబర్మతికి చేరుకున్నారు. అమెరి కన్ పత్రిక, ది నేషన్ ఇలా రాసింది: "గాంధీ ఇచ్చే పోరాట ప్రకటన వినడానికి 60,000 మంది ప్రజలు నది ఒడ్డున గుమిగూడారు. ఈ పోరాటపు పిలుపు బహుశా ఇప్పటి వరకు ఇచ్చిన పిలుపులన్నిటి లోకీ విలక్షణమైనది". భారతదేశంలో బ్రిటిషు పాలనకు వ్యతిరేకంగా జరిపిన శాసనోల్లం ఘనలో భాగంగా, మహాత్మా గాంధీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రె సు జరిపిన అహింసాయుత సత్యా గ్రహమే ఉప్పు సత్యాగ్రహం. దీన్ని దండి సత్యాగ్రహం అనీ, దండి యాత్ర అనీ, దండి మార్చ్ అనీ కూడా పిలుస్తారు. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ తీరం లోని దండి వద్ద ఉప్పు తయారు చేసాడు. శాస నోల్లంఘన ఉద్యమంలో ఎక్కువ మంది పాల్గొనేలా స్ఫూర్తినిచ్చే బలమైన ప్రారంభ ఘటనగా దండి యాత్ర ఉపయోగ పడింది. మహాత్మా గాంధీ తన 79 మంది సత్యాగ్రహ వాలంటీర్లతో సబర్మతి ఆశ్రమంలో ఈ యాత్రను ప్రారంభించాడు. దండి సత్యాగ్రహం లో మహాత్ముని తో కలిపి 80మంది పాల్గొన్నారు. 1.మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ, గుజరాత్, 2. ప్యారేలాల్ నయ్యర్, పంజాబ్, 3. ఛగన్‌లాల్ నాథ్థు భాయ్ జోషి, గుజరాత్, 4. పండిత నారాయణ్ మోరేశ్వర్ ఖరే మహారాష్ట్ర, 5. గంపత్ రావ్ గోడ్సే మహారాష్ట్ర, 6. ప్రథ్వీరాజ్ లక్ష్మీదాస్ అషర్ గుజరాత్, 7. మహావీర్ గిరి 8. బాల్ దత్తాత్రేయ కాలేల్కర్ మహారాష్ట్ర, 9. జయంతి నాథూభాయ్ పరెఖ్ గుజరాత్, 10. రసిక్ దేశాయ్ గుజరాత్, 11. విఠల్ లీలాధర్ థక్కర్ గుజరాత్, 12. హరఖ్జీ రాంజీభాయ్ గుజరాత్, 13. తన్సుఖ్ ప్రన్షంకర్ భట్టు గుజరాత్, 14.కాంతీలాల్ హరి లాల్ గంధి గుజరాత్, 15. ఛోటూ భాయ్ ఖుషల్భాయ్ పటేల్ గుజరాత్, 16. వాల్జీభాయ్ గోవింద్‌జీ దేశాయ్ గుజరాత్, 17. పన్నాలాల్ బలభాయ్ ఝవేరి గుజరాత్, 18. అబ్బాస్ వర్తేజీ గుజరాత్, 19. పుంజా భాయ్ షా కూడా గుజరాత్, 20. మాధవ్‌జీ భాయ్ థక్కర్ గుజరాత్, 21.నరంజీ భాయ్ గుజరాత్, 22. మగన్ భాయ్ వోర గుజరాత్, 23. దుంగార్సీ భాయ్ గుజరాత్, 24. సోమాలాల్ ప్రాగ్జీ భాయ్ పటేల్ పొగ తాగడంతో మసకబారుతున్న బతుకులు (12 మార్చి "నేషనల్ నో స్మోకింగ్ డే" సందర్భంగా) అత్యధిక మరణాలకు కారణంగా నిలుస్తున్న పొగ తాగడమనే దులవాటు పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ప్రతి ఏట 12 మార్చిన "నేషనల్ నో స్మోకింగ్ డే" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. ఊపిరితిత్తులకు సంబంధించిన ప్రాణాంతక వ్యాధులు, శరీరంలో ప్రాణ వాయువు మోతాదులు తగ్గడం, బిపీ/స్ట్రోక్ లాంటి హృద్రోగాలకు దారి తీస్తున్న పొగ తాగడమనే దురలవాటు బారిన పడిన మిలియన్ల ప్రజలు మరణం అంచున తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకోవడం, కుటుంబాలు ఆర్థిక సమస్యలను ఎదుర్కోవడం, కుటుంబ సభ్యులు అనాధలుగా మారడం లాంటి ప్రతికూలతలు పొగరాయుళ్లను వెంటాడుతున్నాయి. పొగ తాగడాన్ని క్రమంగా తగ్గించడంతో ఫలితంగా సత్వరమే బిపీ, ఊపిరితిత్తులు, గుండె స్పందనలు మెరుగవుతాయి. పొగ మానేస్తే శరీరంలో ప్రమాదకర కార్బన్ మోనాక్సైడ్ పరిమాణం తగ్గుతూ ఆరోగ్య పునరుద్ధరణకు బాటలు పడతాయి. సిగరెట్లు కాల్చడంతో వేల సంఖ్యలో రసాయనాలు విడుదల అయినప్పటికీ అందులో 70 వరకు ప్రమాదకర రసాయనాలు (కర్బన రసాయనాలు, క్యాన్సర్ కారకాలు, లోహాలు, వాయువులు, నికోటిన్, తార్ లాంటివి) ప్రాణాంతకమైనవి ఉన్నట్లు గుర్తించారు. పొగ తాగడమనే దురలవాటు తీవ్ర ప్రభావాలను దృష్టిలో పెట్టుకొన్న ప్రపంచ పౌర సమాజం 1984 నుంచి ప్రతి ఏట 2వ బుధవారం రోజున విశ్వవ్యాప్తంగా "నేషనల్ నో స్మోకింగ్ డే" పాటించడం కొనసాగుతున్నది. పొగను వదిలితే ఆరోగ్యం మెరుగవుతుందనే నినాదాన్ని క్రిందటి స్థాయి వరకు ప్రచారం చేయడం నేటి అవసరంగా భావించాలి. ప్రత్యక్షంగా పొగ తాగడంతో పాటు పొగరాయుళ్లతో పాటు వారు వదిలే పొగను పీల్చే సెకండ్ హాండ్ స్మోకర్స్ కూడా పొగ తాగినట్లుగా, అనారోగ్యం పాలు అవుతారని భావించాలి. పొగ తాగడం ప్రాణాంతకం కావడంతో బహిరంగ ప్రదేశాల్లో స్మోకింగ్ నిషేధం విధించబడడం సముచిత నిర్ణయంగా కొనియాడాలి. పొగ తాగడంవల్ల ఊపిరితిత్తులు, నోటి క్యాన్సర్ సంభావ్యత పెరుగుతుందని పొగరాయుళ్లు గమనించాలి. పొగ తాగడం వల్ల జీర్ణనాళం, మూత్రపిండాలు, కాలేయం, యూరినరీ బ్లాడర్ లాంటి ప్రధాన అవయవాలు కూడా దెబ్బతినడం ఖాయమని తేలింది. 2025 నేషనల్ నో స్మోకింగ్ డే ఇతివృత్తంగా "అన్‌మాస్కింగ్ ది అప్పీల్" లేదా "విజ్ఞప్తులను విందాం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. పొగ తాగడమనే దురలవాటు వల్ల వ్యక్తి జీవితకాలం కనీసం 10 ఏండ్లు తగ్గుతుందని తేలడం ప్రమాద హెచ్చరికగా భావించాలి. స్టైల్‌గా పొగ పీల్చడం వల్ల అనారోగ్యాలు, ఆర్థిక భారం, ఆసుపత్రి బిల్లులు, సమాజంలో చెడు పేరు, కుటుంబాల్లో చీకట్లతో పాటు చివరికి అకాల మరణం లాంటివి ఉచితంగా వస్తాయని పొగరాయుళ్లు బుద్ది తెచ్చుకోవాలి. పొగ తాగడం వల్ల చికాకు లేదా ఇర్రిటేషన్, పొగ పట్ల తీవ్రమైన కోరిక, చంచలత్వం, నిద్రలేమి లాంటి రోగ లక్షణాలు బయట పడడం, తర్వాత తీవ్రమైన ఊపిరితిత్తులు, హృద్రోగాలు, శ్వాస క్రియ రోగాలకు దారి తీస్తుంది. "పొగకు స్వస్తి పలుకుదాం – కొత్త జీవితాలను ప్రారంభిద్దాం" అంటూ శారీరక మానసిక ఆరోగ్యాలను ఆహ్వానిస్తూ, తన కోసమే కాదు తనను నమ్మిన వారి కోసం ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకుందాం. మన ప్రాణాలు తీయక ముందే మనమే పొగకు విడాకులిద్దాం. పొగకు లొంగకుండా మన జీవితాలను సుసంపన్నం చేసుకుందాం. పొగ దురలవాటు డబ్బుతో ముడిపడింది కాదని, కుటుంబ జీవితాలతో సంబంధాన్ని పెనవేసుకుందని తెలుసుకోవాలి. పొగను వదిలితే నీ ఆరోగ్యంతో పాటు పర్యావరణ ఆరోగ్యం కూడా దెబ్బ తింటుందని మరువరాదు. తమ బతుకులు పొగసూరక ముందే బుద్ధి తెచ్చుకొని పొగకు 'నో' చెబుదాం, ఆరోగ్యకర జీవితానికి 'ఎస్' చెబుదాం.

# మసకబారుతున్న పొగబతుకులు

అత్యధిక మరణాలకు కారణంగా నిలుస్తున్న పొగ తాగడమనే దులవాటు పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ప్రతి ఏట 12 మార్చిన "నేషనల్ నో స్మోకింగ్ డే" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. ఊపిరితిత్తులకు సంబంధించిన ప్రాణాంతక వ్యాధులు, శరీరంలో ప్రాణ వాయువు మోతాదులు తగ్గడం, బిపీ/స్ట్రోక్ లాంటి హృద్రోగాలకు దారి తీస్తున్న పొగ తాగడమనే దురలవాటు బారిన పడిన మిలియన్ల ప్రజలు మరణం అంచున తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకోవడం, కుటుంబాలు ఆర్థిక సమస్యలను ఎదుర్కోవడం, కుటుంబ సభ్యులు అనాధలుగా మారడం లాంటి ప్రతికూలతలు పొగరాయుళ్లను వెంటాడుతున్నాయి. పొగ తాగడాన్ని క్రమంగా తగ్గించడంతో ఫలితంగా సత్వరమే బిపీ, ఊపిరితిత్తులు, గుండె స్పందనలు మెరుగవుతాయి.
పొగ మానేస్తే శరీరంలో ప్రమాదకర కార్బన్ మోనాక్సైడ్ పరిమాణం తగ్గుతూ ఆరోగ్య పునరుద్దరణకు బాటలు పడతాయి. సిగరెట్లు కాల్చడంతో వేల సంఖ్యలో రసాయనాలు విడుదల అయినప్పటికీ అందులో 70 వరకు ప్రమాదకర రసాయనాలు (కర్బన రసాయనాలు, క్యాన్సర్ కారకాలు, లోహాలు,
వాయువులు, నికోటిన్, తార్ లాంటివి) ప్రాణాంతకమైనవి ఉన్నట్లు గుర్తించారు. పొగ తాగడమనే దురలవాటు తీవ్ర ప్రభావాలను దృష్టిలో పెట్టుకొన్న ప్రపంచ పౌర సమాజం 1984 నుంచి ప్రతి ఏట 2వ బుధవారం రోజున విశ్వవ్యాప్తంగా "నేషనల్ నో స్మోకింగ్ డే" పాటించడం కొనసాగుతున్నది.
పొగను వదిలితే ఆరోగ్యం మెరుగవుతుందనే నినాదాన్ని క్రిందటి స్థాయి వరకు ప్రచారం చేయడం నేటి అవసరంగా భావించాలి. ప్రత్యక్షంగా పొగ తాగడంతో పాటు పొగరాయుళ్లతో పాటు వారు వదిలే పొగను పీల్చే సెకండ్ హాండ్ స్మోకర్స్ కూడా పొగ తాగినట్లుగా, అనారోగ్యం పాలు అవుతారని భావించాలి. పొగ తాగడం ప్రాణాంతకం కావడంతో బహిరంగ ప్రదేశాల్లో స్మోకింగ్ నిషేధం విధించబడడం సముచిత నిర్ణయంగా కొనియాడాలి. పొగ తాగడంవల్ల ఊపిరితిత్తులు, నోటి క్యాన్సర్ సంభావ్యత పెరుగుతుందని పొగరాయుళ్లు గమనించాలి. పొగ తాగడం వల్ల జీర్ణనాళం, మూత్రపిండాలు, కాలేయం, యూరినరీ బ్లాడర్ లాంటి ప్రధాన అవయవాలు కూడా దెబ్బతినడం ఖాయమని తేలింది. 2025 నేషనల్ నో స్మోకింగ్ డే ఇతివృత్తంగా "అన్‌మాస్కింగ్ ది అప్పీల్" లేదా "విజ్ఞప్తులను విందాం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. పొగ తాగడమనే దురలవాటు వల్ల వ్యక్తి జీవితకాలం కనీసం 10 ఏండ్లు తగ్గుతుందని తేలడం ప్రమాద హెచ్చరికగా భావించాలి. స్టైల్‌గా పొగ పీల్చడం వల్ల అనారోగ్యాలు, ఆర్థిక భారం, ఆసుపత్రి బిల్లులు, సమాజంలో చెడు పేరు, కుటుంబాల్లో చీకట్లతో పాటు చివరికి అకాల మరణం లాంటివి ఉచితంగా వస్తాయని పొగరాయుళ్లు బుద్ధి తెచ్చుకోవాలి. పొగ తాగడం వల్ల చికాకు లేదా ఇర్రిటేషన్, పొగ పట్ల తీవ్రమైన కోరిక, చంచలత్వం, నిద్రలేమి లాంటి రోగ లక్షణాలు బయట పడడం, తర్వాత తీవ్రమైన ఊపిరితిత్తులు, హృద్రోగాలు, శ్వాస క్రియ రోగాలకు దారి తీస్తుంది. "పొగకు స్వస్తి పలుకుదాం – కొత్త జీవితాలను ప్రారంభిద్దాం" అంటూ శారీరక మానసిక ఆరోగ్యాలను ఆహ్వానిస్తూ, తన కోసమే కాదు తనను నమ్మిన వారి కోసం ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకుందాం. మన ప్రాణాలు తీయక ముందే మనమే పొగకు విడాకులిద్దాం. పొగకు లొంగకుండా మన జీవితాలను సుసంపన్నం చేసుకుందాం. పొగ దురలవాటు డబ్బుతో ముడిపడింది కాదని, కుటుంబ జీవితాలతో సంబంధాన్ని పెనవేసుకుందని తెలుసుకోవాలి. పొగను వదిలితే నీ ఆరోగ్యంతో పాటు పర్యావరణ ఆరోగ్యం కూడా దెబ్బ తింటుందని మరువరాదు. తమ బతుకులు పొగసూరక ముందే బుద్ధి తెచ్చుకొని పొగకు 'నో' చెబుదాం, ఆరోగ్యకర జీవితానికి 'ఎస్' చెబుదాం.

# వుదయం కథనానికి అధికారి స్పందన

## ఉపాధి అవకాతవకలపై విచారణ షురూ...

భద్రాద్రి కొత్తగూడెం మార్చ్ 11 (వుదయం ప్రతినిధి)గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవకాతవకలు గురించి వుదయం దినపత్రికలో 'ఉపాధిలో బోగస్ హాజరుతో డబ్బులు స్వాహా 'అనే టైటిల్ తో ప్రచురితమైన కథనానికి చుంచుపల్లి మండలం ఎంపీడీవో సుభాషిని తక్షణమే స్పందించి గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవకతవకలపై దృష్టి సారించి సాధ్యమైనంత త్వరగా విచారణ చేస్తామని ఉపాధిలో జరిగిన అవకతవకల విచారణకు ప్రత్యేకంగా ఒక గ్రూప్ ని పెట్టామని విచారణ చేసిన తర్వాత ఏదైనా అవకతవకలు జరిగినట్లయితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.




# కృషి విజ్ఞాన కేంద్రంలో రైతు నేస్తం

## డా. కోట శివకృష్ణ, ప్రోగ్రాం కోఆర్డినేటర్, కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి



బెల్లంపల్లి, మార్చి11 (వుదయం ప్రతినిధి) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించడానికి, ఏర్పాటుచేసిన దృశ్య శ్రవణ పరికరాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని, వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. అల్దాస్ జానయ్య, చేతుల మీదుగా ఆన్లైన్ విధానంలో నిర్వహించడం జరిగిందని కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కోట శివకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంచిర్యాల, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రైతులు, వారు సాగు చేస్తున్న పంటలకు సంబంధించిన సమగ్ర పంటల యాజమాన్యం పైన మరియు వ్యవసాయ అనుబంధ రంగాల పైన శాస్త్రవేత్తలతో నేరుగా చర్చించే అవకాశం దొరుకుతుందని తెలియజేశారు. అంతేగాక ఇప్పటివరకు వ్యవసాయ శాఖ ద్వారా మాత్రమే 566 ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న ఈ సేవలను శాస్త్రవేత్తలతో అనుసంధానం చేసేలా 8 కృషి విజ్ఞాన కేంద్రాలు, మూడు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానాలకు విస్తరించడం ద్వారా స్థానికంగా సాగు చేసే పంటల్లో తలెత్తే సమస్యలను నేరుగా శాస్త్రవేత్తలతో చర్చించే అవకాశం ఉందని తద్వారా సాగు విధానంలో గణనీయమైన మార్పులు సంభవించే అవకాశం ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. డా. జి. శ్రీనివాస్, డైరెక్టర్ ఏ. ఆర్. ఐ. మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఆరుతడి పద్ధతిలో వరి సాగు విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా. ఐ. తిరుపతి, డా. యు. స్రవంతి. ఏ. నాగరాజు, బోధ నేతర సిబ్బంది వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జాతీయ భద్రత వారోత్సవాల ముగింపు వేడుకలు

## మై హెూమ్ఇండస్ట్రీస్ మేళ్ళచెరువు నందు ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిప్యూటీ ఛీఫ్ ఇన్స్పెక్టర్ శ్రీదేవి



మేళ్లచెరువు/ హుజూర్నగర్మార్చి 11 (వుదయం ప్రతినిధి):స్థానిక మై హెూమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మెళ్లచెరువు నందు 54 వ జాతీయ భద్రత వారోత్సవ ముగింపు సమావేశము జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ శ్రీమతి కె.వి శ్రీదేవి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 54వ జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ వారు ఇచ్చినటువంటి స్లోగన్ "వికసిత్ భారత దేశ అభివృద్ధికి భద్రతా మరియు శ్రేయస్సు అత్యంత కీలకము" అనే అంశం పై కార్మికులకు వివరించి భారత కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి వికసిత్ భారత్ అనే ప్రగతి పథంలో పరిశ్రమ భద్రత మరియు వ్యక్తి గత భద్రత కీలక పాత్ర అని ఆమె అన్నారు, ముఖ్యంగా పరిశ్రమలో ప్రమాదాలు జరగకుండా జీరో ఆక్సిడెంట్ అనే ఒక ప్రధాన ఉద్దేశంతో కార్మికులందరూ పనిచేయాలని, పరిశ్రమలో భద్రత పైఅశ్రద్ధ వహించిన యజమాన్యాలను అలాగే ఫ్యాక్టరీ చట్టాలను పాటించని వారిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తరపున ఫ్యాక్టరీల శాఖ వారు కఠినము గా వ్యవహరిస్తారని ఆమె అన్నారు.పరిశ్రమలో ప్రమాదం జరగటం వలన ఆర్థికంగా పరిశ్రమలు నష్టపోతున్నాయి అని, కొన్ని సందర్భాల్లో పరిశ్రమలు మూతపడే పరిస్థితికి వెళ్తున్నాయని తద్వారా ఎంతో మంది కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ పరిశ్రమలో భద్రత పై అవగాహన కొరకు తెలంగాణ ప్రభుత్వ సహకారంతో కర్మాగారాల శాఖ మరియు నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ తెలంగాణ చాప్టర్ వారు సంయుక్తంగా ఎన్నో శిక్షణా కార్యక్రమాలు ఇస్తున్నారని అటువంటి శిక్షణలను పరిశ్రమ యాజమాన్యాలు ఉపయోగించుకోవాలని ఆమె అన్నారు.అలాగే ఈ మధ్యకాలంలో తెలంగాణ రాష్ట్రంలో వివిధ పరిశ్రమలలో జరిగినటువంటి ప్రమాదాల పై ఆమె వివరిస్తూ మై హెూమ్ సంస్థకి భద్రత పై పలు సూచనలు చేశారు, మై హెూమ్ యాజమాన్యం భద్రతపై చేపట్టినటువంటి పద్దతులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రెసిడెంట్ వర్క్స్ మరియు ప్లాంట్ హెడ్ యన్.శ్రీనివాసరావు మాట్లాడుతూ భద్రతపై యాజమాన్యము ఎల్లపుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు, కార్మికులు భద్రత తమ యొక్క జీవితంలో ఒక భాగంగా పాటించాలని పరిశ్రమలోనే కాకుండా ఇంటి యందు కూడా భద్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగులు భద్రతపై నిర్వహించిన లఘు నాటక ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఉత్తమ్ సింగ్, సేఫ్టీ డి.జి.యం సూర్యనారాయణ, పర్సనల్ సీనియర్ జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరావు, సేఫ్టీ డిపార్ట్ మెంట్ వేణు నాయుడు, కిషన్, నవీన్ ఉద్యోగులు కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థులను ఎన్నుకున్న ఎమ్మెల్సీ ఓటర్లకు కృతజ్ఞతలు

**ఏ ఎండకా గొడుగు పడుతున్న కమ్యూనిస్టు పార్టీలు**
**బిజెపి రాష్ట్ర నాయకులు నీరటి చంద్రమోహన్**



యాదాద్రి భువనగిరి/రాజపేట. మార్చి 11. వుదయం ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్, ఉపాధ్యాయుల కృషితో రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలుపొందినట్లు ఈ సందర్భంగా శిరస్సు వంచి వందనాలు చెబుతున్నట్లు బిజెపి రాష్ట్ర నాయకులు నీరటి చంద్రమోహన్ అన్నారు. మంగళవారం ఆయన రాజపేట విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి అభివృద్ధి పనుల కోసం ఒక్క రూపాయి కూడా హెచ్చించలేదని, ఆరు గ్యారెంటీలు 66 పథకాలు 120 హామీలు తో కాలం వెల్లుబుచ్చుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఒకప్పుడు టిఆర్ఎస్ తో దోస్తీ చేసిన కమ్యూనిస్టు పార్టీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీతో దోస్తీ చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వగానే కాంగ్రెస్ పార్టీని పొగుడుతున్నారని కమ్యూనిస్టులు ఏ ఎండకు ఆ గొడుగు పడుతున్న విషయం ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కమ్యూనిస్టులు వాళ్ళు చెప్పేది ఒక మాట చేసేది ఒక మాట అని ఆరోపించారు. వామపక్ష పార్టీలు రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా ప్రత్యక్ష ఎన్నికల్లో డిపాజిట్ దక్కదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి పనులు చేయడానికి ముందుకెళ్తుంటే అడ్డుకోవడం సబబు కాదని బిజెపి రాష్ట్ర నాయకుడు నీరటి చంద్రమోహన్ అన్నారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు

## ముస్లిం మైనారిటీ హక్కులను కాలరాయడమేన బిల్లుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనీఫ్ అహ్మద్. డిమాండ్



(గద్వాల మార్చి 11,వుదయం ప్రతినిధి) వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు–2024 దేశంలోని కోట్లాదిమంది ముస్లిం మైనార్టీల హక్కులను కాలరాయడమేనని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనీఫ్ అహ్మద్ ఆక్షేపించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు– 2024 పై పార్లమెంటులో చర్చ నేపథ్యంలో మంగళవారం ఆయన మహబూబ్ నగర్ లోనితన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పలు అంశాలను లేవనెత్తారు. కేంద్ర ప్రభుత్వం మైనారిటీలపై కక్ష సాధింపు చర్యలో భాగంగా ఈ బిల్లును తెస్తున్నదని ఆరోపించారు. వక్ఫ్ అంటే దేవుని ఆస్తి అని దైవ దత్తమైన ఈ ఆస్తిని కుట్రతో కాజేసేందుకు కేంద్రంలోని ప్రభుత్వం ప్రయత్నించడం సరికాదని విమర్శించారు. ఇస్లామిక్ చట్టాల ప్రకారం దైవ సంబంధిత, మత సంబంధిత అంశాల నిర్వహణకు దాతల ద్వారా భూమి సమకూర్చబడిందని తెలిపారు. ఈ ఆస్తి పూర్తిగా ఇస్లాంలోని నిరుపేదల సంక్షేమానికి ఉపయోగించబడుతున్నదని తెలిపారు. దేశవ్యాప్తంగా 9.4 లక్షల ఎకరాలు 8.7 లక్షల కోట్ల విలువగల ఆస్తులు వక్ఫ్ బోర్డుకు ఉన్నాయని తెలిపారు. వాస్తవంగా ఈ ఆస్తులని ముస్లిం మైనార్టీ సంస్థల చేత నిరుపేదల సంక్షేమం కొరకు ఉపయోగించబడుతున్నాయని తెలిపారు. తప్పుడు లెక్కలతో తప్పుడు సమాచారంతో కేంద్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ముస్లిం మైనార్టీ ఆస్తులను కాజేసేందుకు కుట్రలు పన్నుతున్నదని ఆరోపించారు. ఆ కుట్రలో భాగంగానే వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని తెచ్చినదని తెలిపారు.

లితెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయాలిలి

కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ను వ్యతిరేకిస్తూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలని హనీఫ్ అహ్మద్ కోరారు. ఈ సవరణ చట్టంపై అన్ని రాష్ట్రాల్లో సమగ్రంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# హెచ్ఐవి అవగాహనపై కళాజాత ప్రదర్శన...



భద్రాద్రి కొత్తగూడెం మార్చ్ 11 (వుదయం ప్రతినిధి)రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సంస్థ వారి సహకారంతో లింక్ వర్కర్ స్కీం వై ఆర్ జి కేర్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పెనగడప గ్రామంలో పి రాము, ప్రేమ్ కుమార్ కళాబృందలా పల్లె శుద్ధుల కళారూపాల ద్వారా హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాత ప్రదర్శన ద్వారా ఆటపాటలతో ప్రజలకు అర్థమయ్యే రీతిలో హెచ్ఐవి పై అవగాహన కల్పించారు. హెచ్ఐవి వచ్చిన వారు ఏఆర్టి మందుల యొక్క ప్రాధాన్యత, ఐ సి టి సి యొక్క ప్రాముఖ్యత,రక్తదానం విశిష్టత, కండోమ్ ప్రాధాన్యత, సుఖ వ్యాధుల లక్షణాలు మరియు గర్భిణీలు హెచ్ఐవి పరీక్షలు ఎందుకు చేయించుకోవాలి అనేది కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో సి ఎల్ డబ్ల్యూ జీ టీవీ సెక్రెటరీ హనుమంత్ కళాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట టౌన్ మార్చ్ 11(వుదయం ప్రతినిధి) జిల్లాలోని ధన్వాడ మండలం మంది పల్లి గ్రామానికి చెందిన నర్సింహులు అనే రైతు సాగు చేసిన వరి పంటను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ఆ రైతు తన నాలుగు ఎకరాలలో వరి పంట వేయగా ఎకరా వరకు సాగు నీరు లేక ఎండిపోయే దశకు చేరుకుంది. గతేడాది వరి సాగుకు ఎలాంటి సమస్య రాలేదని, ఈ వేసవి కాలం భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు వట్టి పోతున్నాయని, వరి పంట ఎండిపోతుందని రైతు నరసింహులు కలెక్టర్ తో ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన కలెక్టర్ జిల్లాలో ఇలాంటి పరిస్థితి ఎక్కడెక్కడ ఉందో క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్.ఈ. శ్రీధర్, మండల వ్యవసాయ శాఖ అధికారి, ఏఈఓ పాల్గొన్నారు.

# క్రీడలు మానసికంగా ఉత్సాహం కలిగిస్తాయి

## జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి



జయశంకర్ భూపాలపల్లి మార్చి 11(వుదయం ప్రతినిధి) క్రీడలు మానసికంగా ఉత్సాహం కలిగిస్తాయి అని జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో క్రీడలు నిర్వహించారు

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు అనేవి మానసికంగా ఉత్సాహం కలిగిస్తాయని అదేవిధంగా శారీరకంగా కూడా ఉపయోగపడతాయని క్రీడలలో గెలుపు ఓటములు సహజమని తెలియజేశారు.జిల్లా సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి మాట్లాడుతూ ఓటమి చెందితే బాధపడొద్దని గెలుపు వస్తే ఉప్పొంగి పోవద్దని ప్రతి దానిలో గెలుపోటములు సహజమని అన్నారు ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సిడిపిఓ రాధిక రెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ,అంగన్వాడీ టీచర్లు, కలెక్టరేట్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# శ్రీ దేవల్ బాలాజీ వెంకటేశ్వర స్వామి , కళ్యాణం రోజున దేవాలయమునకు వచ్చే కానుకలు, చందాలు ఎక్కడ ?



కోదాడ టౌన్ మార్చి 11(వుదయం) కోదాడ మున్సిపాలిటీ పరిధి లోని బండపాలెం లో ప్రతి సంవత్సరం మార్చిలో హెూలీ రోజున జరిగే దేవల్ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవానికి చుట్టుపక్క గ్రామాల భక్తులు భారీ ఎత్తున హాజరవుతారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు బియ్యం,నగదు, కానుకల రూపంలో సమర్పిస్తారు. వచ్చిన కానుకలు ఒక్క రూపాయి కూడా దేవాలయానికి చెందడం లేదని, ఎంత ఖర్చు పెడుతున్నారు ,ఎంత మిగులుతున్నాయి అనే విషయం కూడా చెప్పడం లేదు అని దేవాలయ చైర్మన్ ఆవేదన వ్యక్తం చేశారు. దూప దీప నైవేద్యానికి ప్రభుత్వ నుంచి రావాల్సిన నెలకు పదివేల రూపాయలు కూడా రావడం లేదని ఇక్కడ స్వామివారి కి పూజ, దీప, దూప పూజలు చేయాలంటే చాలా కష్టంగా ఉందని గుడి చైర్మన్ ముదుంబై వేణుగోపాలచార్యులు వాపోతున్నారు. కనీసం కళ్యాణం రోజున వచ్చిన చందాలు కానుకలు ఇవైనా గుడి చైర్మన్ కీ గాని ఈవో కి గానీ లెక్క చెప్పి అప్పజెప్తే మెయింటెనెన్స్ చేయడానికి ఈజీగా ఉంటుందని అంటున్నారు.దీని మీద ప్రతి ఒక్కరూ ఆలోచన చేసి ఎండోమెంట్ డిపార్ట్మెంట్ కి లేదా గుడి చైర్మన్ కు సహకరించి గుడిని అభివృద్ధి చేయవలసిందిగా కోరుతున్నారు.

# 17న పొనకల్ దిన,వారసంత ల వేలం పాట



జన్నారం, మార్చి 11(వుదయం విలేఖరి)జన్నారం మండలంలోని పొనకల్ గ్రామంలో నిర్వహించే దిన, వారసంత వేలం పాటలను నిర్వహించనున్నామని పంచాయతీ ఈవో రాహుల్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించే దిన,వారసంత ల వేలం పాటను మార్చి 17న మ.12 గంటలకు గ్రామపంచాయతీలో ఉంటుందన్నారు.దిన సంతకు రూ. 10 వేలు, వారసంతకు రూ.20 వేలు డిపాజిట్ గా చెల్లించాల్సి ఉంటుందన్నారు.తగిన ఆసక్తి, అర్హత కలవారు ఆ రోజు నిర్వహించే వేలంపాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

# ఎస్సీ వర్గీకరణ ప్రకారంగా మాదిగలకు 11 శాతం కేటాయించి చట్ట బద్ధత కల్పించాలి.

## ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి.



పరకాల మార్చి 11(వుదయం ప్రతినిధి) :పరకాల పట్టణ కేంద్రంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రెండవ రోజు రిలే నిరాహార దీక్షను ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రారంభించారు.దీక్ష శిబిరంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ కుమార్ మాదిగ మండల కార్యదర్శి పెండల సురేష్ మాదిగ మండల నాయకులు పసుల మధుకర్ మాదిగ బొచ్చు శరత్ బాబు మాదిగ చిలువేరు రమేష్ మాదిగ బట్టు సదయ్య మాదిగ కొమురయ్య మాదిగరాజు మాదిగ రాజయ్య మాదిగలు పాల్గొన్నారు.

# ఈనెల 18న పోతేపల్లిలో మెగా హెల్త్ క్యాంప్




వెల్దండ మార్చి 11 (వు దయం ప్రతినిధి) లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారి ఆధ్వర్యంలో ఈనెల 18న వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పసుల లక్ష్మారెడ్డి, క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో షుగర్ పరీక్షలు, కంటి వైద్య పరీక్షలు,హృద్రోగ సంబంధ పరీక్షలు మరియు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయబడుతుందని వారు వివరించారు. ఈ అవకాశాన్ని పోతేపల్లి మరియు గ్రామ పరిసర ప్రాంతాల వారు సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు.

# ఉద్యమాకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని



రాయపర్తి మార్చి 11( వుదయం ప్రతినిధి): తెలంగాణ ఉద్యమకారులకుసంక్షేమబోర్డుఏర్పాటుచేయాలనితెలంగాణఉద్యమకారుల ఫోరం స్టేట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారంగా. 250 గజాల ఇంటిస్థలం,25వేలపింఛన్ ,ఉద్యమకారులకు ఉద్యమ బంధు, పదివేల కోట్లతో ఉద్యమకారులకుసంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, ఆనాడు ప్రత్యేక తెలంగాణ కోసం తెలంగాణ ఉద్యమకారులు కోటి సంతకాల సేకరణ ఏ విధంగానైతే సేకరించామో , అదేవిధంగా ఈరోజు తెలంగాణ 33 జిల్లాల నుండి ఉద్యమకారులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి పోస్ట్ కార్డుపంపడంజరుగుతుంది.ఈకార్యక్రమంలోతెలంగాణ ఉద్యమకారుల ఫోరం పాలకుర్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా చిన్నపాక భద్రయ్య, శేఖర్, కుమార్, అబ్బోదు రాంబ్రహ్మాచారి, కుల్ల మల్లయ్య, గడ్డం వెంకటయ్య, రామ సుధాకర్, మై బెల్లి మల్లయ్య, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడి వర్ధంతి కార్యక్రమంలో పార్టీ పెద్దలు

నారాయణఖేడ్, మార్చి11(వుదయం ప్రతినిధి): నాగల్ గిద్ద మండలంలోని ఇరక్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పండరీనాథ్ పాటిల్ మంగళవారం 25వ వర్ధంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి సోదరులు చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి హాజరై నివాళులర్పించారు.

# అసెంబ్లీ ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అసెంబ్లీలో ప్రస్తావించాలి.

**నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతికి విజ్ఞప్తి.**
**ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా ఫోరం అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్.**



ఖానాపురం మార్చి 11 వుదయం ప్రతినిధి. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలుపరిచే విధంగా ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో ప్రస్తావించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని ఉద్యమకారుల తరుపున ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు నందగిరి రజనీకాంత్ కోరారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు అసెంబ్లీ ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో ప్రస్తావించి వెంటనే అమలుపరిచే విధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని అసెంబ్లీలో ప్రస్తావించి ఉద్యమకారులకు ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ తదితర సౌకర్యాలను వెంటనే ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే అమలుపరిచే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నియోజకవర్గ ఎమ్మెల్యేను ఉద్యమకారుల ఫోరం తరపున కోరుతున్నట్లు ఆయన తెలుపుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే అసెంబ్లీ ప్రారంభం అవడంతో నియోజకవర్గంలో అందుబాటులో లేనందున ఉద్యమకారుల సమస్యలను వాట్సప్ ద్వారా ఎమ్మెల్యేలకు ఉద్యమకారుల సమస్యలన్నిటిని పంపించినట్లు ఆయన తెలిపారు.

# వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు ఉద్యోగ నియమకాలు నిలిపివేయాలి



మధిర,మార్చి11(వుదయం ప్రతినిధి) ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యేంత వరకు అన్ని ఉద్యోగ నోటిఫికేషన్లు నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం తహశిల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా కూరపాటి సునీల్ మాదిగ మాట్లాడారు. వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నట్టు తెలిపారు. ఈ పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. వర్గీకరణకు చట్ట బద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మాజీ జస్టిస్ షమీం అక్తర్ ఏకసభ్య కమిషన్ నివేదిక ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీగా వర్గీకరించడం జరిగిందని అన్నారు. ఇందులో కొన్ని లోపాలున్నాయని, సవరించాలని కోరగా మార్చి 10 వరకు గడువు ఇచ్చినట్టు చెప్పారు. లోపాల సవరణ పూర్తి కాకుండానే ప్రభుత్వం వివిధ శాఖల్లో ఉద్యోగాల నియామకాలకు నోటిఫికేషన్లు జారీ చేసిందని పేర్కొన్నారు. దీంతో మాదిగలకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలకు టిఆర్ఎస్ నాయకులు చూంచు విజయ్, సిపిఐ నాయకులు శిలువేరు శ్రీనివాసరావు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కనకపూడి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికారి ప్రతినిధి దోర్నాల ఆంజనేయులు మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు వేల్పుల పవన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొండూరు రాజేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి కనకపూడి పవన్ మాదిగ, తెల్లూరి రాజారత్నం మాదిగ, వెంకన్న మాదిగ, ఎం ఈ ఎఫ్ పార్శపు ఏసూక మాదిగ, ఇరుగు పుల్లయ్య రావు మాదిగ, గుమ్మడి రామారావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్ పర్సన్ రమేశ్వరి కుర్మన్న



(గద్వాల మార్చి 11 వుదయం ప్రతినిధి) దళిత జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర గౌరవ మహిళా అధ్యక్షురాలుగా మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్ పర్సన్ రమేశ్వరమ్మ కుర్మన్నను నియమించినట్లు దళిత జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర వ్యవస్థపాక అధ్యక్షులు కాశపోగు జాన్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గంజిపేట కాలనిలో ఆమె నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, చిత్రపటాన్ని అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేశ్వరమ్మ కుర్మన్న మాట్లాడుతూ దళిత జర్నలిస్ట్ ఫోరమ్ లో తనకు బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. సంఘానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర సలహాదారులు నిలిపల్లి రంజిత్ కుమార్, నాయకులు కుర్మన్న, దళిత జర్నలిస్ట్ ఫోరమ్ సభ్యులు రజనీకాంత్, మన్నాపురం రాముడు, తిరుమలేష్, విజయ్ భాస్కర్, తుమ్మలచెర్వు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల పట్ల చూపుతున్న వివక్షను మార్చుకోవాలి

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ**



జయశంకర్ భూపాలపల్లి మార్చి 11(వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల పట్ల చూపుతున్న వివక్షను మార్చుకోవాలి అని ఎమ్మార్పీఎస్ మహాదేవపూర్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిగల పట్ల చూపుతున్న వివక్షను మార్చుకోవాలని నిండు అసెంబ్లీలో ఏదైతే రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ బిల్లును ఆమోదింపజేసి తర్వాతేనే నియామకాలు చేపట్టాలని అన్నారు అలా కాకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి మాదిగలకు ప్రత్యక్ష పోరు తప్పదని హెచ్చరించారు మాదిగలను వంచించి మోసపూరితంగా వ్యవహరిస్తున్న తీరు చూస్తే మాదిగలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఉనికి చాటుకోవడానికి కూడా వీలు లేనంతగా మాదిగలు ఉద్యమాలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తీరును మార్చుకొని వర్గీకరణ అయ్యేవరకు ప్రభుత్వ నియాకాలను ఆపాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొలుగూరి రాజయ్య బెల్లంపల్లి మల్లేష్ చింతకుంట్ల సదానందం లింగాల సుశాంత్ బెల్లంపల్లి జాషువా లింగాల సాగర్ లు పాల్గొన్నారు.

# రిసెర్చ్ స్కాలర్ ని సన్మానించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్, మార్చి 11,(వుదయం ప్రతినిధి ):నకిరేకల్ పట్టణానికి చెందిన గంజి సాయిరాం తమిళనాడు-చెన్నై నందు గల డాక్టర్ ఎంజిఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ యూనివర్సిటి నందు పి. హెచ్.డి విద్యార్థిగా సోమవారం సాయంత్రం విడుదల చేసిన ఫలితాల్లో ఎంపికకాబడినందున నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం రోజున నకిరేకల్ పన్నాలగూడెంలోని తన క్యాంప్ కార్యాలయం నందు అభినందించారు. పిజికల్ ఎడ్యుకేషన్ నందు మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి, పిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో డా.ఎంజిఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ యూనివర్సిటి వారు నిర్వహించిన ప్రవేశపరీక్ష మరియు ప్రజంటేషన్ %డ% ఇంటర్వ్యూ నందు ఉత్తమ ప్రతిభ కనబరచి ఎంపిక కావడం మరియు పిజికల్ ఎడ్యుకేషన్ మీద ఉన్న ఆసక్తితో అదే విభాగం నందు ఉన్నత చదువు కొనసాగించడం సంతోషించదగిన విషయం అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నకిరేకంటి ఏసుపాదం, నరేందర్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బాలరాజు



మధిర,మార్చి11(వుదయం ప్రతినిధి) మధిర మండలం ఆత్కూరు గ్రామానికి సీసీ రోడ్ల నిర్మాణానికి 23 లక్షల రూపాయలను ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ప్రారంభించిన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు. మంగళవారం ఆత్కూరు గ్రామంలో శంకుస్థాపన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేసి నందుకు మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు, గ్రామస్తులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఆత్కూరు గ్రామం నుండి మధిర వెళ్ళుటకు రోడ్డు సౌకర్యం లేక ఎంతో ఇబ్బంది పడుతుంటే ఆ రోడ్డుకు కోటి 20 లక్షల రూపాయలు మంజూరు చేసిన ఘనత భట్టి విక్రమార్క దని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లెపోగు సత్యానందం, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మీనూగు చైతన్య కంభంపాటి వీరయ్య కంటపూడి పుల్లయ్య కంభంపాటి సువార్తమ్మ భోగ్యం కృష్ణ బెజ్జం ఆదాం బెజ్జం కంభంపాటి ఏసుపాదం ఫిలిప్ పల్లె పోగు లక్ష్మయ్య కంభంపాటి చిన్నవివలమ్మ బోల్లె పోగు మాణిక్యరావు రాహేలు వెంగళ వీరయ్య భోగ్యం వెంకటమ్మ భోగ్యం పద్మ బొల్లెపోగు ఉదయమ్మ తదితరులు పాల్గొన్నారు

# చిలుకూరు గ్రామానికి 37 ఇందిరమ్మ గృహాలు మంజూరు

**గృహ నిర్మాణ పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ**



మధిర,మార్చి11(వుదయం ప్రతినిధి) మధిర మండలంలోని చిలుకూరు గ్రామానికి మోడల్ విలేజ్ గా ఎంపిక చేసిన ప్రభుత్వం గృహ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 37 ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను మంగళవారం అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం స్కూలు భవనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏపిఎం శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి మరీదు కొండలరావు, మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, లబ్ధిదారులు పాల్గొన్నారు

# మృతుని భౌతిక క్షాయానికి పూలమాల వేసిన బిల్లా సుధీర్ రెడ్డి



రాయపర్తి మార్చి 11(వుదయం ప్రతినిధి ):మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసరబోయిన రాజయ్య తండ్రి కాసరబోయిన కొమ్మురయ్య ఆనారోగ్యంతో మరణించగా,వారి భౌతిక కాయానికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆకుల సురేందర్ రావు,తౌడిశెట్టి రామారావు,మాజీ వర్ధణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్, రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,మండల నాయకులుగారే బిక్షపతి,చెందు లింగయ్య,పోగులకొండ వేణు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ పేమెంట్ అవగాహన వారోత్సవాలు



సంగెం మార్చి 11 వుదయం ప్రతినిధి రిజర్వ్ బ్యాంకు అఫ్ ఇండియా ఆదేశాల మేరకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు గవిచర్ల బ్రాంచి ఆధ్వర్యంలో రామచంద్రపురం గ్రామంతో పాటు మండల కేంద్రంలోని రవిచంద్ర కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులకు డిజిటల్ పేమెంట్ అవగాహన వారోత్సవాల అవగాహన సదస్సు మంగళవారం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సదస్సులో టీజీబీ %ఖీఱఎ% నోడల్ అధికారి ఎ. శ్రీనివాస్ %ఖీూజ% కౌన్సిలర్ యం. ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్బిఐ డిజిటల్ పేమెంట్ అవగాహన వారోత్సవలు మార్చి 1 0 నుంచి 16 వరకు నిర్వహించడం జరుగుతుంది. డిజిటల్ పేమెంట్ ఫోన్ ఫే, గూగుల్ ఫే, భీమ్ అప్, నెఫ్ట్ సేవలపై ఖాతాదారులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తెలియని వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్ స్పందించవద్దని ఏలాంటి సమాచారం చెప్పవద్దు .తెలియని వ్యక్తులు పంపే లింక్స్ క్లిక్ చేయవద్దు, లాటరీ వచ్చింది కొంత డబ్బు పంపించండి అంటే మోసపోవద్దని సూచించారు. సైబర్ నేరాలపై జాగ్రత్త ఉండాలి ఎవరైనా మోసపోతే వెంటనే 1930 సమాచారం అందజేయాలి. బ్యాంకు అందించే సేవలు ఉపయోగించుకొని డిజిటల్ సేవలపై అవగాహన కలిగివుండలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ లు ఏ. వెంకట రమణమూర్తి, యస్. వెంకటయ్య, స్కూల్ యాజమాన్యం క్రాంతి కుమార్, బ్యాంక్ సిబ్బంది, విద్యార్థులు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సుమన్ టీవీ యూట్యూబర్స్ పై తిరగబడ్డ ఏజెన్సీ గిరిజన రైతులు

**వసూళ్లకు పాల్పడుతున్న యూట్యూబర్స్**



వరంగల్ మార్చి11( వుదయం ప్రతినిధి) : రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏజెన్సీ ఆదివాసి గిరిజన రైతుల కొరకు సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు కల్పించడం జరిగింది. తాజాగా రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో అటవీ శాఖ ప్రత్యేక అనుమతులలో హక్కు పత్రం ఉన్న భూముల్లో బోర్లు గానీ, అట్టి భూముల్లో బావులు తీసుకోవచ్చని, రైతులతో దరఖాస్తులు తీసుకొని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత రైతుకు అనుమతి ఇవ్వడం జరుగుతుంది. ఇదంతా బాగానే ఉంది కానీ సుమన్ టీవీ అనే ఒక ప్రమోషనల్ యూట్యూబ్ ఛానల్ తో కొత్తగూడ మండలం సాధిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వెంకట్, నర్సంపేట కు చెందిన ఇమ్రాన్ లు ఈ ప్రమోషనల్ ఛానల్ తో ఏజెన్సీలో ఎక్కడ బోర్ ఏసినా, ఎక్కడ బావి తీసిన వెంటనే వెళ్లి ఆ వాహనాన్ని ఆపి డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బోరబండ్ల యజమానులు దగ్గర, జెసిబి యజమానులను భయభ్రాంతులకు గురిచేస్తూ మీ బండ్లను సీజ్ చేపిస్తాం.మేము తలుచుకుంటే మీ బండ్లు నడవవు అని సంబంధిత వాహన యజమానులపై బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పలువురు తెలిపారు. తాజాగా మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన కొంత మంది గిరిజన రైతులు వారికి ఉన్నటువంటి హక్కు పత్రం ఉన్న భూముల్లో సాగు నీరు కొరకు బావి త్రవ్వుచుండగా ఆ ప్రదేశానికి సుమన్ టీవీ యూట్యూబర్ అని నర్సంపేటకు చెందిన ఇమ్రాన్ అనే వ్యక్తి మీకు అనుమతి ఉందా?ఎవరి అనుమతి తీసుకున్నారు? మీకు ఎలా అనుమతిస్తారు? అని రైతులతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే సంబంధిత రైతు మేము ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఆదివాసి గిరిజన రైతులం, నేను గతంలో ఆరో ఎఫ్ ఆర్ చైర్మన్ గా పనిచేసిన, గత 40 ఏళ్ల నుండి నేను సాగు చేసుకుంటున్న భూమిలో భావి తీసుకోవడానికి సుమన్ టీవీ వారి అనుమతి తీసుకోవాలా ? అని సుమన్ టీవీ యూట్యూబర్ ను సంబంధిత రైతు నిలదీశాడు.తదనంతరం సుమన్ టీవీ మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి పేరుతో చెలామణి అవుతున్న కొత్తగూడ మండలం సాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకట్ అనే యూట్యూబర్ బావులు తీసుకుంటుంటే అవగాహన లేకుండా అడ్డంగా లోగోలు పెట్టి, రైతులతో చర్చించకుండా, వాస్త , అవాస్తవాలను తెలుసుకోకుండా, ఏజెన్సీ ఆదివాసి రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ కాలం వెలదీస్తున్నడని స్థానికులు విమర్శిస్తున్నారు.ఇదిలా ఉంటే ఉమ్మడి రాష్ట్రంలోనే సుమన్ టివి అనే ఒక యూట్యూబ్ ప్రమోషనల్ ఛానల్ ఎక్కడ కూడా సమస్యలు ఉత్పన్నమైనచోట వార్త రూపంలో ప్రదర్శించిన దాఖలాలు లేవు.అలాంటిది ఏజెన్సీ ప్రాంతం కొత్తగూడలో మాత్రం మెయిన్ స్ట్రీ మీడియా న్యూస్ ఛానల్ లకు పైబడి, రైతుల పై వ్యతిరేకంగా వార్తలను రాస్తూ ఏజెన్సీ రైతాంగానికి భయభ్రాంతులను గురి చేస్తూ ఒక యూట్యూబ్ ఛానల్ పేరుతో అడ్డగోలు వార్తలు రాస్తూ ఉన్న పరిస్థితి.మరి ఈ సుమన్ టీవీ ఛానల్ ఏదైనా కేబుల్లో గాని శాటిలైట్ లో గాని ఎయిర్టెల్, డిష్ టీవీ వంటి చానల్లో కూడా ఈ వార్తలు ప్రచురించబడవు. కేవలం ఒక వాట్సప్ అనే సాంకేతిక పరిజ్ఞానం అడ్డగా ఎంచుకొని తాను తీసిన వీడియోలను,తనే మార్ఫింగ్ చేసి వీడియో లను వార్తలు రూపకంగా ప్రదర్శిస్తూ నన్ను అడిగే వారు ఎవరూ లేరని ఈజీ మనీకి అలవాటు పడిన పరిస్థితి ఈరోజు ఏజెన్సీలో దాపరిచింది. సుమన్ టీవీ అనేది ఒక పేడ్ (డబ్బులు తీసుకునే ఛానల్) ఆర్టికల్ ప్రమోషనల్ ఛానల్ కానీ ఏజెన్సీలో ఈ ఛానల్ పేరుతో రైతులు బోరు వేసుకున్న, బావి తీసుకున్న వెంటనే ఈ సుమన్ టీవీ లోగో ఆ రైతు పొలంలో ప్రత్యక్షమవుతోంది.ఏందయ్యా అంటే ఈ బోర్ బండి ఎవరిది, ఈ జెసిబి ఎవరిది ఆ ఓనర్ నెంబర్ మాకు ఇవ్వండి అని రైతులను ఇబ్బందుల గురిచేస్తున్నటువంటి పరిస్థితి ఏజెన్సీలో కలకలం రేపుతుంది. డబ్బులు సంపాదించడానికి అనేక మార్గాలు ఉన్నప్పటికీ కేవలం ఒక యూట్యూబ్ ఛానల్ పేరుతో మీడియా ముసుగులో ఇటు రైతులను ఇబ్బందుల గురిచేస్తూ జర్నలిజం యొక్క విలువలను పూర్తిగా నాశనం చేస్తూ జర్నలిజం లాంటి పవిత్రమైన వృత్తికి కళంకం సృష్టిస్తున్నటువంటి ఈ చీడపురుగులపై పాలక వర్గాలు ,మేధావి వర్గాలు, ప్రజలే గుణపాఠం చెప్పాలని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బాధిత కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



రాయపర్తి మార్చి 11 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రానికి చెందిన కుంట రాజు, కసర పోయిన కొమురయ్య, కొత్తూరు గ్రామానికి చెందిన నారాయణ భార్య దేవక మ్మ అనారోగ్యంతో మరణించగా వారి భౌతిక కాయాలకు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపూలమాలవేసినివాళులర్పించి, ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎర్రబెల్లి వెంట మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల నాయకులు లేత ఆకుల రంగారెడ్డి ఎలమంచి శ్రీనివాసరెడ్డి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్ల స్వామి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండి అశ్రఫ్ పాషా, మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, గారే నర్సయ్య, బందెల బాలరాజ్, ముద్రబోయిన సుధాకర్, చందు రాము, చిన్నాల ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అచీవర్స్ టాలెంట్ టెస్ట్ విద్యార్థులకు నగదు పురస్కారం



నారాయణపేట టౌన్ మార్చ్ 11(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లాలో మొదటిసారిగా అచీవర్స్ అకాడమీ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందజేశారు. అచీవర్స్ టాలెంట్ టెస్ట్ 2025 చౌక్ బజార్ నారాయణపేట వారు పదవ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థినీలకు అకాడమిక్ సిలబస్ పై బహుళైచిక ప్రశ్నల మాదిరిలో వంద మార్కుల కుగాను అచీవర్స్ టాలెంట్ టెస్ట్ 2025 పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల ఫలితాలలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థి కార్తికేయ కాకతీయ హై స్కూల్,రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థిని అఫీఫా ఫిర్దోస్ లిటిల్ స్టార్ హై స్కూల్,మూడవ ర్యాంకు సాధించిన విద్యార్థి బి చరణ్ కుమార్ కృష్ణవేణి హై స్కూల్ కు నగదు అందజేశారు. ఈ బహుమతి కార్యక్రమంలో భాగంగా మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి క్యాష్ ప్రైస్ రూపాయలు 3500, రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూపాయలు 2500, మూడవ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.1500 నగదు తో పాటు మెమొంటోను బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త పిల్లల భవిష్యత్తు చదువులపై అవగాహన చేసే మోటివేటర్గా, ఉమా శంకర్,పాలిటెక్ని కాలేజ్ అధ్యాపకులు, డాక్టర్ శ్రీనివాన్ వెటర్నరీ,అసిస్టెంట్ సర్జన్ వివిధ ప్రభుత్వ ప్రైవేటు ప్రిన్సిపాల్ అధ్యాపకులు, కార్యక్రమం నిర్వాహకులు అధ్యక్షురాలు నీత నగేష్,రాజు, రాజశేఖర్. అచీవర్స్ అకాడమీ చౌక్ బజార్ సభ్యులు పాల్గొన్నారు

# ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారంలో జిల్లా కలెక్టర్ రాష్ట్రంలోనే నెంబర్ వన్ ......ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య..



కోదాడ సూర్యాపేట మార్చి 11(వుదయం) 33 జిల్లాలలో ఏ కలెక్టర్ చేయని విధంగా ఎస్సీ ,ఎస్టీల సమస్యల పరిష్కారంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిచారని ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ లో ల్యాండ్ సర్వీస్ , అట్రాసిటీస్ పై తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో శాఖల వారిగా ఎస్సీ ఎస్టీ సంక్షేమంపై కమిషన్ చైర్మన్ కు పిపిటి ద్వారా ఎస్సీ ఎస్టీలకు అమలుపరుస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించడం జరగలేదని తెలిపారు. జిల్లాలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పనితీరును చైర్మన్ కొనియాడారు. సమావేశ అనంతరం ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య ,సభ్యులు రాంబాబు నాయక్ ,జిల్లా శంకర్, కే. నీలాదేవి, లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ తేజస్ ను ఘనంగా సన్మానించారు. కలెక్టర్ పనితీరుపై సభ్యులు కలెక్టర్ కు అభినందనలు తెలిపారు.

# వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి..... మండల వ్యవసాయ అధికారి పాలెం రజిని.



ఫోటో రైట్ అప్: రైతులకు సూచనలు అందిస్తున్న మండల వ్యవసాయ అధికారి పాలెం రజిని.

కోదాడ రూరల్ మార్చి 11(వుదయం) వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కోదాడ మండల వ్యవసాయ అధికారి పాలెం రజిని అన్నారు. గత వారం రోజులుగా రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గి చలి పెరగటం వల్ల వరి పంటలో అగ్గి తెగులు పెరిగిందని సుడిదోమ, కంపునల్లి తెగుళ్లను గుర్తించడం జరిగిందని ఆమె తెలిపారు. మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ రైతులతో మాట్లాడుతూ మొదట ఆకుల పైన నూలకండి ఆకారంలో ఎర్రని మచ్చలు ఏర్పడతాయని తర్వాత గోధుమ రంగు మచ్చలుగా మారిపోతాయని మొదటి దశలో నివారించకపోతే క్రమంగా కంకుల మెడపై నల్లని మచ్చలు ఏర్పడి కంకులలోకి పోషకాలు అందకపోవడం వల్ల మెడలు విరిగిపోయి వేలాడుతూ గింజలు తాలుగా అయిపోతాయన్నారు. అగ్గి తెగులును గుర్తించిన వెంటనే యూరియా వేయటం ఆపివేసి ట్రై సైక్లోజోల్ 0.6 గ్రాములు, కాసుదామైసిన్ 2.5 యం ఎల్, ఐసో ప్రోతాయిలిన్ 1.5 యం ఎల్ ,ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఝాన్సీ మహేష్ సల్మా నగేష్ రైతులు పోలంపల్లి వీరబాబు రామ్ నరేష్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ

**దివ్యాంగ విద్యార్థుల ప్రగతి విద్య ద్వారానే సాధ్యం-**

**అదనపు కలెక్టర్ పి అమరేందర్**

**దివ్యాంగ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు - డీఈఓ రమేష్ కుమార్**



నాగర్ కర్నూల్ మార్చి 11(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని సఖి కేంద్ర ఆవరణలో జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్, అలింకో సంస్థ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ దివ్యాంగులకు మంగళవారం ఉచిత సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు. జిల్లాలో 0-18 ఏళ్లలోపు వివిధ లోపాలతో బాధపడుతున్న వారిని గత సంవత్సరం ఆగస్టు నెలలో పరీక్షలు నిర్వహించి 102 మంది దివ్యాగులకు 12 లక్షల రూపాయల వ్యయంతో 233 పరికరాలు పంపిణీ చేశారు. వీటిలో 78 వినికిడి పరికరాలు, 22 చక్రాల కుర్చీలు, 36 సీపీ కుర్చీలు, 16 రొలేటర్స్ 20 చంక కుర్చీలు, 5 బ్రెయిలీ కిట్స్, 2 సుకన్య కేన్ కిట్స్, 93 ఎంఎస్ఐ ఈడీ కిట్స్, 9 పుట్ ఆర్థోస్లు పంపిణీ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ పి అమరేందర్ మాట్లాడుతూ.... దివ్యాంగ చిన్నారులు జీవితంలో ఉన్నత స్థానానికి రావాలంటే కేవలం విద్య ఒక్కటే మార్గ నిర్దేశకం అవుతుందని అదనపు కలెక్టర్ అన్నారు. దివ్యాంగులకు మంచి విద్యను అందిస్తే వారి భవిష్యత్ స్వర్గధామకంగా మారుతుందని, ఈ విషయాన్ని ప్రతి తల్లిదండ్రులు గ్రహించాలన్నారు. అంధులైన దివ్యాంగులకు ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వారిని న్యాయమూర్తులుగా ఎంపిక చేసిన విషయాన్ని ఈ సందర్భంగా తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 3 శాతం రిజర్వేషన్లు ఆయా ప్రభుత్వాలు కల్పించారన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగపరచుకొని దివ్యాంగులైన విద్యార్థులను ఉన్నత స్థాయిలో రాణించేందుకు తల్లిదండ్రులతోపాటు ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపునకు సమగ్ర శిక్ష అభియాన్ అందించిన ఉచిత ఉపకరణాలుఎంతో ఉపయోగపడతాయన్నారు. దివ్యాంగ విద్యార్థులు ఉన్నత స్థానంలోకి రావడానికి కేవలం చదువుకుంటే సరైన ఆయుధమని తెలిపారు. దివ్యాంగులకు ప్రభుత్వ యంత్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు. వారు అనుకుంటే ఏదైనా సాధిస్తారని చెప్పారు. దివ్యాంగులకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడు ఉంటుందని చెప్పారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వాటిని సంబంధిత శాఖలతో చర్చించి పరిష్కరిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ.... జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 మండలాల పరిధిలో 3180 మంది వివిధరకాల వైకల్యాలు కలిగిన దివ్యాంగ చిన్నారులను గుర్తించడం జరిగిందని తెలిపారు. వారందరికీ విద్యతోపాటు అవసరమైన వైద్య సదుపాయాలను కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన ఉపాధ్యాయులతో విద్య అందించడంతోపాటు, ప్రతి శనివారం దివ్యాంగ విద్యార్థుల ఇంటి దగ్గరే ఫిజియోథెరపీ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ గారి ఆమోదంతో 12 లక్షల రూపాయల వ్యయంతో 102 మంది దివ్యాంగ చిన్నారులకు 233 వివిధ రకాల ఉపకరణాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్యను డిఈఓ సందర్భంగా అభినందించారు. అంతకుముందు కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య మాట్లాడుతూ.. జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు చేపట్టిన కార్యక్రమాల వివరాలను అందించే పరికరాలు, నిర్వహించే సేవలను ఆయన వివరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ ను డిఇఓ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య, సఖి కోఆర్డినేటర్ సునీత, ప్రత్యేక అవసరాలు ఉపాధ్యాయులు ప్రకాష్, రాఘవేందర్, శ్యామ్, శ్రీలత, రేనమ్మ, వసంత విజయలక్ష్మి విజయ, జయప్రకాష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



జయశంకర్ భూపాలపల్లి మార్చి 11(వుదయం ప్రతినిధి) ఉపాధ్యాయ ఉద్యోగులకు రావలసిన ఐదు డిఏలతో పాటు పిఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ తిరుపతి మంగళవారం ఒక ప్రకటలో పేర్కొన్నారు.డి టీ ఎఫ్ కమిటీ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు ఈ సమావేశం లో పలువురు డి టి ఎఫ్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలోనే అమలు చేయాల్సిన పిఆర్సి ఇప్పటికీ అమలుకు నోచుకోకపోవడం శోచనీయం అన్నారు. సి పి ఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గతంలో హామీ ఇచ్చిందని ఆ హామీ మేరకు ప్రస్తుతం అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలు అన్ని పరిష్కరించబడాలంటే తప్పనిసరిగా విద్యకు 20% నిధులు కేటాయించాలని అలా అయితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. విద్యారంగంలో రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న మోడల్ స్కూల్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా జీరో వన్ జీరో పద్దు కింద వారికి వేతనాలు విడుదల చేయాలని అదే విధంగా అవర్ లీ బేస్డ్ గా పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు వేతనాలు రాక మూడు నెలలు అవుతుందని వెంటనే వారి వేతనాలు విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు ఈ సమావేశం లో లక్ష్మణ్ నాయక్ బి.తిరుపతిరెడ్డి లు సారంగపాణి మడక మధు కొత్తపల్లి సారంగపాణి ఆర్ తిరుపతి,జె రజిత, శ్రీకాంత్, శ్రీధర్,జి సాయికుమార్, సంతోష్ కుమార్,శ్రావణ్ కుమార్, సాంబయ్య, ఎన్ సాయికృష్ణ బి తిరుపతిరెడ్డి,ఏ దేవేంద్ర, వీరేశం, ప్రభాకర్ రెడ్డి, సిహెచ్ మొండయ్య, బిక్షపతి పాల్గొనట్లు తెలిపారు.

## కస్తాల శ్రవణ్ మృతి బాధాకరం...... రాష్ట్ర ఇరిగేషన్ సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



కోదాడ హుజుర్నగర్ మార్చి 11(వుదయం) హుజూర్నగర్ పట్టణంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో దళిత నాయకులు హుజూర్నగర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రవణ్ మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మంగళవారం శ్రవణ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మూడు రంగుల కాంగ్రెస్ జెండాను శ్రవణ్ మృతదేహం పై కప్పి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రవణ్ చిన్నారుల విద్యకు అయ్యే ఖర్చు మొత్తం తానే స్వయంగా భరిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరు వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ ,సీటు బెల్టు ధరించాలని అలా ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఉందని వారు తెలిపారు.

# పెరపళ్ళ జాతర ఉత్సవాలలో పేట ఎమ్మెల్యే



నారాయణపేట టౌన్ మార్చ్ 11(వుదయం ప్రతినిధి) నారాయణపేట సమీపంలోని పేరపళ్ళ గజలమ్మ జాతర ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ జాతర ఉత్సవాలకు ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాలలో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన గ్రామస్తులు ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించి అమ్మవారికి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, పేరపళ్ళ మాజీ సర్పంచ్ శంకర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వయంపాలన దినోత్సవం



ఖానాపురం మార్చి 11 వుదయం ప్రతినిధి. మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయులు స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాలుగా విద్యను తోటి విద్యార్థులకు బోధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కే నరసింహులు, ఉపాధ్యాయులు ఎల్ బాలాజీ, ఎన్ రజితదేవి, సాంబయ్య, రాజునాయక్, రజిత, వెంకటరమణ, రజిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జడ్జీ వైఖరిని నిరసిస్తూ విధులు బహిష్కరించిన న్యాయవాదులు



నారాయణపేట టౌన్ మార్చ్ 11(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా జడ్జి అబ్దుల్ రఫి వైఖరిని నిరసిస్తూ మంగళవారం బార్ అసోసియేషన్ అధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు.జిల్లా జడ్జి రఫీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని క్రమశిక్షణ రహితంగా క్లైంట్ లను,న్యాయవాదులను కించపరుస్తూన్నారని అందుకు నిరసనగా విధులు బహిష్కరించాలని వీధుల బహిష్కరణ బార్ అసోసియేషన్ అధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్నామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్,అసోసియేషన్ సభ్యులు తెలిపారు.జిల్లా జడ్జి వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని జిల్లా పోర్టు పోలియో జడ్జి మధుసూదన్ కు,రాష్ట్ర బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింహ రెడ్డి కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నాగు రావునామాజీ,బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,ఉపాధ్యక్షుడు నందు నామాజీ,కార్యదర్శి భీమ్రెడ్డి,న్యాయవాదులు రఘువీర్ యాదవ్,సీతారామారావు,సలీం,అమిరొద్దిన్,మల్లికార్జున్,సతీష్,మదన్,కూర్మన్న గౌడ్,విజయ భాస్కర్ రెడ్డి,న్యాయవాదులు పాల్గొన్నారు.

## యండపల్లి గుట్ట వద్ద మట్టి వాహనాలు నిలిపేసిన గ్రామస్తులు



మధిర మార్చి 11 (వుదయం ప్రతినిధి) ఎండపల్లి గుట్ట నుండి నిరాటంకంగా మట్టి తోలుతున్న భారీ వాహనాలను రొంపిమల్ల, మల్లారం గ్రామ ప్రజలు నిలిపివేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కొంగర రంగయ్య, చావా నరేష్ మాట్లాడుతూ గత కొంతకాలంగా గుట్ట నుండి నిరాటంకంగా మట్టి తోలకాలు చేయడం వల్ల రోడ్డు మొత్తం గుంటల మయంగా మారిందని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, కాలినడకన వెళ్లే రైతులు, ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లు నడపటం సాధ్యం కావట్లేదని, విపరీతమైన దుమ్ముతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కాంట్రాక్టర్లు అధికారులు పట్టనట్టుండి చోద్యం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు కలగజేసుకొని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో గ్రామంలోని రైతాంగం అంతా కలసి పూర్తిగా మట్టి తోల కాలు ఆపివేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

# గంజాయి నియంత్రణపై ఉక్కు పాదం: ట్రైనీ ఐపీఎస్ కొట్టే సాయి రిత్విక్



మధిర,మార్చి11(వుదయం ప్రతినిధి) గంజాయి నియంత్రణపై ఉక్కుపాదం తో అణచివేయాలని ట్రైనీ ఐపీఎస్ కొట్టే సాయి రిత్విక్ అన్నారు. మంగళవారం స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. గంజాయి నియంత్రణపై ఉక్కుపాదం మోపుతామని, యువత గంజాయికి అలవాటు పడి అసాంఘిక కార్యక్రమాలకు లోనై జీవితాలను ఆగం చేసుకుంటున్నారని అన్నారు. గంజాయి మత్తులో దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలకు గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా మధిర పట్టణంలో అనుమతి లేకుండా నిర్వహించే బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని వైన్ షాపుల చుట్టుపక్కల రెండు మూడు షట్టర్లు అధికారంగా నిర్వహిస్తున్నారని వాటిని వెంటనే తొలగించాలని నిర్వాహలకు తెలియజేసినట్లు తెలిపారు. ముఖ్యంగా పట్టణంలోని పలు దుకాణాలకు ట్రాఫిక్ నియంత్రణ లో భాగంగా పలు సూచనలు తెలియజేసినట్లు తెలిపారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎవరు ఎటువంటి అపరిచిత కాల్స్ నుండి ఇబ్బందులు పడకుండా జాగ్రత్తగా ఉండాలని ఎవరైనా సమస్య ఉంటే మధిర పోలీస్ స్టేషన్ నెంబర్ 8712659159 సమాచారాన్ని అందించాలని అన్నారు. సైబర్ నేరగాళ్ల భారిన పడి ఎవరైనా డబ్బులు పోగొట్టుకున్నా యెడల వెంటనే 1930 నెంబర్కు సమాచారం అందిస్తే వారి పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపవద్దని ఎవరైనా నడిపినట్టు మా దృష్టికి వస్తే బండి సీజ్ చేసి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# రోబో టెక్నాలజీతో సహాయక చర్యలు,

**ముమ్మరంగా కొనసాగుతున్న సహాయక చర్యలు,**



మార్చి11(వుదయం ప్రతినిధి) డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మంగళవారం ఎస్ ఎల్ బి సి టన్నెల్ ఆఫీసులో సహాయక చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుత సహాయక చర్యల పురోగతిని సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. టన్నెల్. సహాయక చర్యలలో అనుసరించాల్సిన విధి విధానాలు, రోబోటిక్స్, మెకానికల్ పరికరాల వినియోగం, మట్టి తొలగింపు ప్రక్రియ, భద్రతా చర్యలపై విస్తృతంగా చర్చించిన అధికారులు సహాయక చర్యలను మరింత వేగవంతం చేయడానికి తీసుకోవాలని అధికారులకు అవసరమైన అన్ని చర్యలు వివరించారు. దీజ టన్నెల్ లోపల జరిగే సహాయక చర్యలలో రోబోలను ఉపయోగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మేరకు మంగళవారం ఉదయం హైద్రాబాద్ కు చెందిన అన్వి రోబోటిక్స్ సంస్థకు చెందిన బేస్డ్ కెమెరా సదుపాయం గల రోబోటిక్ ను సంస్థ ప్రతినిధులు విజయ్ అక్షయ్ లు లోకో ట్రైన్ లో సొరంగం లోకి వెళ్ళారు. అన్వి రోబోటిక్ సంస్థకు చెందిన ప్రతినిధులు దగ్గర ఆఫీసులో కమ్యూనికేషన్ వ్యవస్థ ఏర్పాట్లను ప్రారంభించినట్లు వివరించారు.. ప్రమాద ప్రదేశంలో చేపట్టే సహాయక చర్యల్లో ఎలాంటి ప్రాణనష్టం సంభవించ కుండ రోబో ల సహాయక చర్యలు ఉపయోగించుకుంటున్నట్లు వివరించారు . సహాయక చర్యల్లో కావలసిన సామాగ్రితో పాటు సహాయక బంధాలు మరోమారు కడవర్ డాగ్స్ ప్రమాద ప్రదేశానికి వెళ్లాయని తెలిపారు. ఈ సమావేశంలో, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అన్వి రోబోటిక్స్, హైడ్రా అధికారులు, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే, కేరళకు చెందిన కడావర్ డాగ్స్ స్క్వాడ్ సహా సహాయక చర్యల్లో పాల్గొంటున్న అన్ని బృందాల అధికారులు హాజరయ్యారు.

# సంక్షేమ పథకాల ఫలాలు పేదలకు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



జన్నారం,మార్చ్ 11(వుదయం విలేఖరి) పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రతి పేదోడికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపడుతుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం జన్నారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో 97 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ,షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఆర్థికంగా ఎంతో మేలును చేకుర్చుతుందని అన్నారు.ప్రతి ఆడపడుచుకు పెళ్లి అనంతరం ఒక లక్ష పదహారు వేల రూపాయలను అందిస్తుందని పేర్కొన్నారు.సకాలంలో చెక్కులను బ్యాంకులో జమ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శ

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



వెల్దండ మార్చ్ 11 ( వు దయం ప్రతినిధి) మండల కేంద్రానికి చెందిన వ్యక్తి జంగిలి ఈదమయ్య గుండెపోటుతో మృతి చెందాడు సమాచారం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి అండగా నిలుస్తానని భరోసా కల్పించారు కుటుంబ సభ్యులకు, 5000. రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఎల్లయ్య అంబానీ పరామర్శించి ఐదు వేల ఆర్థిక సాయం అందజేశారు మాజీ ఎంపీటీసీ చలిచీమల జ్యోతి నిరంజన్ . మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్. కుడుముల శ్రీనివాస్ రెడ్డి. జంగిలి ప్రసాద్ . వెల్దండ మండల బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి ఆనంద్ సతీష్. బద్కం గణేష్ . జంగిలి ప్రవీణ్. సుమన్. కె వెంకటయ్య. రవికుమార్ .మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# నిరు పేద విద్యార్థికి ఆర్థిక సాయం చేసిన రాంజీ నాయక్ చౌహాన్.



యాదాద్రి భువనగిరి/ రాజాపేట, మార్చి 11 వుదయం ప్రతినిధి: ఉత్తమ విద్యార్థి భూక్య ప్రసాద్ కు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్ మంగళవారం ఆర్థిక సాయం చేశారు. పుట్టగూడెం గ్రామం చెందిన భూక్యా ప్రసాద్ నాయక్ సిద్దిపేట ప్రభుత్వ పాఠశాల చదవుతున్నాడు. తనకు అమ్మ నాన్న చిన్న తనంలో చనిపోయారు.సిద్దిపేటలో హాస్టల్ ఉంటూ కేలో ఇండియా ఆకడామీలో శిక్షణ పొందుతున్నాడు. ఇటీవల జరగిన 9వ, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని అందులో టైమ్ ట్రాయల్ 6 కిలోమీటర్లు సిల్వర్ మెడల్, మాస్ స్టార్ట్ 10 కిలోమీటర్లు గోల్డ్ మెడల్ సాధించాడు. మౌంటెన్ బైక్ సైక్లింగ్ ఛాంపియన్షిప్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈనెల 28 నుండి 31 వరకు జరుగు పోటీలకు తెలంగాణ నుండి భూక్య ప్రసాద్ నాయక్ ప్రతినిత్యం వహిస్తున్నాడు. హర్యానా లో జరిగే జాతీయ పోటీలలో పాల్గొంటాడని కోచ్ సంజీవ్ తెలిపాడు .అతనికి ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉండడంతో సైక్లింగ్ కి కావాల్సిన సైకిల్ షూస్ జెర్సీ హెల్మెట్ మొత్తం రెండు లక్షల రూపాయల వరకు అవసరమున్నాయి . ప్రసాద్ అనాథ కావడంతో, అతని ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో సాయం చేయాలని రాంజీ నాయక్ కోరుతూ తన వంతు బాధ్యతగా ఆర్థిక సహాయం రూ. 5000/- చెసి శాలువాతో సన్మానించి మిఠాయి పంపిణీ చేశారు . దాతలు ఎవరైనా ఉంటే 96400 41237 నెంబర్ కి ఫోన్ పే చేసి మెసేజ్ ప్రసాద్ అని పోస్ట్ చేయాలని రాంజీ నాయక్ కోరారు. ఇలాంటి సమయంలో చేసిన సహాయం తన జీవితంలో ప్రసాదు మర్చిపోలేదని రాంజీ నాయక్ తెలిపారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : జిల్లా కలెక్టర్



మెదక్, ( 2025 మార్చ్ 11 వుదయం ప్రతినిధి : మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో దివ్యాంగుల ప్రజావాణి కార్యక్రమం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్వయంగా దివ్యాంగుల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రత్యేక ప్రజావాణి విశేష స్పందన లభిస్తుందని వారి ద్వారా స్వీకరించిన దరఖాస్తును సత్వర న్యాయం జరిగే దిశగా చర్యలు చేపడతామన్నారు, దివ్యాంగుల వివిధ సమస్యలపై 23 దరఖాస్తు స్వీకరించడం జరిగిందని తెలిపారు. మానవతా దృక్పథంతో వాటిని త్వరగా సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో మాతా శిశు మరణాల నియంత్రణే లక్ష్యంగా ఏ.ఎన్.ఎంలు పని చెయ్యాలి

మెదక్, ( 2025 మార్చ్ 11 వుదయం ప్రతినిధి : మంగళవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఏఎన్ఎం లతో జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతాశిశు మరణాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నా మని తెలిపారు. గర్భం దాల్చిన మహిళలు పీహెచ్‌సీ, ప్రభుత్వ ఆసు పత్రులలో వివరాలు నమోదు చేసుకుని మందులు, పౌష్టికాహారం తీసు కునేలా చర్యలు తీసుకోవాలన్నారు. రక్తహీనత, అధిక రక్తపోటు, మధుమేహం, సీ సెక్షన్, కామెర్లు, క్షయ, పిండం ఎదుగు దలకు ముందు రక్తస్రావం తదితర వాటిపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాతీయ ఆరోగ్యమిషన్ ద్వారా శిక్షణ ఇస్తున్నామన్నారు.

ఇకపై జిల్లాలో ఎలాంటి మాతా శిశు మరణాలు సంభవించకుండా చూడాల్సిన




అవసరం ఉందని, ఈ విషయాన్ని ప్రభుత్వ వైద్యులు, ఎ యన్.యం ఆశా కార్యకర్తలు సవాలుగా తీసుకోవాలని తెలిపారు. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,గ్రామాల పరిధిలో ఒక్క మాతా శిశు మరణం సంభవించకూడదన్న లక్ష్యంతో పనిచేస్తే మాత శిశు మరణాలు తగ్గిపోతాయన్నారు. గత 03 నెలలతో పోలిస్తే జిల్లాలో మాత, శిశు మరణాల సంఖ్య తగ్గిందని, ఇందుకు గాను జిల్లా కలెక్టర్ వైద్య అధికారులు, ఆశ కార్యకర్తలను అభినందిస్తూ మాత శిశు మరణాలు లేని జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చి దిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిప్యూడి ఎంహెచ్వో తూప్రాన్ జ్ఞానేశ్వర్ ,డాక్టర్ నవీన్, వెటర్నరీ హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సృజన, డాక్టర్ రోహిణి, సంబంధిత ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యే వరకు ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలి.

ధర్మసాగర్ మార్చి11(వుదయం ప్రతినిధి): ఈ రోజు ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలోనీ మెయిన్ రోడ్డు వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలోజరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 3వ రోజుకు చేరుకున్నాయి. ఈ యొక్క దీక్షలో ముఖ్యఅతిథిగా పాల్గొని



దీక్షను ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ మాట్లాడుతు, ఎస్సీ వర్గీకరణ పైన ప్రభుత్వం నియమించిన గౌరవ జస్టిస్ షమిమ్ అక్తర్ నివేదిక ఆధారంగా వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండ ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను విడుదల చేస్తూ, మాదిగలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 1 సుప్రీంకోర్టు ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేస్తామని అవసరమైతే ఇది వరకు ఇచ్చిన నియామకాల ఫలితాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ప్రత్యేకమైన ఆర్డినెన్సు తీసుకు వచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పి ఇప్పుడు వర్గీకరణ అమలు చేయకుండా గ్రూప్ 1 , 2 , 3 మరియు హెచ్ డబ్ల్యు ఓ , ఎక్సటెన్షన్ ఆఫీసర్ జాబ్స్ ఫలితాల విడుదల చెయ్యటం మాదిగలను మోసం చెయ్యటమేనని తెలిపారు. కనుక ఉద్యోగ నియమాకాలు వర్గీకరణ అమలు చేశాకే వర్గీకరణతో కూడిన ప్రభుత్వ నియామకాలు చేపట్టాలని ముఖ్యమంత్రి కూడా పునరలోచించుకోవాలని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని తను నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ , ఎల్కుర్తి మాజీ సర్పంచ్ మాదాసి యాదగిరి , ఎక్స్ ఎంపీటీసీ ధర్మసాగర్ జాలిగాపు సారయ్య, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు , కొలిపాక సుమన్ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ,కొట్టే భాస్కర్, పులిపాక శ్రావణ్, నక్క ప్రవీణ్, గంగారపు బిక్షపతి, పోలుమారి శౌరి, మాచర్ల బాబు, మారపాక విజయ్ కుమార్, నక్క శ్రీధర్, కె మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబికి అడ్డంగా దొరికిపోయిన మెదక్ మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానయ్య






మెదక్, ( 2025 మార్చ్ 11 వుదయం ప్రతినిధి : మెదక్ మున్సిపల్ రెవెన్యూ అధికారి మ్యుటేషన్ కోసం లంచం తీసుకుంటూ ఏసీబీ వలకు చిక్కిన సంఘటన మంగళవారం మెదక్ పట్టణంలో చోటుచేసుకుంది. మెదక్ మున్సిపాలిటీలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్ గా పనిచేస్తున్న జానయ్య పట్టణానికి చెందిన ఓ బాధితుడి ఇంటి మ్యుటేషన్ కోసం రూ.12 వేలు లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం... మెదక్ పట్టణానికి చెందిన ధర్మగల్ల శివ కుమార్ తన అక్క శైలజ పేరు మీద ఉన్న ఇంటి స్థలాన్ని తన పేరు మీదకు మ్యుటేషన్ చేయాలని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జానయ్యను కోరాడు. దానికి మున్సిపాలిటీ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జానయ్య రూ.20 వేలు లంచం డిమాండ్ చేశాడు.అందులో భాగంగా రూ.12 వేల ఒప్పందం కుదిరింది. దింతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్ఐ తన ఛాంబర్ లో బాధితుడు నుండి మున్సిపల్ ఆర్ఐ జానయ్య రూ.12 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాట్లు తెలిపారు. మెదక్ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఏకకాలంలో జానయ్య స్వస్థలం నల్గొండ సూర్యాపేటలో ఉన్న తన ఇంట్లో ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జానయ్యను అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నట్టు ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపారు. ఈ సోదాలో సీఐలు వెంకటేశ్వర్లు, రమేష్ తో పాటు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పార్కులు అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్

సంగారెడ్డి, మార్చి11(వుదయం ప్రతినిధి): రామచంద్రపురం శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ బాలవిహార్ పార్క్ ను కార్పొరేటర్ బూరగడ్డ పుష్ప నగేష్ పర్యటించారు. పార్క్ చివరిదశలో అభివృద్ధి పనులను కార్పొరేటర్ పరిశీలించారు.

త్వరలోనే పనులు పూర్తి కానున్నయి. పార్క్ అభివృద్ధి లో మిగిలి ఉన్న కాంపౌండ్ వాల్, ఓపెన్ జిమ్, లైటింగ్ కొరకు నిధులు మంజూరు అయ్యాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి ఇంజనీరింగ్ డీఈ నరేందర్, అధికారులు తదితరులు ఉన్నారు.

## జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

మక్తల్, మార్చి11(వుదయం ప్రతినిధి): నారాయణపేట మండలం పెరపళ్ళ గ్రామంలో మంగళవారం జరిగిన గజలమ్మ జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. జాతరకు గ్రామంతో పాటు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ శివారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## గంజి సాయిరామ్" ని అభినందించిన.. ఎమ్మెల్యే వేముల వీరేశం



తుంగతుర్తి/శాలిగౌరారం, మార్చి 11 (వుదయం ప్రతినిధి): నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పిఏగా విధులు నిర్వహిస్తున్న "గంజి సాయిరాం" ఫిజికల్ ఎడ్యుకేషన్ లో "పి హెచ్ డి స్కాలర్" గా ఎంపికైన సందర్భంగా అతన్ని ఎమ్మెల్యే వీరేశం అభినందించారు. తమిళనాడు రాష్ట్రంలోనీ డాక్టర్ ఎం.జి.ఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టూట్ నందు పిహెచ్డి అడ్మిషన్ లభించడం సంతోషంగా ఉందని గంజి సాయిరాం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప, నరేందర్ , జహంగీర్ అభినందనలు

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

రాయపర్తి మార్చి 11 (వుదయం ప్రతినిధి ): తొర్రూర్ మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు వేట ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేట ఫౌండర్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి హాజరయ్యారు.కార్యక్రమంలో వివిధ రంగాల్లో గొప్ప ప్రగతి సాధించిన మహిళలను సన్మానించడం ద్వారా సమాజంలో మహిళా సాధికారత, వారి కృషికి గౌరవం తెలియజేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వేట ఫౌండర్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మహిళా మణులను ఘనంగా సత్కరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఈ సమాజానికి నిలువెత్తు ప్రేరణ పురుషుల కంటే తక్కువ కాకుండా, అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారు. ప్రతి మహిళ తన లక్ష్యాలను సాధించేందుకు ధైర్యంగా ముందుకెళ్లాలి, ఎలాంటి అడ్డంకులైనా ఎదుర్కొని, విజయాన్ని సాధించగలరని



సూచించారు..ప్రభుత్వపథకాలనుఉపయోగించుకోవాలి మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంస్కరణలకు తోడ్పాటు %-% సమాజంలో మహిళల భద్రత, ఆర్థిక స్వావలంబన, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో మరిన్ని సంస్కరణలు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళా సాధికారత అనేది కుటుంబాల అభివృద్ధికి పునాది మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు సాగితే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు..ఈ సందర్భంగా వేట ఫౌండర్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.ఈ వేడుకను మహిళల ప్రగతికి అంకితం చేస్తూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని కోరారు. వేట ఫౌండేషన్ మహిళల అభివృద్ధికి కృషి చేస్తుంది %-% వారి శిక్షణ, ఉపాధి అవకాశాలు, మద్దతు వంటి సేవలు అందిస్తామని తెలిపారు. సమాజంలో మార్పు రావాలంటే మహిళల భాగస్వామ్యం పెరగాలి %-% అందుకు కుటుంబం, సమాజం అందరూ సహకరించాలని కోరారు. భవిష్యత్తులో మహిళలకు మరింత సహాయం చేయడానికి వేట ఫౌండేషన్ సిద్ధంగా ఉంది %-% మహిళా సాధికారత కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు.సన్మానిత మహిళా మణుల మాట్లాడుతూ. వైద్య, విద్య, క్రీడా, రాజకీయ, సేవా రంగాల్లో గుర్తింపు పొందిన మహిళలు తమ అనుభవాలను పంచుకున్నారు. సమాజంలో మహిళలకు మరింత ప్రోత్సాహం అవసరం పురుషులతో సమానంగా అవకాశాలు దొరకాలని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు మరింత మద్దతు ఇవ్వాలి స్వయం ఉపాధి, స్టార్ట్-అప్‌లు, వృత్తిపరమైన శిక్షణలో సహాయం చేయాలని కోరారు. ఇప్పటికే విజయాలు సాధించిన మహిళలు యువతకు మార్గదర్శకంగా ఉండాలి తద్వారా మరెందరో స్త్రీలు ముందుకు రావచ్చని చెప్పారు.ఈ వేడుకలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, వేట సభ్యులు, మహిళా సంఘాల నాయకులు, విద్యార్థినులు, ఉ ద్యోగస్తులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. మహిళా దినోత్సవాన్ని విజయవంతంగా జరిపినందుకు లిఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు వేట ఫౌండర్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన సీఐ శశిధర్ రెడ్డి




కాసిపేట మార్చి 11 (వుదయం విలేకరి) మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్ష రాస్తున్న సమయంలో కాసిపేట ఎస్సై వి ప్రవీణ్ కుమార్ తో కలిసి మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. శశిధర్ రెడ్డి, పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు, పరీక్షలు సజావుగా సాగేందుకు సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, పరీక్ష కేంద్రం వద్ద ఇతరులు ఉండకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు

## కొత్తూరుపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక



జన్నారం, మార్చ్ 11(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని కొత్తూరు పల్లె గ్రామ అభివృద్ధి నూతన కమిటీని ఎన్నుకున్నారు. సోమవారం రోజున గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి కొరకు గ్రామంలో విడిసి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ పెద్దలుగా గోళ్ల సత్తన్న, కానిగంటి రాజేందర్, గోళ్ల రాజన్న, శ్రీదార్ల సత్తన్న, గోళ్ళ సత్తన్న, రంగు వెంకటేష్,పర్చక తిరుపతి, కుర్సెంగ శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకముతో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి తోడ్పడతామని గ్రామాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతామని పేర్కొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె

మార్చి 11 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో వలు గ్రామాల్లో కోటి 49 లక్షలతో నిర్మించే సీసీ రోడ్లకు అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ముందుగా జమేదార్ బంజర్, పార్కలగండి, బాలరాజుగూడెం, జగ్గారం, అంకంపాలెం, ఆర్లపెంట



గ్రామాల్లో శంకుస్థాపన చేసి తదనంతరం పూసుకుంట లో నిర్మించే సీసీ రోడ్ల పనులను భూమిపూజలు చేసి ఎమ్మెల్యే చేతులతో ప్రారంభించారు ఈ పర్యటనలో భాగంగా వలు కుటుంబాలను పరామర్శించారు...ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

## నిరుద్యోగ నిర్మూలనే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం

### సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి మార్చి 11 (వు దయం ప్రతినిధి) నిరుద్యోగ నిర్మూలనే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో మంగళవారం ఈనెల 25న కల్వకుర్తి పట్టణంలో నిర్వహించే మెగా జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మెగా జాబ్ మేళాలో సుమారు 200 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నారని ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## రెండో వారం కొనసాగిన మజ్జిగ పంపిణీ



జన్నారం, మార్చ్ 11(వుదయం విలేఖరి) యువ నాయకుడు ముడుగు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రం లో గత మంగళవారం వార సంతలో ప్రారంభించిన మజ్జిగ పంపిణీ కొనసాగుతుంది. వేసవి తాపము నుండి ప్రజలకు కొంత ఉపశమనం కొరకు వార సంతకు వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు స్వచ్ఛందంగా మజ్జిగ ను పంపిణి చేస్తున్నాట్లు ముడుగు ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ చిలువేరు నర్సయ్య, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ యాదగిరి కృష్ణరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు భూమారావు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన యువతిని కుటుంబ సభ్యులకు అప్పగించిన పరకాల పోలీస్...



పరకాల మార్చి 11 (వుదయం ప్రతినిధి): పెద్ద కోడెపాక గ్రామానికి చెందిన చొల్లేటి శివ అనే వ్యక్తి మా చెల్లెలు చొల్లేటి వెన్నెల మతిస్థిమితం లేక పరకాల బస్టాండు నుండి ఎటో వెళ్లిపోయిందని పరకాల పోలీస్ స్టేషన్ కు వచ్చి పరకాల సీఐ క్రాంతి కుమార్ ని కలవగా వెంటనే స్పందించి సీసీ కెమెరాల ఇన్చార్జ్ హెూంగార్డ్ సుధాకర్ తో సీసీ కెమెరాలు చెక్ చేయమని ఆజ్ఞాపించగా వెంటనే సీసీ కెమెరాలు చెక్ చేసి ఆమె వెళ్లిన రూట్ ని కనిపెట్టి అదే రూట్ లో వెళ్లి అతిస్థిమితం లేని సదరు తప్పిపోయిన యువతి ఆచూకీ తెలిపిన పరకాల ఎస్సై సబ్బాని శివకృష్ణ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. తప్పిపోయిన యువతి ఆచూకీ తెలుసుకుని అప్పగించినదుకు పరకాల పోలీస్ వారికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## పడమటిపల్లిలో విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణీ

దేవరకొండ, మార్చి11(వుదయం ప్రతినిధి): చదువు ద్వారానే సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టవచ్చని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. మంగళవారం దేవరకొండ మండలం పడమటిపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో లయన్ నారాయణరెడ్డి ఆర్థిక సహాయంతో విద్యార్థులకు పరీక్షల సామాగ్రి అందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు డాక్టర్ పీజే శాంసన్ నారాయణసింగ్, లకుమారపు మల్లయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య సహకారంతో సిసి రోడ్డు పనులు ప్రారంభం



యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 11 (వుదయం ప్రతినిది): రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఎన్.ఆర్.ఇ.జి.యస్. నిధులలో నుండి రూ. 15 లక్షల విలువైన సిసి రోడ్ల పనులను మంగళవారం ప్రారంభించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్, తాజమాజీ ఎంపీటీసి బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, తాజమాజి సర్పంచ్ గడిపెల్లి శ్రావణ్ కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా జనరల్ సెక్రటరీ బల్ల యాదేష్, రాజపేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్ల మహేష్, కటకం గణేష్, కలకుంట్ల సంపత్, బత్తెమ్ బాలరాజు, కుడుదుల బాలనర్స్, అదుపు భాస్కర్, చల్లూరు చిన్నపోశయ్య, కొన్నేరమచంద్రం, బతెం అశోక్, తమ్మలి అశోక్, వండే శ్రీను, తమ్మలి పెద్దిరాజు, రఘునాథపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం సాయం చేసిన గౌటె లక్ష్మణ్.



యాదాద్రి భువనగిరి/రాజపేట, మార్చి 11 (వుదయం ప్రతినిధి): ఇటీవల రాజుపేట గ్రామం కొత్తకాలని లో మరణించిన షాపూరి యాదమ్మ కుటుంభానికి మంగళవారం గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు గొల్ల కొండ బిక్షపతి, సిరిపంగా నరసింహులు, ఎర్ర గోకుల అశోక్, సాధన బోయిన నరేష్, గౌటే భాస్కర్, కొత్త కర్నకర్ తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. గౌటే లక్ష్మణ్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు

# 30 మంది కూలీలతో వెళ్తున్న బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా

**- కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన**
**- అయిజ ఎస్ఐ శ్రీనివాస రావు**

అలంపూర్ మార్చి 11(వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం కిష్టాపురం గ్రామం దగ్గర 30 మంది కూలీలతో వెళ్తున్న బొలెరో వాహనం (ఏపి 05 టిసి 8194) మంగళవారం అదుపుతప్పి బోల్తా పడింది. అందులో మహిళా కూలీలకు గాయాలు కాగా గాయపడిన వారిని 108 ద్వారా గద్వాల ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. వివరాల్లోకి వెళితే రాజోలి మండలం చిన్నదన్వాడ, నసనూర్ గ్రామాలకి చెందిన కూలీలు ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామానికి కూలి పని నిమిత్తం వెళ్లి తిరుగు ప్రయాణంలో కిష్టాపురం గ్రామంలో గల పాఠశాల వద్దకు వచ్చేసరికి బోలేరో వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం వలన అదుపు తప్పి క్రింద పడటం జరిగింది. సుమారు పది మందికి గాయాలు అయినవని,వారికి ఎలాంటి ప్రాణాపాయం లేదని అయిజ ఎస్ఐ శ్రీనివాస రావు తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రీనివాస రావు తెలియజేశారు. జోగులాంబ గద్వాల జిల్లాలో తరచూ కూలీలతో వెళు న్న వాహనాలు ప్రమాదానికి గురి అయ్యి ఎంతోమంది మృతి చెందడం, తీవ్ర గాయాలతో అనాథులై బయటపడటం జరుగుతుంది. కానీ అధికార యంత్రాంగం ఈ వాహనాల గురించి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు చర్చించు కుంటున్నారు. కానీ ప్రభుత్వయంత్రాంగం పలుమార్లు గ్రామాలలో మీటింగ్ లు ఏర్పాటు చేసి తగు సూచనలు చెబుతున్న వాహనాల డ్రైవర్లు మారడం లేదని ప్రజలు అంటున్నారు.





# బేగంపేటలో సాంప్రదాయ బద్ధంగా గీతా యజ్ఞం.



యాదాద్రి భువనగిరి/ రాజాపేట, మార్చి 11 (వుదయం ప్రతినిధి): రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో బ్రహ్మ ముహూర్తంలో మంగళవారం గీత యజ్ఞం నిర్వహించగా ఆలయ నిర్వాహకులు రాఘవదాసు, పొట్టి మరి హరే రామ హరే కృష్ణ బత్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రెండు సంవత్సరాల నుండి ప్రతి శుక్ర శనివారం రోజు సాయంత్రం విష్ణు సహస్రనామాలు లలిత సహస్రమ్మ నామార్చనలు భజనలు ప్రతినెల పౌర్ణమి ముందు ద్వాదశి రోజు గీత యజ్ఞము కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు భోగ హరినాథ్ తెలిపారు. హరే కృష్ణ హరే రామ భక్త కమిటీ అధ్యక్షులు చెడదీపు సత్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా భోగ హరినాథ్ మాట్లాడుతూ ఇలాంటి యజ్ఞ ఆధ్యాత్మిక నామ భజనలు జరిగినప్పుడు కాలానికి అనుకూలంగా వర్షాలు పడతాయని వాడి పంటలు సమృద్ధిగా కలుగుతాయని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటారని తెలుపుచూ నిత్యం ఆధ్యాత్మిక సేవ కోసం ప్రజలు కొంత సమయం కేటాయించాలని కోరారు. యజ్ఞకర్తలు భోగ లత దివాకర్, పెంటవాణి, దయాకర్ విప్ప వర్షిని నరేందర్, భోగ వసంత భోగనిర్మల భోగ సుగుణ, ఇంద్రారెడ్డి సిద్ధా వీరయ్య నాగరాజు పెంట లక్ష్మి చెర్దీపు కృష్ణ కావ్య శ్రావణి కవిత అంబాబాయి ఆంజనేయులు బాలమని ఉమ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డిటిఎఫ్ మహదేవపూర్ మండల అధ్యక్షునిగా మడక మధు నియామకం



జయశంకర్ భూపాలపల్లి మార్చి 11(వుదయం ప్రతినిధి): డిడిఎఫ్ మహాదేవపూర్ మండల అధ్యక్షునిగా మడక మధును నియమించినట్లు డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు మండల కేంద్రంలో డిటిఎఫ్ కమిటీ సమావేశం నిర్వహించి అనంతరం డిటిఎఫ్ మహాదేవపూర్ మండలం నూతన కమిటీని నియమించినట్లు తెలిపారు దానిలో భాగంగా అధ్యక్షునిగా మడక మధును ప్రధాన కార్యదర్శి సారంగపాణి ఉపాధ్యక్షులుగా ఆర్ తిరుపతి,జె రజిత, శ్రీకాంత్, శ్రీధర్, కార్యదర్శులుగా జి సాయికుమార్, సంతోష్ కుమార్,శ్రావణ్ కుమార్, సాంబయ్య, ఎన్ సాయికృష్ణలతోపాటు పలువురు ను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ నాయకులతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

**- ఎస్సీ వర్గీకరణ ను అమలు చేశాకే ఉద్యోగ ఫలితాలు విడుదల చేయాలి**



వర్ధన్నపేట మార్చి11(వుదయం ప్రతినిధి): నియోజకవర్గ కేంద్రం అంబేద్కర్ సెంటర్ వద్ద మహాజననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ మాస్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు మాదిగలు హాజరై దీక్షలు ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేపటి నుండి జరుగు అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి జస్టిస్ షమీమ్ అక్తర్ గారు ఇచ్చిన నివేదికలో ప్రకారం 15 లక్షలు ఉన్న మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడు 32 లక్షల పైగా ఉన్న మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ జనాభా తామాషా వర్గీకరణ చేయాలని వర్గీకరణ బిల్లు పెట్టేంత వరకు ఉద్యోగ ఫలితాలను విడుదల చేయకూడదని డిమాండ్ చేస్తూ వర్గీకరణ బిల్లు పెట్టేంతవరకు దీక్షలను కొనసాగిస్తామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ ఎం ఎస్ పి వర్ధన్నపేట మండల అధ్యక్షులు ముత్యాల మల్లేష్ మాదిగ ఎంఎస్పి మండల అధికార ప్రతినిధి బిర్రు బిక్షపతి ఎమ్మార్పీఎస్ యువసేన మండల అధ్యక్షులు మైదం రంజిత్ మాదిగ జంగిల్ భాస్కర్ మాదిగ మాసాని సుధాకర్ మాదిగ మాసాని రవీందర్ మాదిగ జనగామ చంద్రమౌళి మాదిగ ముత్యాల నరేందర్ మాదిగ డెక్క దేవేందర్ మాదిగ గోలి రాజు మాదిగ తదితరులు పాల్గొన్నవరు .

# నిరు పేద విద్యార్థికి ఆర్థిక సాయం చేసిన రాంజీ నాయక్ చౌహాన్.



యాదాద్రి భువనగిరి/ రాజాపేట, మార్చి 11 (వుదయం ప్రతినిధి): ఉత్తమ విద్యార్థి భూక్య ప్రసాద్ కు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్ మంగళవారం ఆర్థిక సాయం చేశారు. పుట్టగూడెం గ్రామం చెందిన భూక్యా ప్రసాద్ నాయక్ సిద్దిపేట ప్రభుత్వ పాఠశాల చదవుతున్నాడు. తనకు అమ్మ నాన్న చిన్న తనంలో చనిపోయారు.సిద్దిపేటలో హాస్టల్ ఉంటూ కేలో ఇండియా ఆకడామీలో శిక్షణ పొందుతున్నాడు. ఇటివల జరిగిన 9వ, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని అందులో టైమ్ ట్రాయల్ 6 కిలోమీటర్లు సిల్వర్ మెడల్, మాస్ స్టార్ట్ 10 కిలోమీటర్లు గోల్డ్ మెడల్ సాధించాడు. మౌంటెన్ బైక్ సైక్లింగ్ ఛాంపియన్షిప్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈనెల 28 నుండి 31 వరకు జరుగు పోటీలకు తెలంగాణ నుండి భూక్య ప్రసాద్ నాయక్ ప్రతినిత్యం వహిస్తున్నాడు. హర్యానా లో జరిగే జాతీయ పోటీలలో పాల్గొంటాడని కోచ్ సంజీవ్ తెలిపాడు .అతనికి ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉండడంతో సైక్లింగ్ కి కావాల్సిన సైకిల్ షూస్ జెర్సీ హెల్మెట్ మొత్తం రెండు లక్షల రూపాయల వరకు అవసరమున్నాయి . ప్రసాద్ అనాధ కావడంతో, అతని ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో సాయం చేయాలని రాంజీ నాయక్ కోరుతూ తన వంతు బాధ్యతగా ఆర్థిక సహాయం రూ. 5000/- చెసి శాలువాతో సన్మానించి మిఠాయి పంపిణీ చేశారు . దాతలు ఎవరైనా ఉంటే 96400 41237 నెంబర్ కి ఫోన్ పే చేసి మెసేజ్ ప్రసాద్ అని పోస్ట్ చేయాలని రాంజీ నాయక్ కోరారు. ఇలాంటి సమయంలో చేసిన సహాయం తన జీవితంలో ప్రసాదు మర్చిపోలేదని రాంజీ నాయక్ తెలిపారు.

# ఫిల్టర్ బెడ్ ఆధునీకరణకు నిధులు మంజూరుకు కృషి చేస్తాం...

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట నాయకులు జువ్వడి కృష్ణారావు**



కోరుట్ల మార్చి 11 (వుదయం ప్రతినిధి): నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో ప్రజల దాహార్తి తీర్చాలనే ఉద్దేశంతో గతంలో స్వర్గీయ మాజీమంత్రి జువ్వాడి రత్నాకర్ రావు హయాంలో నిర్మించినటువంటి పిల్టర్ బెడ్ ప్రస్తుత జనాభా అవసరాల కోసం మరిన్ని నిధులు మంజూరు చేయించి ఆధునికరిస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కోరుట్ల పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ను స్థానిక మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మంగళవారం సందర్శించిన అనంతరం ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో అప్పటి మంత్రి దివంగత జువ్వాడి రత్నాకర్ రావు హయాంలో ఫిల్టర్ బెడ్ నిర్మాణం చేశారని నేడు కోరుట్ల పట్టణంలో జనాభా పెరిగిన దృశ్య మరిన్ని నిధులు మంజూరు చేయించి పిల్టర్ బెడ్ ఆధునికరించి ప్రజల అవసరాలు తీర్చుతామన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీమ్ రిజ్వాన్ చిట్యాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# రౌడీ షీటర్ ముఠా అరెస్ట్...

**- నిందితుల నుండి 80 వేల రూపాయల నగదు రెండు సెల్ పోనో స్వాధీనం...**
**- వివరాలు వెల్లడించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి**



మెట్ పల్లి మార్చి 11 (వుదయం విలేఖరి): ప్రభుత్వ అధికారులను బెదిరించి డబ్బులు వసూలు చేసిన రౌడీ షీటర్ ముఠాను మంగళవారం అరెస్టు చేశారు ఈ సందర్భంగా మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మెట్పల్లి పరిసర ప్రాంతాలలో గత కొంతకాలం నుండి అక్రమ ఇసుక మొరం రవాణా భూమి సెటిల్మెంట్ తందాలు చేస్తూ వారి అక్రమాలపై ఎదురు తిరిగిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతూ అమాయక ప్రజలు వ్యాపారులు ప్రభుత్వ అధికారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు ముఠాను అరెస్టు చేసినట్లు సీఎం నిరంజన్ రెడ్డి ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ ఏ అనిల్ తెలిపారు అరెస్ట్ అయిన వారిలో మెట్పల్లి మండలం రాజేశ్వరరావు పేట గ్రామానికి చెందిన రేంజర్ల అజయ్ (31) మెట్పల్లి మండలం ఇంద్రనగర్ కు చెందిన బత్తుల భరత్ (36) మెట్పల్లి మండలం దుబ్బవాడకు చెందిన జెట్టి లక్ష్మణ్ (33) నిందితుడు ఒక ముఠాగా ఏర్పడి గత కొంతకాలం నుండి అక్రమ ఇసుక మొరం రవాణా చేస్తూ సెటిల్మెంట్ దంతాలు చేస్తూ అమాయకులను బెదిరించి డబ్బులు వసూలు చేసేవారు ఎవరైనా వారి మాట వినకపోతే వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించేవారు ఈ విధంగా వచ్చిన డబ్బులను పంచుకొని ఖర్చు చేసుకునేవారు ముఖ్యంగా భక్తుల భరత్ అనే వ్యక్తి గతంలో వివిధ నేరాలకు పాల్పడగా అతనిపై మెట్పల్లి పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ కలదు ఇతర కేసులలో నిందితుడిగా ఉన్నారు తేదీ 12 2 2025న రెంజర్ల అజయ్ రాజేశ్వరరావు పేటలో అక్రమం రవాణా చేస్తుండగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డిఈఈ లక్కంపల్లి అరుణోదయకుమార్ వర్క్ ఇన్స్పెక్టర్ నస్మాయ్యలు అడ్డుకున్నారు వెంటనే ఈ విషయాన్ని ఎన్నం రమేష్ కు ఫోన్ ద్వారా తెలియజేయగా రమేష్ అక్కడికి వచ్చి డిఈఈ అరుణోదయ కుమారుని దూషించారు అక్రమ రవాణాను అడ్డుకుంటే డిఈఈ అరుణోదయ కుమార్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని నరేష్ బెదిరించడంతో డిఈఈ అరుణోదయకుమార్ భయపడి అక్కడ నుండి వెళ్లిపోయారు ఆ తర్వాత బత్తుల భరత్ డిఈఈ అరుణోదయకుమార్ కు ఫోన్ చేసి కులం పేరుతో దూషించారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని చంపుతామని బెదిరించి కేసు పెట్టకుండా ఉండాలంటే మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు తేదీ 15 200025న జట్టి లక్ష్మణ్ కూడా డిఈఈ అరుణోదయ కుమార్ కు ఫోన్ చేసి వెంకటరావుపేట గుట్ట వద్దకు వచ్చి మాట్లాడాలని సమస్య పరిష్కరించుకోవాలని లేకపోతే చంపుతామని బెదిరించారు దీంతో భయపడిన డిఈఈ అరుణోదయ కుమార్ బత్తుల భరత్ కు ఫోన్ ద్వారా రెండుసార్లు మొత్తం లక్ష పదివేలు పంపించారు 40 వేలు నగదు రూపంలో జెట్టి లక్ష్మణ్ కు ఇచ్చారు ఆ తర్వాత తరచూ వారు డిఈఈ అరుణోదయకుమార్ కు ఫోన్ చేసి మిగతా 1,50,000 ఇవ్వాలని లేకపోతే చంపుతామని బెదిరింపులకు పాల్పడగా వారి వేధింపులు తట్టుకోలేక డీఈఈ అరుణోదయ్ కుమార్ తేదీ 6 3 2025న ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా నలుగురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు తేదీ పది మూడు 2025 రాత్రి ముగ్గురు నిందితులైన అజయ్ భరత్ లక్ష్మణ్ లు గండి హనుమాన్ టెంపుల్ సమీపంలో మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ నిరంజన్ రెడ్డి ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ వాహన తనిఖీ చేస్తుండగా పట్టుకొని వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు 80000 నగదును స్వాధీన పరచుకొని తదుపరి విచారణ నిమిత్తం కోర్టులో హాజరు పరిచయం అయినది పరారీలో ఉన్న మరో నిందితుడు ఎన్నో రమేష్ ను అతి త్వరలోనే పట్టుకొని కోట్లు హాజరు పరుస్తామని సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు మెట్పల్లి సర్కిల్ పరిధిలో ఎవరైనా అక్రమ ఇసుక మొరం రవాణా భూముల సెటిల్మెంట్ దందాలకు పాల్పడి ప్రజల నుండి డబ్బులు వసూలు చేసినట్లు తెలిస్తే వారిపై చట్టపరంగా కట్టిన చర్యలు తీసుకోబడతాయని అట్టి నేరస్తులపై పిడి యాక్ట్ విధించబడుతుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు

# డి. బి. ఎల్. ఆటోమొబైల్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.



యాదాద్రి భువనగిరి/ రాజాపేట, మార్చి 11 (వుదయం ప్రతినిది): రాజాపేట మండలం నమిళ క్రాస్ రోడ్ వద్ద మంగళవారం డి బి ఎల్ ఆటోమొబైల్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవికాలంలో ప్రయాణికుల కు దాహార్తి తీర్చేందుకు నేమిల క్రాస్ రోడ్ వద్ద నూతనంగా ప్రారంభించిన డిబిఎల్ ఆటోమొబైల్స్ యజమాని డోంకెన సంపత్ గౌడ్ ఏర్పాటు చేశారు. వేసవికాలం చాలా మంది ప్రయాణం చేస్తూ దాహంతో ఇబ్బంది పడుతున్నారని వారి దాహం తీర్చడానికి (చలివేంద్రం )ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, రాజపేట ఎస్. ఐ అనిల్ కుమార్, బిజెపి మండల ఉపాధ్యక్షులు యకోటి రాజు, శక్తి కేంద్రం ఇంచార్జ్ కుమ్మరి లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ కోయ ఉపేందర్, మాజీ వార్డ్ సభ్యులు మంత్రి రాజు, పండుగ బాబు, వెంకటి మల్లయ్య, నేమిల రాజపేట గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

**- కేసు నమోదు చేసి దర్యాప్తు**
**- శాంతనగర్ ఎస్ఐ**



అలంపూర్ మార్చి 11(వుదయం ప్రతినిధి ): జోగులాంబ గద్వాల జిల్లా శాంతనగర్ పోలీస్ స్టేషన్ పరిదిలో కల్వకుంట్ల గ్రామానికి చెందిన బోయ మద్దిలేటి( 36) మంగళవారం ఉదయం అందాజా 11:30 నిమిషాల సమయంలో బంధువులు దేవర చేస్తున్నందున జమ్ములమ్మ దేవాలయం దగ్గరికి వచ్చాడు. అంతకు ముందే మద్దిలేటి మద్యం సేవించి అక్కడికి వచ్చి జమ్ములమ్మ గుడి వెనకాల ఉన్న బావి వద్దకు కాళ్లు కడుక్కోవడానికి వెళ్లగా ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందడం జరిగింది. మృతుడు యొక్క అన్న భీముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలియజేసారు.

# బిజెపిలో చేరిన మాజీ టిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డికి రాజాపేట లో స్వాగతం.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 11 వుదయం ప్రతినిధి: రాజపేట మండలం టిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ రామచంద్రయ్య పార్టీ కండువా కప్పి భువనగిరిలో ఆహ్వానించగా మంగళవారం రాజపేట మండల బిజెపి అధ్యక్షులు మేకల రమేష్ ప్రత్యేకంగా అభినందించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల శ్రీనివాసరెడ్డి అనుచరులతో పాటు బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# బిజినెస్



# మళ్లీ పెరిగిన బంగారం ధరలు..

బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని విధంగా రేట్లు దూసుకెళ్తున్నాయి.. అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి కొత్త రికార్డులు సృష్టిస్తోంది. గత ఏడాదికాలంలో దేశీయంగా గోల్డ్ ధర 38 శాతం పెరిగినట్లు బులియన్ మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.. అయితే.. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. ఎప్పటికప్పుడు బంగారం, వెండి ధరల్లో మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి. బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని విధంగా రేట్లు దూసుకెళ్తున్నాయి.. అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి కొత్త రికార్డులు సృష్టిస్తోంది. గత ఏడాదికాలంలో దేశీయంగా గోల్డ్ ధర 38 శాతం పెరిగినట్లు బులియన్ మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.. అయితే.. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. ఎప్పటికప్పుడు బంగారం, వెండి ధరల్లో మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. కొన్నిసార్లు ధర పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ ఉంటుంది.. తాజాగా గోల్డ్ ధర స్వల్పంగా పెరగగా.. సిల్వర్ ధర తగ్గింది. మంగళవారం (11 మార్చి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.80,510, 24 క్యారెట్ల పదిగ్రాముల గోల్డ్ ధర రూ.87,830 గా ఉంది. వెండి కిలో ధర రూ.98,900 గా ఉంది. కాగా.. దేశీయంగా బంగారం 10 గ్రాములపై రూ.10 మేర ధర పెరగగా.. వెండి కిలోపై రూ.100 మేర ధర తగ్గింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.80,510, 24 క్యారెట్ల ధర రూ.87,830 గా ఉంది.విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.80,510, 24 క్యారెట్ల ధర రూ.87,830 గా ఉంది.ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.80,660, 24 క్యారెట్ల ధర రూ.87,980 గా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.80,510, 24 క్యారెట్ల ధర రూ.87,830 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.80,510, 24 క్యారెట్ల రేటు రూ.87,830 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.80,510, 24 క్యారెట్ల ధర రూ.87,830 గా ఉంది.

# దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో ప్రారంభం



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. అమెరికా టారిఫ్‌ల ప్రకటనలు, ఆ దేశంలో నిరుద్యోగిత పెరగడం లాంటి పరిణామాలతో మదుపర్లు అప్రమత్తతను కొనసాగిస్తున్నారు. దీంతో మార్కెట్ ప్రారంభంలోనే సెన్సెక్స్ 230 పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 23,350 దిగువన ట్రేడింగ్ మొదలుపెట్టింది.

ఉదయం 9 :30 గంటల సమయంలో సెన్సెక్స్ 388 పాయింట్లు నష్టంతో 73,726వద్ద.. నిఫ్టీ 113 పాయింట్లు కుంగి 22,346 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఇన్ఫోసిస్, జమాటో, ఎంఅండ్ఎం, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, బజాజ్‌ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్, సన్‌ఫార్మా, మారుతీ సుజుకీ, నెస్లే ఇండియా, ఐటీసీ, హెచ్‌యూఎల్ షేర్లు మాత్రమే లాభాల్లో కదలాడుతున్నాయి.

అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 70 డాలర్ల దిగువన ట్రేడవుతోంది. బంగారం ఔన్సు 2,899.60 డాలర్ల వద్ద కదలాడుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 87.38 వద్ద కొనసాగుతోంది. అమెరికా మార్కెట్లు సోమవారం భారీ నష్టాలతో ముగిశాయి. ఎస్అండ్‌పీ సూచీ 2.69 శాతం, డోజోన్స్ 2.08 శాతం కుంగగా.. నాస్‌డాక్ ఏకంగా 4 శాతం నష్టపోయింది.

ఆసియా-పసిఫిక్ మార్కెట్లు నేడు బలహీనంగా ట్రేడవుతున్నాయి. ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ 0.78 శాతం, జపాన్ నిక్కీ 1.74 శాతం నష్టంతో కదలాడుతుండగా.. షాంఘై, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ ఫ్లాట్‌గా ట్రేడవుతున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు సోమవారం నికరంగా రూ.485 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు.

దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.264 కోట్ల షేర్లు కొనుగోలు చేశారు. ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు నేడు ట్రేడింగ్ సెషన్‌లో ఏకంగా 10 శాతం నష్టపోయాయి. బ్యాంక్‌కు చెందిన డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో అవకతవకలు ఉన్నాయని వార్తలు వస్తున్న నేపథ్యంలో షేర్ల పతనమయ్యాయి. దీనికితోడు ప్రస్తుత సీఈఓ సుమంత్ కత్పలియా పదవీకాలాన్ని మూడేళ్లు కాకుండా, ఒక సంవత్సరం పాటే పొడిగించేందుకు ఆర్‌బీఐ అనుమతించింది. ఈ నిర్ణయం కూడా షేర్లపై ప్రభావం చూపింది.



## పన్నులు తగ్గించమనొద్దు

పన్నులను తగ్గించాలని పారిశ్రాకవేత్తలు అడుగవద్దని రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి గడ్కరీ మాట్లాడుతూ.. పేదల కోసం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వానికి నగదు అవసరం అవుతుందన్నారు. వచ్చే రెండేళ్లలో భారత్‌లో రవాణ వ్యయాలు 9 శాతానికి తగ్గొచ్చన్నారు. జీఎస్‌టి, ఇతర పన్నులు తగ్గించాలని డిమాండ్ చేయకూడదన్నారు. ఒక్కసారి పన్నులు తగ్గిస్తే మరింత డిమాండ్ చేస్తారన్నారు. ఇది మానవ లక్షణం అన్నారు. తాము పన్నులను తగ్గించాలని అనుకుంటున్నామని.. కానీ పన్నులు లేకుండా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయలేదని గడ్కరీ పేర్కొన్నారు. ధనవంతుల నుంచి పన్నులు తీసుకొని పేదలకు ప్రయోజనాలు కల్పించడమే ప్రభుత్వ దార్శనికత అని.. ప్రభుత్వానికి కూడా కొన్ని పరిమితులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో రవాణ ఖర్చు 14-16 శాతంగా ఉందని.. రాబోయే రెండేళ్లలో ఇది 9 శాతానికి తగ్గనుందన్నారు. చైనాలో లాజిస్టిక్స్ ఖర్చు 8శాతం ఉండగా.. అమెరికా, యూరోపియన్ దేశాల్లో ఇది 12 శాతంగా ఉందన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా భారత పరిశ్రమ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సూచించారు. మూలధన పెట్టుబడిని పెంచడం ద్వారా భారతదేశం మరిన్ని ఉద్యోగాలను సృష్టించబోతుందన్నారు.

# మార్కెట్లకు ఆఖర్లో నష్టాలు

## సెన్సెక్స్ 217 పాయింట్ల పతనం



దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. చివరి గంటలో అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటాయి. సెన్సెక్స్ 74,475 పాయింట్ల వద్ద ప్రారంభమైన సూచీ.. ఓ దశలో 407 పాయింట్లు పెరిగి 74,741 గరిష్టానికి చేరింది. చివరి గంటలో అమ్మకాల ఒత్తిడి చోటు చేసుకోవడంతో 217 పాయింట్లు కోల్పోయి 74,115కు పడిపోయింది. ఓ దశలో 74,022 కనిష్టాన్ని చవి చూసింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 92 పాయింట్లు తగ్గి 22,460 వద్ద ముగిసింది. ఇండుస్‌ఇండ్ బ్యాంక్, జొమాటో, లర్సన్ అండ్ టర్బో, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. మరోవైపు పవర్ గ్రిడ్, హిందుస్థాన్ యూనిలీవర్, ఇన్ఫోసిస్, నెస్లే ఇండియా, ఐటిసి షేర్లు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.5 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2.1 శాతం చొప్పున నష్టపోయాయి. ఎఫ్ఎంసిజి మినహా మిగతా అన్ని రంగాల సూచీలు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్స్, మెటల్, క్యాపిటల్ గూడ్స్, ఆయిల్, గ్యాస్, రియాల్టీ, పిఎస్‌యు బ్యాంక్ సూచీలు రెండు శాతం వరకు నష్టాపోయాయి. మార్చిలో ఇప్పటి వరకు రూ.15,502 కోట్ల విలువ చేసే ఈక్విటీలను విదేశీ సంస్థాగత మదుపర్లు తరలించుకుపోయారు.



## దుబాయ్ బంగారం తెస్తే ఎందుకు పట్టుకుంటారు..

### లీగల్‌గా ఎంత తెచ్చుకోవచ్చు?

నిబంధనలకు విరుద్ధంగా సుమారు 14 కేజీల అక్రమ బంగారంతో రన్యారావు పట్టుబడడం సంచలనం రేపింది. అయితే.. ఈ ఘటన తర్వాత దుబాయ్ నుంచి బంగారం తెచ్చుకుంటే ఎందుకు పట్టుకుంటున్నారు?.. దుబాయ్ గోల్డ్‌కు ఎందుకంత క్రేజ్?.. అసలు.. దుబాయ్ నుంచి మనం ఎంత బంగారం తెచ్చుకోవచ్చు? నటి రన్యారావు ఎపిసోడ్ తర్వాత అందరి ఫోకస్ దుబాయ్ గోల్డ్‌పై పడింది. నిబంధనలకు విరుద్ధంగా సుమారు 14 కేజీల అక్రమ బంగారంతో రన్యారావు పట్టుబడడం సంచలనం రేపింది. అయితే.. ఈ ఘటన తర్వాత దుబాయ్ నుంచి బంగారం తెచ్చుకుంటే ఎందుకు పట్టుకుంటున్నారు?.. దుబాయ్ గోల్డ్‌కు ఎందుకంత క్రేజ్?.. అసలు.. దుబాయ్ నుంచి మనం ఎంత బంగారం తెచ్చుకోవచ్చు? కన్నడ నటి రన్యారావు ఘటనతో అందరూ దుబాయ్ బంగారం స్పెషల్ ఏంటో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. నటి రన్యారావే కాదు.. సాధారణంగా దుబాయ్ నుంచి అక్రమంగా బంగారాన్ని ఎవరు తీసుకొచ్చినా ఎయిర్‌పోర్ట్‌లలో కస్టమ్స్ అధికారులు పట్టుకుంటారు. ఇలాంటి ఘటనలు దేశంలోని అన్ని ఎయిర్‌పోర్ట్‌లలో కామన్‌గా ప్రతిరోజు వెలుగులోకి వస్తూనే ఉంటాయి. అయితే.. ఈసారి ఓ సెలబ్రిటీ భారీగా అక్రమ బంగారంతో పట్టుబడడం సంచలనంగా మారింది. ఫలితంగా దుబాయ్ నుంచి బంగారాన్ని ఎందుకు ఎక్కువగా తరలిస్తుంటారు..? అక్కడి నుంచి బంగారం తీసుకొస్తే ఎందుకు పట్టుకుంటారు? అసలు.. దుబాయ్ నుంచి లీగల్‌గా ఎంత బంగారాన్ని తెచ్చుకోవచ్చు? అనే అంశాలు హాట్‌టాపిక్ అవుతున్నాయి.వాస్తవానికి.. మన దేశంతో పోల్చితే దుబాయ్‌లో బంగారం ధర చాలా తక్కువగా ఉంటుంది. పైగా దుబాయిలో బంగారం కొనుగోళ్లపై ఎలాంటి టాక్స్‌లు ఉండవు. మన దేశంలోని బంగారం ధరకు, దుబాయ్ నుంచి తెచ్చుకున్న బంగారం ధరకు సుమారు 7, 8వేల రూపాయల వరకు రేటు తేడా ఉంటుంది. అందుకే.. దుబాయ్ నుంచి బంగారం తెచ్చుకునేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతుంటారు. అయితే.. అక్కడి నుంచి బంగారం తీసుకొచ్చేందుకు కస్టమ్స్ డిపార్ట్‌మెంట్స్ రూల్స్ తప్పకుండా పాటించాలి. భారత్‌కు బంగారం తీసుకురావాలంటే ముందుగా దిగుమతి సుంకం చెల్లించాలి. ప్రస్తుతం ఈ పన్ను 6 శాతం ఉండగా.. దీనిని కట్టకుండా ఎగ్గొట్టేందుకే దుబాయ్ నుంచి భారత్‌కు చాలామంది అక్రమంగా బంగారం తీసుకొస్తూ ఎయిర్‌పోర్టుల్లో పట్టుపడుతుంటారు.

# భారత్‌లో ఏఐ నిపుణులకు భారీ కొరత



ప్రపంచ కృత్రిమ మేధ (ఏఐ) నిపుణుల హబ్‌గా ఎదిగేందుకు భారత్ సిద్ధంగా ఉందని బెయిన్ అండ్ కంపెనీ తాజా నివేదిక పేర్కొంది. కానీ, దేశంలో ఏఐ నిపుణుల కొరత పెరుగుతోందని, ఈ రంగంలో భారత పురోగతికి ఇది అవరోధంగా మారవచ్చని అభిప్రాయపడింది. 2027 నాటికి భారత ఏఐ రంగం 10 లక్షలకు పైగా నిపుణుల కొరతను ఎదుర్కొనవచ్చని అంచనా వేసింది. ఏఐ నిపుణులకు గిరాకీ పెరుగుతున్న నేపథ్యంలో భారత్ తన కార్మిక శక్తికి ఈ నైపుణ్యంలో శిక్షణ అందించాల్సిన తక్షణావసరాన్ని బెయిన్ అండ్ కంపెనీ నివేదిక నొక్కి చెప్పింది. మరో రెండేళ్లలో ఏఐ ఉద్యోగావకాశాలు నిపుణుల లభ్యతతో పోలిస్తే 1.5-2 రెట్ల స్థాయిలో ఉండవచ్చని అంటోంది. ఇది సవాలుతో పాటు అవకాశం కూడా. ప్రస్తుత సాంకేతిక నిపుణులకు ఏఐలో శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ లోటును భర్తీ చేసుకోవచ్చని బెయిన్ అండ్ కంపెనీ భారత పార్ట్‌నర్ సైకత్ బెనర్జీ అన్నారు. 2027 నాటికి భారత ఏఐ రంగంలో ఉద్యోగావకాశాలు 23 లక్షలు దాటవచ్చని.. అప్పటికి ఏఐ నిపుణుల లభ్యత మాత్రం 12 లక్షలకు పెరగవచ్చని, ఈ నేపథ్యంలో మరో 10 లక్షల మందికి ఈ ఆధునిక సాంకేతికతలో శిక్షణ ఇప్పించవచ్చని నివేదిక పేర్కొంది. 2019 నుంచే ఏఐ ఉద్యోగావకాశాలు వెల్లువెత్తాయి. ఏటా 21 శాతం పెరుగుతూ వచ్చాయని, ఈ రంగంలో నిపుణులకు పారితోషికం ఏటా 11 శాతం పెరుగుతూ వచ్చింది. అయినప్పటికీ, ఈ రంగంలో నిపుణుల లభ్యత మాత్రం అంతగా పెరగలేదు.

# జాతీయం - అంతర్జాతీయం

## కృత్రిమ మేధతో న్యాయవ్యవస్థకు ముప్పే !



నైరోబి : కోర్టు తీర్పులను అంచనా వేయడానికి కృత్రిమ మేధస్సును ఒక సాధనంగా ఉపయోగించే ప్రయత్నాల పట్ల సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మానవ భావోద్వేగాలు, నైతిక తార్కికత లేని ఒక యంత్రం చట్టపరమైన వివాదాల సంక్లిష్టతలను, సూక్ష్మ నైపుణ్యాలను నిజంగా గ్రహించగలదా? అని ఆయన ప్రశ్నించారు. న్యాయ వ్యవస్థలో కృత్రిమ మేధస్సును చొప్పించడమనేది చాలా జాగ్రత్తగా జరగాలని ఆయన వ్యాఖ్యానించారు. అది కేవలం ఒక అదనపు సహాయంగా మాత్రమే వుండాలి తప్ప మానవ మేధస్సును, తీర్పును భర్తీ చేయదని అన్నారు. న్యాయం యొక్క సారం అనేది చాలా తరచుగా నైతిక పరిశీలనలు, సహానుభూతి, సందర్భోచిత అవగాహనలు వంటి పలు అంశాల సమాహారంగా వుంటుందని, అది అన్ని లెక్కలకూ అతీతంగా వుంటుందని అన్నారు.

న్యాయవ్యవస్థలో సాంకేతికతను ఉపయోగించడం అనే అంశంపై నైరోబిలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. కెన్యా సుప్రీం కోర్టు ఆహ్వానం మేరకు జస్టిస్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్ ఐదు రోజుల పాటు కెన్యాలో పర్యటిస్తున్నారు. లీగల్ పరిశోధనకు ఎఐపై ఆధారపడడం కూడా కొన్ని ఇబ్బందికర పరిస్థితులుకు దారి తీస్తుందన్నారు. దానివల్ల తీవ్రమైన ముప్పులు కూడా ఎదురవుతాయన్నారు. ఎఐతో పెద్ద మొత్తంలో లీగల్ డేటాను పరిశీలించవచ్చని, త్వరగా సమీక్షలు జరపవచ్చని అన్నారు. కానీ, మానవ వివేచనతో మూలాలను పరిశోధించే సామర్థ్యం వుండదని హెచ్చరించారు.

## సిరియాలో అలవైట్ల ఊచకోత !

డమాస్కస్ : పాశ్చాత్య్య దేశాల మద్దతుతో పాలన సాగిస్తున్న హైయత్ తహ్రీర్ అల్‌షమ్ (హెచ్‌టిఎస్) అనుబంధంగా ఉన్న సాయుధ గ్రూపులు ఐదు రోజులుగా సిరియాలో సాగిస్తున్న దారుణ హింసాకాండలో 1300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. శుక్ర, శని, ఆదివారాల్లో పశ్చిమ తీరంలో మైనారిటీలైన అలవైట్‌లను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగాయని, 830మందికి పైగా పౌరులు బలయ్యారని బ్రిటన్ కేంద్రంగా పనిచేసే సిరియా మానవ హక్కుల పర్యవేక్షక సంస్థ (ఎస్‌ఒహెచ్‌ఆర్) తెలిపింది. 231 మంది సిరియా భద్రతా దళాలకు చెందినవారు, 250 మంది అసద్ మద్దతుదారులు కూడా చనిపోయారని పేర్కొంది. మృతుల్లో అత్యధికులు సిరియాను గత ఐదు దశాబ్దాలుగా పాలించిన మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్ అలవైట్ వర్గానికి చెందినవారే, అసద్ పాలనలో మతపరంగా మైనారిటీలైన వీరి ఆధిపత్యం ఉండేది. అసద్ పదవీచ్యుతుడైన తర్వాత వారిపై మూకుమ్మడిగా దాడులు ప్రారంభమయ్యాయి. దీంతో దేశంలో తీవ్ర స్థాయిలో అంతర్యుద్ధం నెలకొంది.



అసద్ మద్దతుదారులని తెలిస్తే చాలు ఎక్కడబడితే అక్కడే వారిని ఊచకోత కోస్తున్నారు. దీంతో వీధుల్లో ఎక్కడ చూసినా శవాలే కనిపిస్తున్నాయని మానవ హక్కుల పర్యవేక్షక సంస్థ తెలిపింది. అసద్ విశ్వాసపాత్రులను ఏరిపారేస్తామని, వారు విదేశీ శక్తుల తోడ్పాటుతో ఘర్షణలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని సిరియా కొత్త నేత అహ్మద్ అల్ షరారా అన్నారు. షరారాకి చెందిన రెబెల్ గ్రూపు హయత్ తహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టిఎస్) గత డిసెంబరులో అసద్ ప్రభుత్వాన్ని కూలదోసింది.

## శబరిమలలో భక్తులకు దర్శన రూట్‌లో మార్పు

శబరిమలలో భక్తుల సౌకర్యార్థం దర్శనం రూట్ మార్చబోతున్నారు. చాలా కాలంగా ఉన్న ఈ డిమాండ్‌ను ట్రావంకోర్ దేవస్థానం బోర్డు (టిడిబి) పరిశీలిస్తోంది. అయ్యప్ప స్వామి భక్తులు సన్నిధానం వద్ద పవిత్ర 18 మెట్లు ఎక్కడానికి వారికి నేరుగా దర్శన అనుమతిని ఇవ్వాలని, అందుకు దర్శనం రూట్ మార్చాలని టిడిబి నిర్ణయించుకుంది. ట్రయల్ బేసిస్‌పై దీనిని మార్చి 15 నుంచి అమలు చేయాలనుకుంటున్నట్లు, తర్వాత విషు పూజ వరకు అంటే మరో 12 రోజులు కొనసాగించాలనుకుంటున్నట్లు టిడిబి అధ్యక్షుడు పి.ఎస్. ప్రశాంత్ ప్రకటించారు.



'ఈ ట్రయల్ కనుక ఫలప్రదమైతే తదుపరి మండలంమకరవిలక్కు సీజన్‌లో పర్మనెంట్ చేయాలనుకుంటున్నాం' అని కూడా ఆయన తెలిపారు. శబరిమలను దర్శించుకుంటున్న భక్తులలో 80 శాతం మంది దర్శనం విషయంలో సంతృప్తి చెందనందున రూట్ విషయంలో మార్పులు తేవాలనుకుంటున్నారు. మందిరం తంత్రి నుంచి అనుమతి తీసుకున్నాకే ఈ మార్పులు తీసుకొస్తున్నారు. 'ప్రతి భక్తుడు 20 నుంచి 25 సెకండ్ల పాటు దర్శనం చేసుకునేలా కొత్త ఏర్పాట్లు తీసుకొస్తున్నాం' అని ప్రశాంత్ తెలిపారు. అయ్యప్ప మందిరం అభివృద్ధికి పంబ వద్ద అయ్యప్ప భక్తుల గ్లోబల్ సమావేశం కూడా నిర్వహించాలనుకుంటున్నారు. రెండు రోజుల ఈ సమావేశంలో 150 మంది వరకు పాల్గొననున్నారు. ఇదేమంత పెద్ద సమావేశం కాదు. శబరిమల వద్ద ప్రాజెక్టుల అభివృద్ధికి నిధులు అంతగా లేవని ఆయన వివరించారు. స్వామి అయ్యప్ప బొమ్మ చెక్కిన 1, 2,4,8 గ్రాములలో ఉండే బంగారు లాకెట్లను విక్రయించేందుకు ఆరంభించిన టెండర్లను తమిళనాడుకు చెందిన జిఆర్‌టి జ్యెల్లర్స్, కేరళకు చెందిన కళ్యాణ్ జ్యెల్లర్స్ గెలుచుకున్నారని, ఈ లాకెట్లను ఏప్రిల్ 14న 'విషుకైనీట్టం' నాడు పంపిణీ చేస్తామని అన్నారు. అయ్యప్ప మందిరంలో ఆఫరింగ్ రేట్లను కూడా 30 శాతం మేరకు పెంచబోతున్నారు. 2016 నుంచి అయ్యప్ప స్వామి మందిరం సిబ్బంది జీతాలు, పింఛన్లు పెరిగాయని కూడా ప్రశాంత్ వివరించారు.

## గాజాకు విద్యుత్ కట్

### పాలస్తీనా వాసులకు తాగునీటి కష్టాలు



గాజా : కతార్‌లో కాల్పుల విరమణ రెండో దశ ఒప్పందంపై చర్చలు జరగడానికి ముందుగా గాజాకు ఇజ్రాయిల్ విద్యుత్‌ను నిలిపివేసింది. హమాస్ ఈ చర్యను తీవ్రంగా ఖండించింది. సెంట్రల్, దక్షిణ గాజా ప్రాంతాల్లోని ప్రజలకు తాగు నీరు అందజేసే, కీలకమైన ఉప్పునీటిని మంచినీరుగా మార్చే ప్లాంట్‌కు విద్యుత్ సరఫరాను నిలిపివేయడాన్ని అమానవీయమైన చర్యగా హమాస్ పేర్కొంది. పాలస్తీనియన్లను బ్లాక్‌మెయిల్ చేసేందుకు ఇటువంటి చవకబారు, ఆమోదయోగ్యం కాని ఎత్తుగడలను ఉపయోగించడాన్ని ఖండించింది.

పాలస్తీనియన్ల జాతిని నిర్మూలించే దురుద్దేశంతోనే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతోందని పాలస్తీనా అథారిటీ విమర్శించింది. గాజాలో మానవతా విపత్తును సృష్టించాలన్న కుట్రలో భాగంగానే ఈ చర్యలన్నీ అమలు చేస్తున్నారని పాలస్తీనా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఐక్యరాజ్య సమితి ప్రత్యేక ప్రతినిధి కూడా తాజా పరిణామాలను ఖండించారు. ఇజ్రాయిల్ ఉద్దేశపూర్వకంగానే ఈ చర్యలకు పాల్పడుతోందని, నీరు, విద్యుత్‌లను వారికి అందకుండా చేయాలని చూస్తోందని హ్యూమన్ రైట్స్ వాచ్ విమర్శించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని పునరుద్ధరించే లక్ష్యంతో ఈజిప్ట్, కతార్, అమెరికా మధ్యవర్తులుగా దోహాలో చర్చలు ప్రారంభం కావాల్సి వున్నాయి. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలు చోటు చేసుకున్నాయి. గాజాకు వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాల్సిందిగా బ్రిటన్, ఇజ్రాయిల్‌ను కోరింది. తాజా వార్తల పట్ల బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారని ఆయన తరపు అధికార ప్రతినిధి తెలిపారు. గాజా ప్రజలకు అవసరమైన నిత్యావసరాలు అందకుండా చేయడమనేది అంతర్జాతీయ మానవతా చట్టాలను తీవ్రంగా ఉల్లంఘించడమేనని చెప్పారు.

## హెూలీ పండుగ నాడు

### ముస్లింలు ఇంటిపట్టునే ఉండండి



'హెూలీ పండుగ నాడు ముస్లింలు ఇంటిపట్టునే ఉండండి' అని బీహార్‌లోని ఓ బిజెపి ఎంఎల్‌ఏ సోమవారం కోరడం వివాదాస్పదమైంది. ప్రతిపక్ష నాయకుడు తేజస్వీ యాదవ్ దీనిని తీవ్రంగా ఖండించారు. అంతేకాక ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఆ శాసనసభ్యుడిని మందలించాలని, అతడిపై ఎఫ్ఐఆర్ నమోదయ్యేట్లు చూడాలని కోరారు. మధుబనీ జిల్లాలోని బిస్ఫీ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఎంఎల్‌ఏ హరిభూషణ్ ఠాకుర్ బచౌల్ విధాన సభ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారని సమాచారం. 'ఏడాదికి 50 జుమ్మాలు(శుక్రవారం నమాజులు చేసే) చేసే ముస్లింలకు నేను ఓ విన్నపం చేస్తున్నాను. ఈసారి శుక్రవారం హెూలీ పండుగ నాడే(మార్చి 14) వస్తోంది. ఒకవేళ హిందువులు రంగులు పులిమితే వారు బాధ పడకూడదు. ఒకవేళ బాధపడేవారైతే తమ ఇంటిపట్టునే ఉండడం మంచిది. మతసామరస్యాన్ని కాపాడడానికి ఇదే సరైన మార్గం' అని ఆయన అన్నారు. ఆ బిజెపి వ్యాఖ్యలను తేజస్వీ యాదవ్ తీవ్రంగా ఖండించారు. 'ఇదేమి మీ అయ్య సొత్తు కాదు. మత ఉద్రిక్తతలు రెచ్చగొట్టేలా ఉన్న అతడి వ్యాఖ్యలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి' అని తేజస్వీ అన్నారు. కాగా 'హెూలీ నాడు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగవు' అని మైనారిటీ వ్యవహారాల మంత్రి, జెడి(యు) నాయకుడు జమా ఖాన్ తెలిపారు.

## అమెరికాతో చర్చలకు సిద్ధమే..



టెహరాన్ : తమ అణు కార్యక్రమం సైనికీకరణ గురించి మాత్రమే చర్చలు పరిమితం చేసినట్లైతే అమెరికాతో చర్చలు జరిపే అంశాన్ని పరిశీలిస్తామని ఇరాన్ తెలిపింది. ఈ మేరకు ఇరాన్ యుఎన్ మిషన్ ఎక్స్‌లో ఆదివారం ఒక పోస్టు పెట్టింది.

ఇరాన్ అణు కార్యక్రమాన్ని సైనికపరమైన అవసరాలకు ఉపయోగించే అవకాశం వుందా అన్నదే చర్చల లక్ష్యమనుకుంటే దాని గురించి పరిశీలించడానికి సిద్ధమని ఆ పోస్టు పేర్కొంది. ఒబామా హయాంలో సాధించలేనిది, తమ హయాంలో సాధించామని చెప్పుకోవడానికే వారు ఇరాన్ శాంతియుత అణు కార్యక్రమాన్ని ధ్వంసం చేయాలనుకుంటే అటువంటి చర్చలు ఎన్నడూ జరగబోవని ఇరాన్ మిషన్ స్పష్టంచేసింది.

శనివారం ఇరాన్ మతపెద్ద ఆయతుల్లా అలీ ఖమేని అమెరికాతో చర్చలకు తిరస్కరించారు. ఇరాన్ క్షిపణి కార్యక్రమంపై, ఈ ప్రాంతంలో దాని ప్రభావంపై ఆంక్షలు విధించే ఉద్దేశంతోనే వారు ఆహ్వానించారని ఖమేని విమర్శించారు. పైగా ఇలాంటి చర్చలు ఇరాన్, పశ్చిమ దేశాల మధ్య గల సమస్యలను పరిష్కరించవని అన్నారు. ఇరాన్‌తో అణు ఒప్పందంపై చర్చలకు సిద్ధమంటూ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి.

## చెన్నైకు ఎల్లో అలర్ట్

### 4 జిల్లాలో అతి భారీ వర్షాలు

చెన్నై : దక్షిణ తమిళనాడుకు చెన్నైలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం కీలక హెచ్చరికలను జారీ చేసింది. మంగళవారం దక్షిణ తమిళనాడులోని కన్యాకుమారి, తెన్కాసి, తిరునెల్వేలి, తూత్తుకుడి నాలుగు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ఆర్ఎంసీ తెలిపింది. రాష్ట్ర రాజధాని చెన్నైకు ఆర్ఎంసీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం చెన్నైలో మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. హిందూ మహాసముద్రం, నైరుతి బంగాళాఖాతం మీదుగా ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. అల్ప పీడన ప్రభావంతో ఉష్ణోగ్రతలు తగ్గి ఆకాశం మేఘావృతమై ఉంటుందని తెలిపింది. శివగంగ, పుదుకోట్టై, రామనాథపురం, తిరువారూరు జిల్లాలో కూడా వానలు కురిసే అవకాశం ఉందని ఆర్ఎంసీ పేర్కొంది. ఈ తుపాన్ ప్రభావంతో బుధవారం కూడా వివిధ ప్రాంతాల్లో వర్షం పడే అవకాశం ఉందని అంచనా వేసింది. కన్యాకుమారి, తిరునల్వేలి, తూత్తుకుడి జిల్లాలో బుధవారం భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనా వేశారు. వర్షం, తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించే విషయాన్ని తమిళనాడు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. భారీ వర్షం కురిసే సమయంలో%ా% అలాగే తుపాన్ తీరం సమయంలో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు వెళ్లద్దని.. అత్యవసరమైతేనే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచించారు.

## ఉత్తర సముద్రంలో ఢీకొన్న ఆయిల్ ట్యాంకర్- కార్గో నౌక



ఉత్తర సముద్రంలో ఆయిల్ ట్యాంకర్–కార్గో నౌక ఢీ కొన్నాయి. అనంతరం ఆయిల్ ట్యాంకర్‌తో పాటు నౌక కూడా మంటల్లో చిక్కుకుందని బ్రిటన్ కోస్ట్‌గార్డ్ తెలిపింది. ఈ ప్రమాదం హల్ తీరంలో జరిగినట్లు సమాచారం. అయితే వెంటనే రంగంలోకి దిగిన కోస్ట్‌గార్డ్ భారీ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది. అగ్నిమాపక సిబ్బంది సహా కోస్ట్‌గార్డ్ రెస్క్యూ హెలికాప్టర్, అనేక లైఫ్ బోట్లు ఘటనా ప్రదేశానికి బయలుదేరాయి. అమెరికాకు చెందిన ఆయిల్ ట్యాంకర్ 'ఎంవీ స్టెనా'ను స్కాట్లాండ్ నుంచి నెదర్లాండ్స్‌కు వెళుతున్న కార్గో నౌక 'సోలాంగ్' ఢీకొట్టినట్లు సమాచారం. నౌకలు ఢీకొన్న వెంటనే అనేక మంది వాటి నుంచి తప్పించుకున్నట్లు తెలిసింది. రెండు నౌకలు మంటల్లో చిక్కుకున్నఈ ప్రదేశానికి రెస్క్యూ బృందాలు చేరుకుంటున్నాయి అని రాయల్ నేషనల్ లైఫ్‌బోట్ ఇన్‌స్టిట్యూట్ ఏజెన్సీ తెలిపింది.

## యూఎస్‌ఏఐడీలో కటాఫ్

### 5200 కాంట్రాక్టులు రద్దు

వాషింగ్టన్: యూఎస్ ఎయిడ్ సంస్థ ద్వారా అంతర్జాతీయంగా చేపడుతున్న వేలాది కార్యక్రమాలకు ముగింపు పలకనున్నట్టు అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో వెల్లడించారు. విదేశాంగశాఖ కింద కేవలం కొన్ని కార్యక్రమాలకే ఆర్థిక సాయాన్ని అందిస్తామని చెప్పారు. ఆరు వారాల సమీక్ష అనంతరం దాదాపు 5200 కార్యక్రమాలను రద్దు చేయాలని నిర్ణయించామని చెప్పారు." యూఎస్‌ఎయిడ్‌లోని 83 శాతం కార్యక్రమాలకు అధికారికంగా ముగింపు పలుకుతున్నాం. 5200 కాంట్రాక్టులను రద్దు చేశాం. ఇప్పటివరకు వేలాది కోట్ల డాలర్లు ఖర్చు పెట్టినా ఫలితమివ్వకపోగా.. కొన్ని సందర్భాల్లో ప్రతికూల ఫలితాలు ఇచ్చాయి. ఏదేమైనా అమెరికా జాతీయ ప్రయోజనాలే ముఖ్యం. ఈ సంస్కరణల కోసం తీవ్రంగా శ్రమించిన 'డోజ్' సిబ్బందికి ధన్యవాదాలు" అని విదేశాంగ మంత్రి మార్క్ రుబియో ట్వీట్ చేశారు. కాంగ్రెస్‌లో సంప్రదింపుల అనంతరం మిగిలిన కార్యక్రమాలను కొన సాగించాలని నిర్ణయించామన్నారు.అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్య తలు స్వీకరించిన ట్రంప్ యూఎస్‌ఎయిడ్ ప్రక్షాళనకు నడుం బిగించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అంతర్జాతీయంగా వేలాది కార్య క్రమాలకు అందజేస్తున్న నిధులను తాత్కాలికంగా నిలిపివేసిన ఆయన.. వాటి కోసం పనిచేస్తున్న వందలాది మంది ఉద్యోగులను తొలగించారు.

మరోవైపు ట్రంప్ తీసుకున్న నిధుల సాయం నిలిపివేతకు సంబంధించి న్యాయస్థానాల్లో అనేక దావాలు నమోదవుతున్నాయి.

## ఇద్దరు బ్రిటీష్ దౌత్యవేత్తల బహిష్కరణ

మాస్కో : గూఢచర్యం ఆరోపణలపై ఇద్దరు బ్రిటన్ దౌత్యవేత్తలను ఎంబసీ నుండి రష్యా బహిష్కరించింది. దేశంలోకి ప్రవేశించేందుకు అనుమతి కోరుతూ వారిద్దరూ తప్పుడు వ్యక్తిగత సమాచారాన్ని అందజేసినట్లు రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ (ఎఫ్ఎస్‌బి) ఒక ప్రకటనలో తెలిపింది. పైగా రష్యా భద్రతకు ముప్పు కలిగించే విధంగా వారు ఇంటెలిజెన్స్, విధ్వంసక కార్యకలాపాలకు పాల్పడ్డారని పేర్కొంది. దౌత్యవేత్తల అక్రిడిటేషన్లను రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వార్తా సంస్థ రియా నొవొస్తి తెలిపింది. రెండు వారాల్లోగా దేశాన్ని వీడి వెళ్లాలని ఆదేశించింది. బ్రిటీష్ ఎంబసీ అధికారికి సమన్లు జారీ చేసినట్లు రష్యా విదేశాంగ శాఖ మరో ప్రకటనలో తెలిపింది. రష్యా భూభాగంపై అప్రకటిత బ్రిటీష్ నిఘా అధికారుల కార్యకలాపాలను సహించేది లేదని ఆ ప్రకటన స్పష్టం చేసింది. దీనిపై బ్రిటన్ నుండి ఎలాంటి స్పందన రాలేదు. గతేడాది సెప్టెంబరులో ఆరుగురిని, నవంబరులో ఒకరిని రష్యా బహిష్కరించింది. ఆ సమయంలో అవన్నీ నిరాధారమైన ఆరోపణలంటూ బ్రిటన్ కొట్టిపారేసింది. దీనికి బదులుగా బ్రిటన్ కూడా తమ దేశంలో మాస్కో దౌత్య కార్యకలాపాలకు పరిమితి విధించింది. రష్యా ఎంబసీ అటాచీ క్రెడెన్షియల్స్ కూడా రద్దు చేయాలని నిర్ణయించింది. నవంబరు నాటి బహిష్కరణ చర్యలకు నిరసనగా గత నెల్లో ఒక రష్యా దౌత్యవేత్తను బ్రిటన్ బహిష్కరించింది. ఉక్రెయిన్ యుద్ధంపై ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న సమయంలో ఈ బహిష్కరణలు జరిగాయి.

# చక్కని ఆరోగ్యం

## వెండి గ్లాసులో నీళ్లు తాగడం అంత మంచిదా..



మనం లోతుగా చూడాలేకానీ ఆయుర్వేదంలో ఎన్నో వ్యాధులకు సింపుల్ పరిష్కారాలున్నాయి. అలాంటిదే ఒకటి వెండి పాత్రల్లో ఆహార పానీయాలు తీసుకోవడం. ఇప్పుడంటే వెండి ధరలు కొండెక్కి కూర్చున్నాయి క్షానీ, ఒకప్పుడు చాలా మంది ఇళ్లలో వెండి పాత్రలు ఉండేవి. భోజనానికి కూడా వీటినే ఉపయోగించేవారు. వీటిని వాడటం వల్ల ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న ఎన్నో జీవనశైలి వ్యాధుల నుంచి బయట పడవచ్చని ఆయుర్వేద నిపుణులు చెప్తున్నారు. ఆహారాన్ని వడ్డించే కళ ఎన్నో విషయాలను ప్రతిబింబిస్తుంది. నిజానికి, భారతదేశంలో, వేడుకలు, పండుగల గొప్పతనమంతా ఆహారాన్ని వండటం, వడ్డించే విధానంలోనే చూడవచ్చు. భారతీయ సంప్రదాయాల్లో ముఖ్యంగా పుట్టిన నాటి నుంచి జరిగే అనేక శుభకార్యాల్లో వెండి, బంగారం, రాగి, ఇత్తడి వంటి లోహాలను ఉపయోగిస్తుంటారు. పుట్టిన పిల్లలకు వెండితో తయారు చేసిన చెంచాలు, పాత్రల్లో మొదటి భోజనం తినిపిస్తుంటారు. ఇది కేవలం సంప్రదాయం మాత్రమే కాదు దీని వెనుక అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. వెండి పాత్రలో తినడం ఆరోగ్యకరమైనదని పెద్దలు చెప్తుంటారు. వెండి పాత్రలో తినడం వల్ల జీవక్రియ బాగా పెరుగుతుంది మరియు రోగనిరోధక శక్తి బలపడుతుంది.

అంతేకాకుండా, వెండి పాత్రలలో తినడం వల్ల అనేక వ్యాధులు రాకుండా నివారిస్తుందని నిరూపించబడింది. వెండి దాని లోహ స్వభావం పరంగా చల్లగా ఉన్నప్పటికీ, వ్యాధులతో పోరాడటానికి సహాయపడే ఖనిజాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి. నిజానికి, వెండి గ్లాసులో నీరు త్రాగడం వల్ల పిల్లలను కాలానుగుణ సమస్యల నుండి రక్షించడంలో సహాయపడుతుందని గమనించబడింది. వెండి పాత్రలలో ఖనిజాలు ఉండటం నీటిని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. ఏ రకమైన కల్తీ పదార్థాలతోనైనా పోరాడుతుంది. అందువల్ల, వెండి పాత్రలలో నీరు త్రాగడం ఎల్లప్పుడూ మంచిది. వెండి సారాల్ని అనేక ఆయుర్వేద ఔషధాలలో క్రియాశీల పదార్థంగా ఉపయోగిస్తున్నారు. ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడటమే కాకుండా, వయసు పెరుగుతున్న కొద్దీ మెదడు శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది.

అందువల్ల, పిల్లలను ఆరోగ్యంగా ఉంచడానికి వెండి పాత్రల్లో తినిపించడం ఉత్తమ మార్గం. ఆయుర్వేదం ప్రకారం, శరీరం అనేది మూడు దోషాల యొక్క ప్రత్యేకమైన కలయిక. కఫం, పిత్తం మరియు కఫం. వెండి గ్లాసుల్లో నీళ్లు తాగడం వల్ల అదనపు పిత్తం చల్లబడి సమతుల్యం అవుతుందని చెబుతారు. పేగు ఆరోగ్యానికి అంతరాయం కలిగించే హానికరమైన బ్యాక్టీరియాను చంపుతుంది. వెండి గ్లాసులో నీళ్లు తాగడం వల్ల రక్తాన్ని శుద్ధి చేయడం, విషపదార్థాలను బయటకు పంపడం మరియు మొత్తం జీవక్రియ మెరుగుపడుతుందని చెబుతారు. మెదడు కణాలను ఆక్సీకరణ ఒత్తిడి మరియు ఫ్రీ రాడికల్ నష్టం నుండి కాపాడుతుంది. ఇది పార్కిన్సన్స్ మరియు అల్జీమర్స్ వంటి న్యూరోడీజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వెండికి సహజంగా చల్లబరిచే లక్షణాలు ఉండటం వల్ల శరీరంలోని అదనపు వేడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా వేడి వాతావరణంలో,


వెండి కప్పు నుండి నీరు త్రాగడం వల్ల శరీర అంతర్గత ఉష్ణోగ్రతను నిర్వహించడానికి మరియు శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. వెండికి యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయని చెబుతారు.



## మీరు ఆరోగ్యంగా ఉండాలా..?

ఆరోగ్యంగా ఉండాలంటే సరైన ఆహారాన్ని తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా జీర్ణక్రియ బాగా పని చేయాలంటే, కడుపుకు మేలు చేసే ఆహారాలను తీసుకోవాలి. మంచి బ్యాక్టీరియాలను పెంచే ఆహారాలు, ప్రొబయోటిక్, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఆరోగ్యంగా ఉండాలంటే సరైన ఆహారాన్ని తీసుకోవడం చాలా అవసరం. శరీరానికి మేలు చేసే ఆహారం తింటే కేవలం శక్తినే కాకుండా కడుపు ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరచుకోవచ్చు. మన కడుపు ఆరోగ్యంగా ఉంటే శరీరంలోని హార్మోన్లు సమతుల్యంగా ఉంటాయి, జీర్ణక్రియ బాగా పనిచేస్తుంది, శరీరంలో అనవసరమైన కొవ్వు తగ్గుతుంది. కడుపులో మంచి బ్యాక్టీరియా పెరుగుదల కోసం కొన్ని ప్రత్యేకమైన ఆహారాలను మన రోజువారీ జీవనశైలిలో చేర్చుకోవాలి. ఆకుకూరలు, అల్లం కలిపి స్మూతీగా తీసుకుంటే ఇది శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం సహజసిద్ధమైన ఔషధ గుణాలు కలిగి ఉండటంతో జీర్ణక్రియను మెరుగుపరిచే శక్తిని కలిగి ఉంటుంది. ఆకుకూరల్లో ఉండే పోషకాలు కడుపులో మంచి బ్యాక్టీరియాల పెరుగుదలకు సహాయపడతాయి. ఓట్స్ ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిలో పీచు ఎక్కువగా ఉండటంతో జీర్ణక్రియ బాగా జరుగుతుంది. ఓట్స్‌లో అవిసె గింజలు, బెర్రీలు కలిపి తింటే కడుపు ఆరోగ్యం మెరుగుపడుతుంది. బెర్రీలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని విషతత్వాలను బయటకు పంపించడంలో సహాయపడతాయి. అరటిపండులో ఉండే సహజ పీచు జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. దీనికి బాదం వెన్న, దాల్చిన చెక్క కలిపి తింటే శరీరానికి కావాల్సిన మంచి కొవ్వులు అందుతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచే గుణాన్ని కలిగి ఉంటుంది. పెరుగు మంచి ప్రొబయోటిక్ ఆహారం. ఇందులో సహజసిద్ధమైన బ్యాక్టీరియా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి, మంచి బ్యాక్టీరియాలను పెంచేలా సహాయపడుతుంది. రోజూ కొంత పెరుగు తీసుకుంటే కడుపు సమస్యలు తగ్గుతాయి. గుడ్లు ప్రోటీన్ లో పుష్కలంగా ఉంటాయి. కిమ్చి లేదా ఉప్పుకొట్టిన క్యాబేజీ లాంటి పులిసిన పదార్థాలతో కలిపి తింటే, కడుపు ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. ఇవి జీర్ణవ్యవస్థను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. అవకాడో టోస్ట్‌ను పులిసిన పదార్థాలతో కలిపి తింటే శరీరానికి మేలు కలుగుతుంది. అవకాడోలో ఉండే మంచి కొవ్వులు శరీరానికి శక్తిని అందిస్తాయి. ఇది జీర్ణక్రియకు మేలు చేస్తుంది. చియా విత్తనాలు అధిక పీచు కలిగిన ఆహారం. ఇవి జీర్ణవ్యవస్థకు మేలు చేయడంతో పాటు కడుపులో మంచి బ్యాక్టీరియాల పెరుగుదలకు సహాయపడతాయి. రోజూ చియా విత్తనాలు తీసుకుంటే కడుపు సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యంగా ఉండాలంటే సరైన ఆహారం తినడం తప్పనిసరి. కడుపు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆహారాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు, శరీరాన్ని శక్తివంతంగా ఉంచేందుకు సహాయపడతాయి.

## ఇలాంటి సమస్యలతో బాధ పడేవాళ్లకు పైనాపిల్ విషంతో సమానం..!



చలికాలం, వేసవికాలం..ప్రతి సీజన్‌లోనూ పండ్లు తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కొంత మంది సీజన్ లేని పండ్లను కూడా ఎక్కువగా తినడానికి ఇష్టపడతారు. అలాగే కొందరు పైనాపిల్‌ను ఇష్టంగా తింటూ ఉంటారు. ముక్కలుగా కట్ చేసుకుని, జ్యూస్ చేసుకుని రకరకాలుగా తింటుంటారు. అయితే, మీరు కూడా పైనాపిల్ ఇష్టంగా తింటున్నారా..? అయితే, మీరు మీ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే పైనాపిల్ ఎక్కువగా తీసుకోవడం వల్ల మీ శరీరానికి హాని కలిగించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. పైనాపిల్ ను అధికంగా తినడం వల్ల మీకు అనేక సమస్యలు వస్తాయి. పైనాపిల్ ఒక పోషకాలున్న పండు. ఇందులో విటమిన్ సి, మాంగనీస్, ఫైబర్, పొటాషియం, విటమిన్ బి6, రాగి లాంటివి పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది. చర్మం, కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వాపును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. కానీ, పైనాపిల్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. దీంతో గుండెల్లో మంట, వాంతులు, కడుపు నొప్పి వంటి సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, పైనాపిల్‌ను తక్కువ పరిమాణంలో మాత్రమే తినాలి. పైనాపిల్‌లో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. అయితే అసిడిటీ సమస్యలతో బాధ పడేవాళ్లకు పైనాపిల్ వల్ల లాభం కంటే నష్టం ఎక్కువగా కలుగుతుంది. అలగే, డయాబెటిక్ రోగులు పైనాపిల్ తినకూడదు. ఎందుకంటే ఇది చాలా తీపిగా ఉంటుంది. దానిలో చక్కెర శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. డయాబెటిక్ రోగులు పైనాపిల్ తింటే, వారి చక్కెర స్థాయి పెరుగుతుంది. సమస్య పెరిగే అవకాశం ఉంది. మరికొంత మందికి పైనాపిల్ తిన్న తర్వాత అలెర్జీ సమస్యలు కూడా వస్తాయి. వారికి ముక్కులో దురద, గొంతు నొప్పి వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. మీకు ఇలాంటివి ఏదైనా సమస్య ఉంటే వెంటనే దాన్ని తినడం మానేయండి. గర్భిణీ స్త్రీలు పైనాపిల్ తినకుండా ఉండాలి. ఎందుకంటే పైనాపిల్ కోర్ గర్భిణీ స్త్రీలలో రక్తస్రావం కలిగిస్తుంది. కొంతమందికి దంతాల సమస్యలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి అలాంటి పరిస్థితిలో అలాంటి వ్యక్తులు పైనాపిల్ తినకూడదు. ఎందుకంటే తీపి, పుల్లని రెండూ ఉండటం వల్ల, ఇది మీ దంతాలలో సున్నితత్వం వంటి సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, పైనాపిల్ ను అధికంగా తీసుకోవడం మానుకోవాలి. రోజుకు కేవలం 200 మిల్లీగ్రాములు మాత్రమే పైనాపిల్ తీసుకోవాలి. అంతకు మించి తీసుకుంటే మాత్రం కిడ్నీ సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. పైనాపిల్ ను పరిమితికి మించి తీసుకుంటే ఆరోగ్యం క్షీణించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. శ్వాసకోశ సమస్యలు, చర్మ సంబంధిత సమస్యలతో బాధ పడేవాళ్లు సైతం పైనాపిల్ కు వీలైనంత దూరంగా ఉంటే మంచిది. నోటిపూత సమస్యతో బాధ పడే వాళ్లు సైతం పైనాపిల్ ను తినడం ఆరోగ్యానికి నష్టం చేకూర్చుతుంది. రక్తం గడ్డ కట్టడం లాంటి సమస్యలతో బాధ పడేవాళ్లు సైతం పైనాపిల్ ను ఎక్కువగా తీసుకోకూడదు.

## షుగర్ కంట్రోల్ చేసే ఇడ్లీలు..



ఎలాంటి వారికైనా టేస్టీగా ఉంటూనే ఈజీగా డైజెస్ట్ అయ్యే ఫుడ్ ఏదైనా ఉందా అంటే అది ఇడ్లీనే. ఇందులో పోషకాలతో పాటుగా ఆవిరి మీద చేయడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. అయితే దీనికి మరిన్ని పోషక విలువను యాడ్ చేస్తూ ఇడ్లీ రుచిని రెట్టింపు చేసుకునే మార్గం ఒకటుంది. ఈ సారి రొటీన్ గా ఇడ్లీలు చేసే బదులు మీ ఇంట్లో వాళ్లకి ఈ స్పెషల్ రెసిపీని చేసి పెట్టండి. ఎలాంటి ఆరోగ్య సమస్యలున్న వారైనా వీటిని ఈజీగా లాగించేయొచ్చు. దీని వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఈ రోజుల్లో జబ్బులకు భయపడి ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన ఆహారం వైపే మొగ్గు చూపుతున్నారు. అందులో ముఖ్యంగా చిరుధాన్యాలతో చేసే ఫుడ్స్ కు అటు హోటల్స్ తో పాటు ఇళ్లలోనూ మంచి డిమండే ఉంటోంది. అందులో జొన్నలతో చేసే ఇడ్లీ కూడా ఒకటి. రొటీన్ గా ఎప్పుడూ చేసుకునేవే కాకుండా ఇలా కొత్తగా ఓసారి ట్రై చేసి చూడండి. ఇప్పటికే వివిధ రకాల జీవనశైలి వ్యాధులతో బాధపడుతున్న వారికి డయాబెటిస్, అధిక బరువు తగ్గించుకోవాలనుకునే వారికి ఈ జొన్న ఇడ్లీలు బెస్ట్ ఆప్షన్. ఇవి ఆరోగ్యంతో పాటు రుచిలోనూ అద్భుతంగా ఉంటాయి. మరి ఈ రెసిపీని ఎలా ప్రిపేర్ చేసుకోవాలో మీరే చూడండి..

జొన్న ఇడ్లీ రెసిపీకి కావలసిన పదార్థాలు: జొన్న రవ్వ – మూడు కప్పులు, మినపప్పు – ఒక కప్పు, నీరు – సరిపడినన్ని, ఉప్పు – రుచికి సరిపడా జొన్న ఇడ్లీ రెసిపీ

తయారీ విధానం.. 1. మినపప్పును శుభ్రంగా కడిగి 6 గంటల పాటు నానబెట్టుకోవాలి. ఇడ్లీ రవ్వకు బదులుగా జొన్న రవ్వను తీసుకోవాలి. దీన్ని కూడా కడిగి ఒక ఆరు గంటల పాటు నాననివ్వాలి. 2. మినపప్పును మిక్సీ జార్లో వేసి మెత్తగా రుబ్బుకోవాలి. 3. ఆ పిండిని జొన్న రవ్వలో వేసి బాగా కలపాలి. 4. జొన్న రవ్వ, మినప పిండిని బాగా కలిపి రాత్రంతా వదిలేయాలి. 5. ఇది పులిసి ఇడ్లీలు చక్కగా వస్తాయి. 6. ఉదయం లేచాక ఈ పిండిలో ఉప్పు కలుపుకోవాలి. 7. ఇప్పుడు ఇడ్లీ కుక్కర్లో జొన్న ఇడ్లీలను పెట్టుకోవాలి. 8. పావుగంటలో జొన్న ఇడ్లీలు రెడీ అయిపోతాయి. 9. వీటిని కాంబినేషన్ గా పల్లీ, కొబ్బరి, టొమాటోలతో చేసిన చట్నీలను వాడుకోవచ్చు.

జొన్నలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలివే.. తప్పకుండా తినాల్సిన చిరుధాన్యాలలో జొన్నలు ఒకటి. ఇవి తక్కువ గ్లైసెమిక్‌ని కలిగి ఉంటాయి. మధుమేహం కలిగి ఉన్నవారు తమ శరీరంలో ఉన్న చక్కెర స్థాయిలను కంట్రోల్ చేయాలనుకుంటే జొన్నలు బెస్ట్ ఆప్షన్. జొన్నలను భోజనంలో చేర్చుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్‌లో వచ్చే స్పైక్‌లు, క్రాష్‌లను నివారించవచ్చు. ఇవి దీర్ఘకాలిక ఆరోగ్యానికి ఉపయోగపడతాయి.జొన్నలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇందులో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. బ్రేక్ ఫాస్ట్ లో ప్రోటీన్ ఉన్న ఆహారాన్ని తినడం వల్ల రోజంతా మనుషులు చురుగ్గా ఉంటారు.

## డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల

### ఆరోగ్యానికి ఎంతో లాభం..!



మీ ఆహారం మీ ఆరోగ్యంపై సానుకూల లేదా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. అందుకే మీ రోజు వారి భోజనంలో ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని వైద్య ఆరోగ్య నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. మీరు ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండాలనుకుంటే మీ ఆహారంలో కొన్ని డ్రై ఫ్రూట్స్‌ను చేర్చుకోవాలని సూచిస్తున్నారు. డ్రై ఫ్రూట్స్‌ను సరైన పరిమాణంలో సరైన రీతిలో తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని చెబుతున్నారు. డ్రైఫ్రూట్స్ తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. రోజూ గుప్పెడు డ్రైఫ్రూట్స్ తీసుకుంటే.. నీరసం, నిస్సత్తువ దరిచేరవు, శరీరానికి కావలసిన పోషకాలు అందుతాయి. వాటిలో ముఖ్యంగా ఈ ఐదు డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

ఎండుద్రాక్ష : ఎండుద్రాక్షలో విటమిన్–బి, సి ఖనిజాలు ఉంటాయి. వీటిల్లో ఐరన్, పొటాషియం, మెగ్నీషియం యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి సహజమైన చక్కెరలు కలిగి ఉంటాయి. ఉదయం లేదా మధ్యాహ్నం పనిలో శక్తి పుంజుకోవడానికి వీటిని తినవచ్చు. ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల ఇవి ప్రేగు ఆరోగ్యానికి దోహదపడతాయి. మలబద్దకాన్ని నివారిస్తాయి. జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఎండుద్రాక్షలో కాల్షియం, బోరాన్ ఉంటాయి. ఇవి ఎముకలకు బలాన్ని చేకూర్చుతాయి. వీటిలో ఉండే పొటాషియం శరీరంలో సోడియం స్థాయిని నియంత్రణలో ఉంచుతుంది. రక్తపోటును కూడా నియంత్రిస్తుంది.

పిస్తా పప్పులు: ఈ పప్పులో జింక్ అధికంగా ఉంటుంది. వీటిలో విటమిన్ బి 6 ఉంటుంది. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతోంది. వీటిలో సెలీనియం యాంటీఆక్సిడెంట్?గా పని చేస్తోంది. ఇది కణాలు దెబ్బతినకుండా కాపాడుతోంది. వీటిలో జింక్.. వైరల్ ఇన్ఫెక్షన్లనే కాదు.. వాటి తీవ్రతను సైతం తగ్గిస్తుంది. వీటిలో ఏఎండీ.. కంటిశుక్లాలు, కళ్ళపై ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి ఉపయోగపడుతుంది. తద్వారా కంటి దృష్టిని కాపాడుతుంది. పిస్తాపప్పులో పాలీఫెనాల్స్, కెరోటినాయిడ్లు రోగనిరోధక కణాల కార్యకలాపాలను పెంచుతుంది. ఇందులోని ప్రీ బయోటిక్ లక్షణాలు పేగులోని బ్యాక్టీరియాను పోషిస్తుంది. ఇది శ్లేష్మ పొర రోగనిరోధక వ్యవస్థను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

వాల్‌నట్స్: వాల్‌నట్స్‌లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్స్, మినరల్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి మెదడు, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. 100 గ్రాముల వాల్‌నట్స్ తినడం వల్ల 654 కేలరీల శక్తి లభిస్తుంది. వాల్‌నట్స్ తింటే మెటాబలిజం రేటు కూడా పెరుగుతుంది. వాల్‌నట్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇందులోని ఫైబర్ కడుపు నిండిన ఫీల్ అందిస్తుంది. వాల్‌నట్స్ తింటే ఆకలి వేయదు. ఫలితంగా బరువు తగ్గొచ్చు. ఇవి గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మానసిక సమస్యలను కూడా తొలగిస్తాయి.. వాల్‌నట్స్ తినడం వల్ల మెదడు, నరాల వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో సహాయపడతాయి. దీంతో ఎముకలు, దంతాలు బలంగా, దృఢంగా ఉంటాయి. కండరాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి.

ఖర్జూరం: ఖర్జూరాల్లోని ఫైబర్, విటమిన్లు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంతో పాటూ పొట్టను శుభ్రం చేస్తాయి. ఖర్జూరాలు విరివిగా తీసుకోవడం వల్ల మలబద్ధకాన్ని నివారిస్తాయి. మెదడు పనితీరును మెరుగుపరచడంలో ఖర్జూరాలు ఎంతో సాయపడతాయి. ఖర్జూరాల్లోని కాల్షియం, ఫాస్పరస్, వంటి ఖనిజాలు ఎముకల వ్యాధులను దూరం చేస్తాయి. నానబెట్టిన ఖర్జూరాలు తినడం వల్ల ఎసిడిటీ కంట్రోల్లో ఉంటుంది. చర్మం, జుట్టు సంరక్షణలో కూడా ఖర్జూరాలు ప్రయోజనకరంగా పనిచేస్తాయి. ఖర్జూరాల్లోని ఐరన్ కంటెంట్ హిమోగ్లోబిన్ ఉత్పత్తికి దోహదపడుతుంది. ఖర్జూరంలో విటమిన్ డి కంటెంట్ వృద్ధాప్య ప్రక్రియను ఆలస్యం చేస్తాయి. మీరు రోజంతా ఉత్సాహంగా ఉండాలనుకుంటే, ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఖర్జూరం తినడం ప్రారంభించాలి

# సినిమా

## ఒక్క లీక్.. డిస్కషన్ అంతా దీని గురించే



రాజమౌళి-మహేశ్ బాబు కాంబోలో ఓ సినిమా తీస్తున్నారు. దీని షూటింగ్ ప్రస్తుతం ఒడిశాలోని కోరాపుట్ కొండల్లో జరుగుతోంది. అయితే చిత్రీకరణ జరుగుతున్న టైంలో రహస్యంగా తీసిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో లీకైంది. దీన్ని చూసిన చాలామంది ఏకంగా కథ ఇదే అని కొన్ని చెప్పేస్తున్నారు. లీకైన వీడియోలో మహేశ్ బాబు నడుచుకుంటూ వస్తుండగా.. డిఫరెంట్ గా ఉండే వీల్ ఛైర్ లో పృథ్వీరాజ్ కూర్చుని ఉంటాడు. కాసేపటికి మహేశ్ ని మోకాళ్లపై కూర్చోబెడతారు. వీడియో ఇంతవరకే ఉంది. కానీ పలువురు నెటిజన్స్ మాత్రం కథ ఏమై ఉంటుందా అని చెప్పి అల్లేస్తున్నారు. పృథ్వీరాజ్ ఏదో నిధి కోసం వెతుకుతుంటాడు. ఈ క్రమంలోనే నడవలేని స్థితికి వెళ్తాడని.. దీంతో మహేశ్ బాబుని ఆ నిధి వెతికేందుకు ఒప్పిస్తాడని.. ఇలా నోటికొచ్చినదంతా మాట్లాడుతూ సోషల్ మీడియాలో డిస్కషన్లు పెట్టేస్తున్నారు. ఇది నిజమా కాదా అనే సంగతి పక్కనబెడితే సినిమా మాత్రం జంగిల్ అడ్వెంచర్ అని మాత్రం తెలుసు. రూ.1000 కోట్ల వరకు బడ్జెట్ తో ఈ సినిమాను తీస్తున్నారని.. ప్రస్తుతం ఒడిశాలో షూటింగ్ జరుగుతోందని.. త్వరలో వైజాగ్, శ్రీలంక, కెన్యా తదితర ప్రాంతాల్లో చిత్రీకరణ జరగనుందని సమాచారం. చూడాలి మరి ఏం జరుగుతుందో?



## చేతులు మారిన నాని సినిమా?

టాలీవుడ్లో గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తూనే క్వాలిటీ, వెరైటీ చూపించే హీరో నాని. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం.. ఇలా ఏడాదిన్నర వ్యవధిలో మూడు భిన్న చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించాడు. ఇక ఈ వేసవికి నాని నుంచి రాబోతున్న 'హిట్-3' మీద కూడా భారీ అంచనాలే ఉన్నాయి. ఒక సినిమా చేస్తుండగానే.. ఇంకో సినిమాకు అన్నీ సిద్ధం చేసుకుని.. కొత్త చిత్రం విడుదలైన వెంటనే ఆ చిత్రాన్ని పట్టాలెక్కించడం నానికి అలవాటు. ఈసారి కూడా అలాగే ప్లాన్ చేసుకున్నాడు కానీ.. తాను ఓకే చేసిన చిత్రాన్ని డైరెక్ట్ చేయాల్సిన వ్యక్తి సందిగ్ధంలో ఉండడం వల్ల అది వెంటనే పట్టాలెక్కే పరిస్థితి లేదు. 'హిట్-3' తర్వాత సుజీత్ దర్శకత్వంలో సినిమాను ఓకే చేశాడు నాని. కానీ అతను 'ఓజీ' సినిమాను పూర్తిచేయాల్సి ఉంది. అది పవన్ కళ్యాణ్ చేతుల్లోనే ఉంది. కానీ పవన్ ఇంకా 'హరిహర వీరమల్లు'నే పూర్తిచేయలేదు. అది అయ్యాకే 'ఓజీ' పని మొదలుపెడతాడు. కాబట్టి సుజీత్ ఖాళీ అవ్వడానికి టైం పడుతుంది. ఈలోపు నాని ప్యారడైజ్ పూర్తి చేయనున్నాడు. ఇదిలా ఉండగా.. నాని-సుజీత్ సినిమాను నిర్మించాల్సిన డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ ఆ మూవీ నుంచి తప్పుకుందన్నది తాజా సమాచారం. కారణాలేంటన్నది తెలియదు మరి. అలా అని సుజీత్-నాని మూవీ ఆగిపోతుందని అనుకోవడానికేమీ లేదు. నానితో 'శ్యామ్ సింగరాయ్' చిత్రాన్ని ప్రొడ్యూస్ చేసిన వెంకట్ బొల్లినేని లైన్లోకి వచ్చారట. ఈ సినిమాను తన బేనర్లో చేస్తానని.. అందుకోసం ఎన్నిరోజులైనా వెయిట్ చేస్తానని ఆయన అంటున్నారట.

## సమంతలాగే నాకూ ఆ వ్యాధి సోకింది.. చాలామందికి తెలీదు

లకొన్నేళ్లుగా ఆరోగ్యం అస్సలు బాగుండట్లేదంటోంది బిగ్‌బాస్ బ్యూటీ, నటి సనా మక్బుల్ సమంతలాగే తనకు ఆటోఇమ్యూన్ వ్యాధి వచ్చిందని వాపోయింది. శరీరంలోని కణాలు.. అవయవాలపై దాడి చేస్తున్నాయంది. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో సనా మక్బుల్ మాట్లాడుతూ.. కొన్ని అనారోగ్య కారణాల వల్ల నేను ఈ మధ్యే శాఖాహారిగా మారిపోయాను. నేను ఆటోఇమ్యూన్ హెపటైటిస్ రోగినని చాలామందికి తెలియదు.

### 2020లో బయటపడింది

నాకు కాలేయ వ్యాధి ఉంది. ఇది 2020లో బయటపడింది. ఎటువంటి లక్షణాలు లేకపోవడంతో ఈ వ్యాధి ఉందన్న విషయం ఆలస్యంగా తెలిసింది. ఈ వ్యాధి కారణంగా నా శరీరంలోని కణాలు నా అవయవాలపై దాడి చేస్తున్నాయి. అది శరీరమంతటా పాకొచ్చు, కిడ్నీలపైనా దాడి చేయొచ్చు, మోకాళ్ల నొప్పులకు కారణం కావచ్చు, ఇలా ఏదైనా జరగొచ్చు. సమంతకు ఉన్న ఆటోఇమ్యూన్ వ్యాధి మయోసైటిస్. దీని వల్ల ఆమె కండరాల బలహీనతను ఎదుర్కొంటోంది. అలాగే నాకున్న ఆటోఇమ్యూన్ వ్యాధి వల్ల కాలేయం డ్యామేజ్ అవుతోంది.

### నయమవుతుందో.. లేదో!

స్టెరాయిడ్స్, కొన్నిరకాల ఔషధాలు తీసుకున్నాను. జీవనశైలిలో వస్తున్న మార్పుల వల్ల ఇది వచ్చిందనుకుంటున్నాను. నా ఆరోగ్యం ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియట్లేదు. ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందో, లేదో కూడా తెలియదు అని చెప్పుకొచ్చింది. సనా మక్బుల్.. దిక్కులు చూడకు రామయ్య, మామ ఓ చందమామ వంటి తెలుగు సినిమాల్లో హీరోయిన్‌గా నటించింది. హిందీ బిగ్‌బాస్ ఓటీటీ మూడో సీజన్ విజేతగానూ నిలిచింది. ప్రస్తుతం మ్యూజిక్ ఆల్బమ్స్‌లో నటిస్తోంది.






## చిరంజీవి మూవీ ప్లేస్‌లో పవన్ సినిమా

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరిహరవీరమల్లు' సినిమా విడుదలతేదీ మరోసారి వాయిదా పడబోతోంది. ఈ విషయాన్ని ఇంకా నిర్మాత ఎం. దయాకర్ రావు అధికారికంగా ప్రకటించలేదు కానీ ఫిల్మ్ నగర్ లో ఈ వార్త విశేషంగా చక్కర్లు కొడుతోంది. బ్రిటీషర్స్, మొగలాయి చక్రవర్తుల కాలానికి సంబంధించిన చారిత్రక కథతో ఎ.ఎం. రత్నం సమర్పణలో 'హరిహర వీరమల్లు' తెరకెక్కుతోంది. రెండు భాగాలుగా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ తొలి భాగం దాదాపు పూర్తయ్యింది. అయితే పవన్ కళ్యాణ్ పై ఓ కీలక ఘట్టాన్ని రాజస్థాన్ లో చిత్రీకరించాల్సి ఉందని తెలుస్తోంది. దానికి పవన్ కళ్యాణ్ డేట్స్ ఇవ్వలేకపోవడంతో అనివార్యంగా ఈ సినిమా విడుదలను వాయిదా వేయబోతున్నారని సమాచారం. ఆ ఎపిసోడ్ లేకుండానే సినిమాను విడుదల చేయాలని కూడా మేకర్స్ భావించారట. అయితే... అత్యంత కీలకమైన ఆ ఘట్టం లేకుండా విడుదల చేస్తే... అభిమానులు నిరాశ పడే ఆస్కారం ఉందని భావించి, దానికంటే విడుదలను వాయిదా వేయడమే బెటర్ అని అనుకున్నారట. ఇప్పటికే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా దాదాపుగా పూర్తి చేసిన బృందం ఈ చిత్రాన్ని ఇప్పుడు ముందు అనుకున్న మార్చి 28న కాకుండా మే 9న విడుదల చేస్తుందట. నిజానికి కొంతకాలంగా 'హరిహర వీరమల్లు' సినిమా మార్చి 28న రాకపోవచ్చుననే ప్రచారం జరుగుతోంది. అందుకే ఆ తేదీలలో నితిన్ 'రాబిన్ హుడ్' సంగీత్ శోభన్ 'మ్యాడ్ స్క్వేర్' (%మ్ఘిుస ూనఋుతీవ%) మూవీస్ ను ఆ చిత్రాల నిర్మాతలు విడుదల చేయడానికి సిద్ధపడ్డారని తెలిసింది. కానీ మొన్నటి వరకూ 'హరిహర వీరమల్లు' చిత్ర సమర్పకులు ఎ.ఎం. రత్నం మార్చి 28న తమ చిత్రం వస్తుందనే పోస్టర్స్ ద్వారా తెలిపారు. మార్చి చివరి వారంతో ఈ రెండు తెలుగు సినిమాలతో పాటు మోహన్ లాల్, పృథ్వీరాజ్ మలయాళ చిత్రం 'ఎంపరాన్', విక్రమ్ తమిళ చిత్రం 'వీరధీర శూరన్2' కూడా తెలుగులో డబ్ అయ్యి విడుదల కాబోతున్నాయి. ఇప్పుడు 'హరిహర వీరమల్లు' విడుదల వాయిదా పడిందని తెలియడంతో వీరందరూ హ్యాపీ.

అయితే... 'హరిహర వీరమల్లు' సినిమా మే 9న విడుదల కాబోతోందనే వార్తలలో నిజం ఉంటే మాత్రం... ఇప్పటికే ఆ డేట్ ను బ్లాక్ చేసుకున్న ఇద్దరు నిర్మాతలు కాస్తంత ఇబ్బంది పడాల్సిందే. సంక్రాంతి బరిలోకి 'విశ్వంభర' తో దిగాల్సిన మెగాస్టార్ చిరంజీవి తన కొడుకు రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'కు దారి ఇచ్చి... తన చిత్రాన్ని వాయిదా వేసుకున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు అనుకున్న సమయంలో పూర్తి కాకపోవడంతో 'విశ్వంభర' మేకర్స్ తమ చిత్రాన్ని మే9 కి వాయిదా వేశారు. ఎందుకంటే మే 9 చిరంజీవి కలిసొచ్చిన రోజు. ఆయన నటించిన 'జగదేకవీరుడు అతిలోకసుందరి', 'గ్యాంగ్ లీడర్' చిత్రాలు అదే తేదీన విడుదల అయ్యి, ఘన విజయాలను సొంతం చేసుకున్నాయి. అయితే... ఇప్పుడు తమ్ముడు పవన్ కళ్యాణ్ కోసం చిరంజీవి 'విశ్వంభర' మరోసారి వెనక్కి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలానే ప్రస్తుతం రవితేజ తన 75వ చిత్రం 'మాస్ జాతర' చేస్తున్నారు.

# దేశానికి రోల్ మోడల్ గా కొండపర్తి గ్రామం నిలవాలి

మొదటి పేజీ తరువాయి భాగం



ఈ ప్రాంతంలో 150 ఎకరాల్లో లాభదాయకమైన మార్కెటింగ్ కలిగిన ఆధునిక వ్యవసాయ సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గవర్నర్ తీసుకున్న ఏడు గిరిజన గ్రామాల్లో అభివృద్ధి చర్యలు చేపడుతున్న ఆయన తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి పాటుపడే సంస్థలకు రాష్ట్రవ్యాప్తంగా అవార్డు ప్రధానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఈ గ్రామంలో 70 గృహాలు 285 మంది జనాభా కలిగిన ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయుటకు గవర్నర్ దత్తత తీసుకోవడం అభినందనీయమని తెలిపారు. గవర్నర్ దత్తత తీసుకున్న తదుపరి ఈ గ్రామం అభివృద్ధిలో ముందుందని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రం, పాఠశాల శిథిలావస్థలో ఉన్నాయని 70 లక్షలతో మరమ్మతులు నిర్వహించి అధునాతన హంగులతో వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి గవర్నర్ కోటి 50 లక్షలు మంజూరు చేయడం చాలా సంతోషమని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ ప్రధానమైన ఈ ప్రాంతంలో వ్యవసాయంగాన్ని మరింత అభివృద్ధి చేయుటకు 7 కమ్యూనిటి బోర్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 50 ఎకరాల్లో మిర్చి సాగవుతుందని అదనంగా సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శబరిస్, ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీశాఖ అధికారి రాహూల్ కిషన్ జాదవ్, గవర్నర్ కార్యాలయ సంయుక్త కార్యదర్శి భవాని శంకర్, గవర్నర్ ఏ డి సి మేజర్ అమన్ కుందు, గవర్నర్ సిఎస్ఓ శ్రీనివాసరావు, గ్రంథాలయ కమిటీ చైర్మన్ రవి చందర్, గ్రామ పెద్దలు లచ్చు పటేల్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పసుపు రైతుల బాధలు పట్టవా... రేవంత్ రెడ్డి ?


- రైతుల కన్నీళ్లు తుడిచే బాధ్యత లేదా మీకు ?
- పసుపుకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్నారు
- క్వింటాలు పసుపుకు రూ 15 వేల ధర కల్పిస్తామన్న హామీ ఏమైంది ?
- రూ 15 వేలు చెల్లించి ప్రభుత్వమే పసుపును కొనుగోలు చేయాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్



హైదరాబాద్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పసుపు రైతులను చిత్తు చేస్తున్నాయని, పసుపు రైతుల బాధలు, కష్టాలు పట్టవా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. పంటకు గిట్టుబాటు ధర లేక పసుపు రైతులు ఆందోళన చేస్తుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గిట్టుబాటు ధరలు లేక నిజామాబాద్ లో పసుపు రైతులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వారికి మద్ధతుగా మంగళవారం నాడు ఎమ్మెల్సీ కవిత ప్రకటన విడుదల చేశారు. గిట్టుబాటు ధర రాక పసుపు రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నదని నిలదీశారు. మాటలు చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి ముందుకు రావడం లేదని ఎండగట్టారు. క్వింటాలు పసుపుకు 15 వేల ధర కల్పిస్తామని ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, కానీ ఇప్పుడు పసుపు కు కనీసం 9 వేలు రాని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. ఇది రైతులను నయవంచన చేయడమే, మోసం చేయడమేనని ధ్వజమెత్తారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం 15 వేల మద్దతు ధర చెల్లిస్తూ పసుపు పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

పసుపు బోర్డు తీసుకొచ్చామని చెబుతున్న బిజెపి, ఎంపీ ధర్మపురి అరవింద్ కనీసం రైతులను పరామర్శించడం లేదని, పసుపు బోర్డుకు చట్టబద్ధత లేకపోవడంతో రైతులకు ప్రయోజనాలు కలవడం లేదని వివరించారు. పసుపు కు ధరలు పెంచుతామని, మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తామని పసుపు బోర్డు ప్రారంభోత్సవంలో కేంద్ర బండి సంజయ్ చెప్పారని, కానీ ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపించడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చే పసుపు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ములుగు ఘటనను సీరియస్ గా తీసుకున్న రైతు కమిషన్.



హైదరాబాద్,మార్చి11(వుదయం ప్రతినిధి): ములుగు జిల్లాలో మొక్కజొన్న విత్తన సాగుచేసే రైతులు అకారణంగా అనారోగ్యానికి గురవుతున్నారు. పశువులు చనిపోతున్నాయి. మొక్క జొన్న సాగుచేసే రైతులకే ఈ విధంగా జరగడంపై రైతులు ఆందోళనకు గురవుతున్నారు. దీనిపై వ్యవసాయ కమిషన్కు అక్కడి రైతులు లేఖ రాయడంతో.. కమిషన్ సీరియస్ గా తీసుకుంది. మొక్క జొన్న సాగుచేసే రైతుల వివరాలు, వేసిన విత్తనం, వాడిన పురుగుమందుల కంపెనీల వివరాలతో కూడిన సమాచారం వెంటనే కమిషన్ కు చేర్చాలని ములుగు జిల్లా వ్యవసాయ అధికారులకు ఆదేశించింది. దీనిపై రేపు కమిషన్ కార్యాలయంలో సమీక్షించి ప్రభుత్వానికి ఓ నివేదికను తయారుచేసి ఇవ్వనున్నట్లు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి తెలిపారు. ఇప్పటికే వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఏర్పడినప్పటి నుండి ఈరోజు వరకు చేపట్టిన కార్యక్రమాలు, పర్యటనల వివరాలు సీఎం రేవంత్ రెడ్డి దృష్టిలో పెట్టినట్లు చైర్మన్ కోదండరెడ్డి తెలిపారు.

# జ్యోతిష్యం పేరుతో మోసం చేసిన నిందితుని అరెస్టు

సిద్ధిపేట జిల్లా మార్చి11(వుదయం ప్రతినిధి): జ్యోతిష్యం పేరుతో డబ్బులు తీసుకొని మోసం చేసిన నిందితుడినిసిద్ధిపేట జిల్లా చేర్యాల సర్కిల్ పరిధిలోని మద్దూరు పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా చేర్యాల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ శ్రీను మాట్లాడుతూ 2025 జనవరి చివరి రోజుల్లో కమలాయపల్లి గ్రామానికి చెందిన ధర్మోజీ నారాయణ చారి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం జీటీవీ చానల్లో చూస్తుండగా జ్యోతిష్యం చెప్పబడుననే ప్రకటనతో నమ్మి వారికి ఫోన్ చేసినట్టు తెలిపారు. దీంతో పూజలు చేస్తే మంచి జరుగుతుందని నిందితుడు పూజారి చెప్పిన మాటలను నారాయణాచారి నమ్మి 50 వేల రూపాయలను అకౌంట్లో డిపాజిట్ చేయడం జరిగింది. తదుపరి వారం రోజుల తర్వాత పూజ మధ్యలో ఉందని మరియొక 50,000 రూపాయలు పంపాలని చెప్పడంతో మళ్లీ ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించాడు. తిరిగి మళ్లీ డబ్బులు డిమాండ్ చేయడంతో సైబర్ క్రైమ్ కు గురయ్యానని గమనించిన నారాయణ చారి 1930 అనే నెంబర్కు ఫోన్ చేసి పోలీసులను ఆశ్రయించాడు. అతని వద్ద పిటిషన్ తీసుకున్న సైబర్ క్రైమ్ పరిశోధన చేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితున్ని మంగళవారం అదుపులోకి తీసుకొని విచారించగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా పెద్ద పలకనూరు గ్రామానికి చెందిన దక్షిణపు శివయ్య గా గుర్తించారు. విచారణలో వాస్తవాన్ని ఒప్పుకొని నారాయణ చారికి లక్ష రూపాయలను రిఫండ్ చేశారు. నిందితున్ని అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్కు పంపినట్లు సిఐ శ్రీను తెలిపారు. ఇలాంటి ప్రకటనలు నమ్మవద్దని సైబర్ క్రైమ్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా 1930కి ఫోన్ చేయాలని సీఐ తెలిపారు. ఈ సందర్భంగా మద్దూరు ఎస్సై ఉన్నారు.



## సీఎం రేవంత్‌తో సినీ ప్రముఖుల భేటీ...

హైదరాబాద్,మార్చి11(వుదయం ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం పలువురు సినీ ప్రముఖులు కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో సినీనటులు మంచు మోహన్ బాబు, మంచు విష్ణు, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు.

# పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు.



పరకాల మార్చి 11 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్ మండలం ,నడికూడ, ఆత్మకూర్, దామెర మండలాలకు చేసిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాది ముభారక్,సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు మాట్లాడుతూ.....సిఎం అర్ ఎఫ్ పేద ప్రజలకు వరమని .. గతంలో ఎమ్మెల్యే,ఎంపి ల కార్యాల యాల వద్ద చెక్కుల కోసం పడిగాపులు కాచేవారని నేడు లబ్ధిదారులకు నేరుగా అందజేయడం జరుగుతుందని అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకాలు నిలుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం కళ్యాణ లక్ష్మి %ు% షాది ముబారక్ ద్వారా ఆర్థిక సహాయం 1556మందికి 15 కోట్ల 57 లక్షల 78వేల 496 రూపాయలు,సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా 1173 మంది లబ్ధిదారులకు 3కోట్ల 68 లక్షల 61 వేల రూపాయలను,ఎల్ఓసి పథకం ద్వారా 69 మందికి 1 కోటి 33 లక్షల 91వేల రూపాయల విలువ గల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పంపిణీ చేసామని అన్నారు.గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.పరకాల నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు 200 కోట్ల నిధులు కేటాయించిన సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కి ధన్యాదములు తెలిపారు.అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ,అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు.

# సనాతన ధర్మం, హిందూ దేవాలయల జోలికొస్తే ఖబర్దార్...



కుత్బుల్లాపూర్, మార్చి 11,(వుదయం ప్రతినిధి ),గాంధీనగర్, రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శివాలయంలో ఇద్దరు ముస్లిం యువకులు దొంగతనం నేప%శ%తో గుళ్లో ఆభరణాలను దొంగలించడమే కాకుండా శివుడి లింగంపై చెప్పులతో ఎక్కి తొక్కడం హిందువుల మనోభావాలు దెబ్బతీయటమే కాకుండా పోలీస్ అధికారులు నిందితులను అరెస్టు చేశామని ప్రెస్ మీట్ పెట్టి చెప్పారు కానీ నిందితుల పేర్లు చెప్పడానికి ఎందుకు వెనకంజ వేస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో గుళ్ళు గోపురాలపై ఒక వర్గం వారు పదేపదే దాడులు చేస్తున్న ప్రభుత్వం మెతక వైఖరే కారణమని హిందువులపై దాడులను జరగకుండా చూడాలని, దోషులను కఠినంగా శిక్షించాలని శివాలయం దగ్గర ధర్నా చేస్తున్న బిజెపి, హిందూ వాహిని, బజరంగ్ దళ్ హిందూ బంధువులను అరెస్టు చేసి వారిని కూకట్పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మం, హిందూ దేవాలయపై దాడులు, హిందువుల మనోభావాలను కించపరిస్తే ఊరుకునే పరిస్థితి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, జయశంకర్ గౌడ్, చందు, రంగంపేట సతీష్, జస్వంత్ ,నరేష్ చిన్న, శ్యామ్ కిరణ్, శ్రీనాథ్, నగేష్, షణ్ముఖ్, మధు గౌడ్, శ్యామ్ , రాము, లడ్డు ప్రతాప్, జీవన్, ధీరజ్, పులి రాజు,

## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం...

: ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, మార్చి 11,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్ఎంసి 2వ డివిజన్ ప్రగతి నగర్ ప్రెసిడెంట్ సురగణి వీరబాబు పెద్దనాన్న వీరాస్వామి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ.4,00,000/- ల సీఎం సహాయనిధి -ఎల్వోసీ ని మంజూరి చేయించి మంజూరి పత్రాలను వీరబాబు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ 1వ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజి రెడ్డి, 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మ రావు, ప్రశాంత్ రెడ్డి, షఫీ, సురేందర్, శివ కుమార్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి చేస్తా...

: నర్సారెడ్డి భూపతిరెడ్డి



కుత్బుల్లాపూర్, మార్చి 11,(వుదయం ప్రతినిధి ),దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లోని త్రిపుర లాండ్ మార్క్ కాలనీ వాసులు కాలనీలోని సమస్యల పరిష్కారం కోసం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని సంప్రదించగా దుండిగల్ మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని వారికీ సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు బాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు నాగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ, సభ్యులు ఆయిలయ్య గౌడ్, రంగారెడ్డి, తార, అనీల్, సిద్ధు, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి, ఓబిసి సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ భరత్ గౌడ్, ఎస్సీ సెల్ ఛైర్మన్ చింతకింది సురేశ్, ప్రధాన కార్యదర్శి అర్కల విజయ్ గౌడ్, కృష్ణ రెడ్డి, మిద్దెల సీతారాం రెడ్డి, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల

నకిరేకల్, మార్చి11(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా నకిరేకల్ మండల పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు జన్మదినం వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకకు ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.


# ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాలు



వరంగల్ వెస్ట్ మార్చ్ 11 (వుదయం విలేఖరి ) వరంగల్, ఖిల్లా వరంగల్ లో కేంద్ర పురావస్తు శాఖ( ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ) ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న స్థానిక 37,38వ డివిజన్ ల కార్పొరేటర్లు బోగి సువర్ణ సురేష్,భైరబోయిన ఉమా దామోదర్ యాదవ్,కేంద్ర పురావస్తు శాఖ అధికారులు డిప్యూటీ సూపరింటెండెంట్ హైదరాబాద్ HR. దేశాయ్, CA. మల్లేశం, అనిత రెడ్డి కేయూ కౌన్సిల్ మెంబర్, డాక్టర్ పి. రోహిణి అసిస్టెంట్ ప్రొఫెసర్ కాకతీయ డిగ్రీ కాలేజ్, స్థానిక గైడ్ రవి యాదవ్, స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కేంద్ర పురావస్తు శాఖ ఉద్యోగస్తులుమరియు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# అభివృద్ధిపై సవతి తల్లి ప్రేమ చూపుతున్న అధికారులు

బెల్లంపల్లి, మార్చి11 (వుదయం ప్రతినిధి) 2024- 2025 అభివృద్ధి పనుల్లో భాగంగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద తాండూరు మండలంలోని పలు గ్రామాలకు సిసి రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనుల కొరకు నిధులు మంజూరు చేయగా కాసిపేట గ్రామ పంచాయతీలో నూతన సిసి రోడ్లు, డ్రైనేజీలు ఇతర నిర్మాణాలు అవసరం ఉన్న నిధులు మంజూరు చేయడంలో అధికారులు సవతి తల్లి ప్రేమను చూపుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.




గ్రామ అభివృద్ధి పై పంచాయతీ కార్యదర్శి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ నిర్లక్ష్యవైఖరికి నిదర్శనమని విమర్శించారు. గత సంవత్సరం 18 నవంబర్,2024న బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వయంగా ఎమ్మెల్యే వినోద్ వివిధ ప్రజా సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహించగా అందులో కాసిపేట ఎంట్రన్స్ లో మురికి కాలువ ఏర్పాటు చేయాలని అర్జీ పెట్టగా ఎమ్మెల్యే స్పందించి వెంటనే మురికి కాలువ నిర్మాణం చేపట్టాలని ఎంపిడిఓ ను ఆదేశించిన ఇప్పటి వరకు సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపనపోలేదని ప్రజలుఆవేదన చెందుతున్నారు. ఏవైనా అభివృద్ధి పనుల ప్రతి పాదనలు పంపేముందు గ్రామంలోని మాజీ ప్రజా ప్రతినిధులు లేదా పెద్దమనుషు ల అభిప్రాయాలను తీసుకోవాలని కనీస ఆలోచన చేయకపోవడం అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిదర్శనం అని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.